ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
3-10-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 246 పేజీలు: 12 వెల: 6.50

ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ ఖమేనీ!
రైల్వే ట్రాక్ పేల్చివేత: జార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య
9లో


బుధవారం న్యూఢిల్లీలో స్వచ్ఛతా కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి రోడ్డు శుభ్రం చేస్తున్న ప్రధాని మోడీ


బుధవారం మచిలీపట్టణంలో స్వచ్ఛతసేవ కార్యక్రమంలో రోడ్లు శుభ్రం చేసిన సిఎం చంద్రబాబు

# రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు

**సంక్రాంతి నుంచి పి-4 కార్యక్రమం అమలు**

**దీపావళి నుంచి మహిళలకు ఉచిత సిలిండర్లు**

**మచిలీపట్నంలో స్వచ్ఛతాసేవ కార్యక్రమంలో రోడ్లు శుభ్రం చేసిన సిఎం చంద్రబాబు**

**2025 డిసెంబర్‌కు బందరు పోర్టు నిర్మాణం పూర్తి**

**విజయవాడ,సెప్టెంబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పేదరికం నిర్మూలించడమే ప్రభుత్వ కీలక లక్ష్యమన్నారు.ఈ క్రమంలోనే సంక్రాంతి నుంచి సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా సంక్రాంతి నుంచి పి-4 కార్యక్రమం అమలు చేయనున్నట్లు వెల్లడించారు.ఆకలి,దారిద్ర్యం అనే పరిస్థితులులేని సమాజం ఏర్పాటు చేసే దశగా ఈ కార్యక్రమంలో ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఇక నుంచి చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు ప్రకటించారు.నేటి నుంచి ఎక్కడా చెత్తపన్ను వసూలు చేయవద్దని ఆదేశించారు..గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్టణంలో నిర్వహించిన స్వచ్ఛత సేవ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్వేచ్ఛత సేవా కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, నగరానికి చెందిన వివిధ విద్యాసంస్థల విద్యార్థులు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి సిఎం చంద్రబాబు స్వయంగా రోడ్డులు ఊడ్చారు.ఈ క్రమంలోనే ఆయన నేషనల్ కాలేజీ సెంటరులో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిని అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మచిలీపట్టణంలో జరిగిన గాంధీజయంతి సభలో చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు.మహాత్మాగాంధీ అహింసా సిద్ధాంతంతో ముందుకు వెళ్లారన్నారు.బానిసత్వం వద్దు, స్వాతంత్రమే ముద్దు అని నినదించారు.2014 అక్టోబరు2 స్వచ్ఛ భారత్‌కు ప్రధాని నరేంద్రమోడీ శ్రీకారం చుట్టారన్నారు.దీనికి అందరం ఆయనకు అభినందనలు చెప్పాలి.నీతి ఆయోగ్‌లో స్వచ్ఛ భారత్‌పై ఉపసంఘం ఏర్పాటు చేసారు.దీనికి తాను చైర్మన్‌గా ఉన్నాను,చెత్త నుంచి సంపద సృష్టించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాను, రాష్ట్రంలో 2019లో వచ్చిన ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది. రోడ్లపై 85లక్షల మెట్రిక్ టన్నుల చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. సంవత్సరంలోపు చెత్త మొత్తం శుభ్రం చేయించాలని పురపాలక మంత్రి పి,నారాయణను ఆదేశించామన్నారు.

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ ధ్యేయంగా ముందుకు వెళ్లాలి,2029 నాటికి ఈ లక్ష్యానికి చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛ సేవకులు కావాలన్నారు.భవిష్యత్తులో రోడ్లపై చెత్త ఉండకూడదన్నారు.ప్రజలు ఆరోగ్యం బాగుందంటే దానికి కారణం స్వచ్ఛసేవకులే, కొందరు స్వార్ధపరులు ఆంధ్ర జాతీయ కళాశాలను కబ్జా చేసారు. ప్రభుత్వం దాన్ని స్వాధీనం చేసుకుంటుందన్నారు.జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్యపేరు మీద వైద్యకళాశాలను ఏర్పాటు చేస్తామన్నారు. సంక్రాంతినుంచి పి-4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం.,డ్వాక్రా సంఘాల తరహాలో స్వచ్ఛ సేవకుల కోసం ప్రత్యేక గ్రూపులు ఏర్పాటు చేస్తామన్నారు.స్వచ్ఛ సేవకుల కుటుంబాలను ఆదుకుంటామన్నారు. >>2


బుధవారం కుమార్తెలతో కలిసి తిరుమలేశుని ధ్వజస్తంభం వద్ద మొక్కుతున్న డి.సిఎం పవన్ కల్యాణ్

# కుమార్తెలతో కలిసి పవన్ శ్రీవారి దర్శనం

- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ
- డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరపున సంతకం
- భక్తితో అన్నప్రసాదం స్వీకరణ
- వారాహి డిక్లరేషన్ బుక్‌కు స్వామివారి ఆశీస్సులు

**తిరుమల,అక్టోబరు 2, ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి,జనసేనాని పవన్ కల్యాణ్ ఇద్దరు కుమార్తెలతో కలసి బుధవారం ఉదయం కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. దేవుని లడ్డూల తయారీలో కల్తీనెయ్యి ఉపయోగించారని వివాదంతో స్వామి అపచారం జరిగింది... క్షమించమని వేడుకుంటూ ఆయన చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకూడా విరమించారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో పవన్‌కల్యాణ్ ఇద్దరు కుమార్తెలు ఆద్యకొణిదెల, పలీనా అంజలి కొణిదెలతో కలసి ఆలయ మహద్వారం నుండి లోనికెళ్ళారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనంద నిలయంలోనికి చేరుకుని ఏడుకొండల వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, వసతికల్పన విభాగం డిప్యూటీ ఇఒ భాస్కర్, వింగ్ విఎస్ఒ ఎస్టీవిరామ్‌కుమార్ ,అర్చకులు శ్రీవారి తీర్థప్రసాదాలను డిసిఎం పవన్‌కల్యాణ్‌కు అందజేశారు. వారివెంట తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జిల్లా ఇన్‌చార్జి డాక్టర్ హరిప్రసాద్ ఉన్నారు. కాగా శ్రీవారి దర్శనం ముగించుకుని దీక్షను కూడా పవన్ విరమింపజేశారు. ఇదిలా >>2



# ఆరని మంటలు

## భారీ దాడులకు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్

## ఇరాన్ అణు, చమురు కేంద్రాలే టార్గెట్

## ఐక్యరాజ్యసమితి చీఫ్‌పై ఇజ్రాయెల్ నిషేధం

**బీరూట్, అక్టోబరు 2:** దక్షిణ లెబనాన్‌లోనికి ప్రవేశించి హెజ్‌బొల్లా సొరంగకేంద్రాలన్నింటినీ ధ్వంసంచేసేందుకు వెళ్లిన ఇజ్రాయిల్ సైనికుల్లో ఎనిమిది మంది ఇరాన్ సైన్యం చేతిలో హతులవడంపై ఇజ్రాయిల్ కలవరపాటుకు గురయింది. ఇరాన్ అతిపెద్ద తప్పుచేసిందని, ఇందుకు భారీ మూల్యం తప్పదని ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయిల్‌ప్రధాని చేసిన హెచ్చరికలతో పశ్చిమాసియా ప్రాంతం మొత్తం అతలాకుతలం అవుతోంది. మూడో ప్రపంచ యుద్ధం రానున్నదన్న సంకేతాలను వదులుతోంది. ఇరాన్ సుమారుగా 200కిపైగా క్షిపణులు ప్రయోగించిన సంగతి తెలిసిందే. అయితే ఇరాన్‌ర క్షణవ్యవస్థ ఐరన్‌డోమ్‌సాయంతో వాటన్నింటినీ తిప్పికొట్టామని ప్రకటించింది. ఈలోపు ఇజ్రాయెల్‌లోని అత్యంత శక్తివంతమైన సంస్థ మొసాద్, ఇతర విభాగాల కమాండోలు భూమిపైనుంచే హెజ్‌బొల్లా స్థావరాలను అంతంచేసే లక్ష్యంతో దక్షిణ లెబనాన్ సరిహద్దులను దాటివెళ్లారు. సమర్థవంతంగా కార్యాచరణ అమలుచేస్తున్న తరుణంలోనే ఎనిమిది మంది సైనికులను ఇరాన్ హతమార్చిందని ఇజ్రాయిల్‌ప్రకటించింది. ఇరాన్‌ను ఓడించక తప్పదని ప్రధాని నెతన్యాహు ప్రకటించారు. ఇరాన్‌లోని అణుకేంద్రాలు, చమురుకేంద్రాలే లక్ష్యంగా దాడులుచేస్తామని,ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది.

ముందురోజు దాడివల్ల పెద్దగా నష్టం లేకపోయినా దాడికి మా స్పందన తప్పదని ఇజ్రాయిల్ ఐడిఎఫ్ అధికారులు తేల్చిచెప్పారు. ఇరాన్ అణుకేంద్రాలే లక్ష్యంగా ముందుకువెళ్లే అవకాశాలున్నట్లు ఐడిఎఫ్ తీరుతెన్నులు స్పష్టం చేస్తున్నాయి. ఇరాన్ తమదేశాన్ని లక్ష్యంగా చేసుకుని దాడికి దిగిన క్షిపణులు విఫలం అయ్యా యన్నారు. ఇరాన్ దాడిచేయడంద్వారా తీవ్రమైన తప్పుచేసిందని అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని ఇజ్రాయెల్‌ప్రధాని బెంజమిన్‌నెతన్యాహు అన్నారు. దాడిచేసేవారిపైనే ఎదురుదాడిజరుగుతుందని స్పష్టంచేసారు. కాగా ఇజ్రాయెల్ సైనికస్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణుల దాడులుచేసింది. వీటిలో ఒక క్షిపణి ఇజ్రాయెల్‌రాజధాని టెల్ అవీవ్‌లోని మొస్సాద్ ప్రధాన కార్యాలయం సమీపంలోపడింది. దీనితో భారీగుంత ఏర్పడింది. ఈదాడులతో అప్రమత్తం అయిన ఇజ్రాయెల్ తమ దేశపౌరులను అలర్ట్‌చేసింది. పౌరులపై దాడులుచేయాలన్నది తమ లక్ష్యం కాదని ఇరాన్‌ప్రకటిస్తూ హెజ్‌బొల్లాచీఫ్, హమాస్ చీఫ్‌ల హత్యకునిరసనగానే తాము దాడులుచేసినట్లు ప్రకటించుకుంది. నెవాటిమ్ ఎయిర్‌బేస్‌తోపాటు అక్కడున్న ఎఫ్35 యుద్ధవిమానాలు, నెవాటిమ్ మిలిటరీ స్థావరాలే లక్ష్యంగా దాడులుచేసామని ప్రకటించారు.

**ఐక్యరాజ్యసమితి చీఫ్‌పై ఇజ్రాయెల్ నిషేధం**

ఓపక్కదాడులు ప్రతిదాడులతో అతలాకుతలం అవుతుంతే ఇజ్రాయెల్ మరో కీలకనిర్ణయం ప్రకటించింది. ఐక్యరాజ్యసమితి చీఫ్ ఆంటోనియో గ్యుటర్రెస్ తమ దేశంలోనికి ప్రవేశించకుండా ఆదేశం నిషేధం ప్రకటించింది. ఇరాన్ మిస్సైల్‌దాడిని ఖండించకపోవడంతో ఇజ్రాయెల్‌కు ఆగ్రహం కలిగింది. ఇజ్రాయల్‌లో పర్యటించకుండా బ్యాన్ విధించింది.

యుఎన్ సెక్రటరీ జనరల్ గ్యుటర్రెస్ వ్యక్తిత్వంలేని మనిషి అని ఇజ్రాయెల్ మంత్రి కాట్జ్ విమర్శించారు. ఇరాన్ దాడిని ఖండించలేని ఎవరికైనా ఇజ్రాయెల్‌లోకి ప్రవేశించే అర్హత లేదని తేల్చి చెప్పారు. ఇజ్రాయెల్‌పై గత ఏడాదిఅక్టోబరులో జరిగిన దాడిని కూడా గుటెర్రస్ ఖండించలేదని, కాని ఇజ్రాయెల్ తమ దేవ పౌరు లకు రక్షణ కల్పిస్తున్నదన్నారు.

## స్వచ్ఛతా అభియాన్ కింద

# రూ.10 వేల కోట్ల ప్రాజెక్టులు

**పదేళ్లు పూర్తి సందర్భంగా స్వచ్ఛతా కార్యక్రమంలో ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** దేశంలోని ప్రతి పౌరుడు పరిశుభ్రతను పాటించడం తమ జీవితంలో భాగంగా మలుచుకోవాలని, స్వచ్ఛతా అనేది జీవితకాలం పాటించాల్సిన ముఖ్య ఆవశ్యక విధానమని ప్రధానిమోడీప పిలుపునిచ్చారు. ఇది కేవలం ఒక్కసారితో ముగిసిపోయే హామీ కాదని చెప్పిన మోడీ స్వయంగా పాఠశాల విద్యార్థులతో కలిసి స్వచ్ఛతా కార్యక్రమంలో పాల్గొన్నారు. స్వఛ్‌భారత్‌మిషన్‌ప్రారంభించి పదేళ్లు పూర్తియిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మోడీ మాట్లాడుతూ 140 కోట్ల మంది భారతీయుల చేతుల్లోనే స్వచ్ఛతను ఒక ప్రజాఉద్యమంగా తీసుకువచ్చామని, ప్రతిఒక్కరూ ఈమిషన్‌లో మరింతగా భాగస్వాములు కావాలన్నారు. పక్షంరోజులపాటు నిర్వహించిన సేవా పక్వాడాలో సుమారు 27 లక్షలకుపైగా కార్యక్రమాలను దేశవ్యాప్తంగా నిర్వహించామని 28 కోట్లమందికిపైగా ప్రజలు భాగస్వాములయ్యారని ఇదొకశుభపరి ణామం అని అన్నారు. పారిశుధ్య కార్మికులు, ఆధ్యాత్మిక వేత్తలు, క్రీడాకారులు, సెలబ్రిటీలు, స్వచ్ఛంద సంఘాలు, మీడియా సిబ్బందికూడా ఈ స్వఛ్ భారత్‌మిషన్ విజయవంతం కావడానికి కీలకంగా పనిచేసారని కొనియాడారు. పదివేలకోట్ల విలువైన స్వచ్ఛతాప్రాజెక్టులు బుధవారం ప్రారంభం అయ్యాయని మిషన్ అమృత్ కింద జల, మురుగునీటి శుద్ధిప్లాంట్లను వివిధ నగరాల్లో ఏర్పాటు చేసామన్నారు. నమామిగంగే ప్రాజెక్టు, గోవర్ధన్ ప్లాంట్‌ల ఏర్పాటుతో వ్యర్థాలనుంచి బయోగాస్ ఉత్పత్తిచేసి స్వచ్ఛభారత్‌మిషన్‌మరింత గర్వకారణంగామారిందన్నారు. వెయ్యిసంవత్సరాలు గడిచినా కూడా నేడు ప్రారంభించిన స్వఛ్‌భారత్ అభియాన్ గుర్తుకువస్తుందని ఈ మిషన్‌ప్రపంచం లోనే అతిపెద్ద, విజయవంతమైన కార్యాచరణ అని, ప్రజలు భాగస్వామ్యంతో ప్రజల పర్యవేక్షణ లోనే నడిచిన అతిపెద్దప్రణాళిక అని మోడీ చెప్పారు. పదేళ్లక్రితం 60శాతం మంది బహిరంగ మరుగుదొడ్లనే ఆశ్రయించేవారని కానీ ఇపుడు బహిరంగ వ్యవస్థనే నిర్మూలించుకోగలిగామని చెప్పారు. పాఠశాలల్లో ప్రత్యేక మరుగుదొడ్ల నిర్మాణం వల్ల బాలికల హాజరుశాతం కూడా పెరిగిందన్నారు.

యునిసెఫ్ అధ్యయనంలో గ్రామీణ కుటుంబాలు ప్రతి ఏటా పరిశుభ్రతను పెంపొందించుకోవడం ద్వారా సాలీనా 50వేల రూపాయలు ఆదా చేసుకోగలుగుతున్నారన్నారు. ఈసందర్భంగా 9600 కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. పారిశుద్యం, స్వచ్ఛతకు సంబంధించిన ప్రాజెక్టులే వీటిలోఉన్నాయి. అమృత్, అమృత్ 2.0, క్లీన్‌గంగ జాతీయ మిషన్ కింద 15 బయోగ్యాస్‌ప్లాంట్ల ప్రాజెక్టులుకూడా గోబర్ధన్ పథకం కిందప్రారంభించామని మోడీ చెప్పారు. కేంద్ర జలశక్తి మంత్రి సిఆర్ పాటిల్, కేంద్ర పట్టణాభివృద్ధి శాఖమంత్రి మనోహర్‌లాల్‌ఖట్టర్, సహాయ మంత్రి జైశక్తి రాజ్‌భూషన్ చౌదరి, తోఖాన్‌సాధు, వివిధ మంత్రిత్వశాఖల కార్యదర్శులు పాల్గొన్నారు

## 'రైల్వే రన్నింగ్ సిబ్బంది పని ఒత్తిడిని ఆపాలి'

### నల్లబ్యాడ్జీలతో మజ్దూర్ యూనియన్ నిరసన

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 2 ప్రభాతవార్త:** గుంతకల్లు రైల్వే డివిజన్‌లో లోకోరన్నింగ్ సిబ్బందిపై ఉన్న పనిభారాన్ని తక్షణం తగ్గించి, పనిఒత్తిడిని ఆపాలని దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ ముక్తకంఠంతో డిమాండ్ చేసింది. మహాత్మా గాంధీజయంతిని పురస్కరించుకుని బుధవారం స్థానిక చీఫ్ క్రూ కంట్రోలర్ లాబీ కార్యాలయం వద్ద తమ న్యాయమైన డిమాండ్ల సాధనకు శాంతియుతంగా సత్య గ్రహం స్ఫూర్తితో రైల్వే లోకో రన్నింగ్ సిబ్బంది నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఈ సందర్భంగా ఎల్ఆర్ఎస్ బ్రాంచ్ కార్యదర్శి యస్.ఎం.బాషా తదితరులు మాట్లాడుతూ.. గుంతకల్లు డిపోకు చెందిన సిబ్బందిని గుత్తి-గుంతకల్లు ఎల్ఆర్ఎస్ ఇవ్వడాన్ని వెంటనే ఆపాలని, గుంతకల్లు డిపో సిబ్బందికి గుత్తి, తోరణగల్లు, రాయచూరులలో పనిచేయించడాన్ని ఆపాలని, హెడ్ క్వార్టర్స్ బైపాస్ పనివిధానాన్ని, 72 గంటల పని విధానాన్ని ఆపాలని 30 గంటలకు ఇచ్చే పిఆర్‌ను రెగ్యులర్‌గా ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న పని విధానాన్ని కొనసాగించాలని మజ్దూర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు.

# కల్తీ నెయ్యి కనుకనే తక్కువ ధర

## తిరుమలలో దోపిడిపై ప్రతి ఒక్కరికి ఖైదు తప్పదు

## వాస్తవాలు చెప్పే బాధ్యత సిఎంపై ఉంది

## టిడిపి అధికార ప్రతినిధి ఆనం వెంకట రమణా రెడ్డి

**నెల్లూరు, అక్టోబరు 2, ప్రభాతవార్త వైద్యం:** ప్రజల చేత ఎన్నుకోబడిన వ్యక్తి ప్రభుత్వాలు, ప్రజలను మోసం చేస్తుంటే వాటిని వారికి తెలియజేయాల్సిన బాధ్యత ఒక ముఖ్యమంత్రిగా చంద్రబాబుపై ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తెలిపారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలోనే ప్రజలకు జీవోలను తెలియపరిచే విధంగా చేస్తున్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడు అని ఆయన కొనియాడారు. అందులో భాగంగానే తిరుమల కూడా చంద్రబాబు బహిర్గతం చేయడంలో ఎలాంటి తప్పులు లేదన్నారు. కాళహస్తికి తిరుపతికి మధ్య ఉన్న వైష్ణవి మిల్క్ డైరీ ఫ్యాక్టరీకి సంబంధించిన నెయ్యితో నింపిన టాంకర్ రెండో తేదీన ఏడోనెలలో సాయంత్రం 6గంటలకు బయలు దేరిన ట్యాంకర్ తిరుమలకి వెళ్లాల్సి ఉండగా దిండిగల్ ఏ ఆర్ ఫుడ్స్‌కి వెళ్లిందని ఆయన తెలియజేశారు. తిరిగి అదే ట్రక్కు జులై 4వ తేదీ మూడు గంటల 50 నిమిషాలకు తిరుమలకి చేరుకుందన్నారు. వైష్ణవి ఫుడ్స్‌కి సంబంధించిన ట్రక్కు లేబుల్ని ఏఆర్ ఫుడ్స్ లేబుల్‌గా మార్చుకొని తిరుమలకి చేరుకుందన్నారు. ఏఆర్ ఫుడ్స్‌కి సప్లయర్స్ వైష్ణవి మిల్క్ డైరీ సంస్థ అన్నాడు. ఏఆర్ ఫుడ్స్‌కి సరఫరా చేసే శక్తి లేదన్నాడు. ఒకే ట్రక్కు 2వేబిల్స్‌తో గొడ్డు మాంసం, జంతు కళేబరాలతో తయారు చేసిన నెయ్యిని లడ్డులలో వాడి హిందువుల మనోభావాలను జగన్ అండ్‌కో దెబ్బతీశారని ధ్వజమెత్తాడు. వైవి సుబ్బారెడ్డి ఈవో ధర్మారెడ్డి భూమా కరుణాకర్‌రెడ్డిలతో పాటు జగన్‌తో సహా ముంబై, తమిళనాడు, ఉత్తరప్రదేశ్‌లలోని కంపెనీలతో ముందుగానే మాట్లాడుకుని టెండర్లను పిలవడం జరిగిందని ఆనం ఆరోపించారు. 800 కిలోమీటర్లు ఉన్న నిబంధనలను వైఎస్సార్సీ నాయకులు ఆయా కంపెనీలతో కుమ్మక్కై కావాలనే దీనిని వెయ్యి 5 వందల కిలోమీటర్లకు టెండర్ల నిబంధనలను మార్చాల్సి వచ్చిందని ఆయన ప్రశ్నించాడని వైవి సుబ్బారెడ్డి 2023లో మల్గంగా అనే మిల్క్ ప్రొడక్ట్ కంపెనీకి నెయ్యి కేజీ రూ.496 లకే ఆర్డర్ ఇచ్చాడని తెలిపారు. 496 రూపాయలు నుంచి రూ.296లకి ఏ విధంగా నెయ్యి ధరని తగ్గిస్తారని దానికి సమాధానం చెప్పాలన్నారు. ఒక ఏడాదిలో 50 శాతం తగ్గితే ఈ నెయ్యి ఎక్కడి నుంచి వస్తుందోప్రతి ఒక్కరూ ఆలోచించాలన్నారు. నెయ్యి ధరలను తగ్గించడంలో వైవి సుబ్బారెడ్డి తప్పు చేశాడా భూమా కరుణాకర్‌రెడ్డి తప్పు చేశాడా



తెలియాల్సి ఉందన్నారు. జగన్‌కి రైట్ హ్యాండ్ అయినా సుబ్బారెడ్డి రూ.496కి ఒప్పుకున్నాడని లెఫ్ట్ హ్యాండ్ అయినా కరుణాకర్‌రెడ్డి రూ.294 రూపాయలకే కేజీ నెయ్యి ధరలను పెట్టారన్నారు. నాణ్యమైన ఆవు నెయ్యి ఈ ధరకు రావడం సాధ్యమేనా అని వీళ్ళ ఇద్దరిలో ఎవరు దోపిడి చేశారు తేల్చాల్సి ఉందన్నారు. అందుకనే దీనిపై సిట్ వేయడం జరిగిందన్నారు.



గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



గాంధీ జయంతి సందర్భంగా రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

# మహాత్ముడికి నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆయనకు నివాళులర్పించారు. బుధవారం ఉదయం ఢిల్లీలోని గాంధీ స్మారకం రాజ్‌ఘాట్ వద్దకు వెళ్లి మహాత్ముడికి అంజలి ఘటించారు. అంతకుముందు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ప్రధాని ఆయనకు నివాళులర్పించారు. సత్యం, సామరస్యం, సమానత్వం అనే సిద్ధాంతాలతోనే బాపూజీ జీవితం గడిచింది. ఆయన ఆదర్శాలు దేశ ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయి అని గాంధీజీని గుర్తుచేసుకున్నారు. ఆయనతో పాటు పలువురు ప్రముఖులు రాజ్‌ఘాట్ వద్ద జాతిపితకు నివాళులర్పిం చారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపి రాహుల్‌గాంధీ, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా, ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ తదితరులు మహాత్ముడి సేవలను స్మరించుకున్నారు.



బుధవారం మచిలీపట్నంలో మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న సిఎం చంద్రబాబు

# మహాత్మునికి, లాల్‌బహదూర్ శాస్త్రికి సిఎం చంద్రబాబు నివాళి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** అహింసా మార్గంలో ఉద్యమించి బానిస సంకెళ్లు తెలంచి బ్రిటిష్ పాలకుల నుంచి దేశానికి విముక్తి కలిగించిన మహాత్ముడి బోధనలు నేటికీ అనుసరణీయమని సిఎం చంద్రబాబు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సంద ర్భంగా ఆయన నివాళి అర్పించారు. ఆత్మా భామానం, ఆత్మగౌరవం వేరెవరో పరిరక్షించరు. మనకు మనమే వాటిని కాపాడుకోవాలని గాంధీ చెప్పిన మాటలు స్ఫూర్తిదాయకమన్నారు. జాతిపిత చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడమే మన ముందున్న కర్తవ్యమని చెప్పారు. జై జవాన్ జై కిసాన్ పిలుపునిచ్చే దేశాన్ని ముందుకు నడిపించిన నాయకుడు లాల్ బహదూర్ శాస్త్రి అని చంద్రబాబు తెలిపారు. ఆయన నిజాయితీ నిరాడంబరత, వ్యక్తిత్వం, త్యాగశీలత అందరికీ స్ఫూర్తిదాయకం కావాలని చెప్పారు.

## అధిక వడ్డీలు వసూలు చేస్తే క్రిమినల్ కేసులు

### - మంత్రి అనిత హెచ్చరిక

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** వడ్డీల పేరుతో సామాన్య ప్రజలను ఇబ్బంది పెడితే సహించేది లేదని హోంమంత్రి అనిత హెచ్చరించారు. ఏలూరు కాల్ మనీ ఘటనపై ఆమె స్పందించారు. ఆమె మీడియాతో మాట్లాడుతే కాల్‌మనీ వ్యాపారులపై కఠినంగా స్పందిస్తామన్నారు. కిస్తీలకు ముందే వడ్డీ కోత, సమయం దాటితే డబుల్ కిస్తీ పేరుతో చేసే కాల్ మనీ వ్యవహారంపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. అధిక వడ్డీలు, అక్రమ వసూళ్లతో వేధిస్తే క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇలాంటివి జరగకుండా ప్రత్యేక నిఘా వ్యవస్థ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రోజూవారీ వడ్డీ పేరుతో సామాన్య ప్రజలను జలగల్లా పీల్చిపిప్పి చేసేవారిని సహించబోమ న్నారు. వసూళ్ల పేరుతో అమాయకులను బలి చేసే వారిపై ఉక్కుపాదం మెపుతామని చెప్పారు. వడ్డీ వ్యాపారాలను సీరియస్‌గా తీసుకున్నామని మంత్రి అనిత తెలిపారు. వైకాపా నేత కాల్ మనీ దందాకు తాము బలయ్యామని ఇటీవల ఏలూరులో బాధితులు ఆరోపించారు. అప్పు ఇచ్చి దానికి ఇష్టమొచ్చి నట్లు వడ్డీలు కట్టించుకునే వారని, సమయానికి కట్టకపోతే అసభ్యపదజాలంతో తిట్టేవారని వాపోయారు. భయపడి కట్టినా ఇంకా బకాయి ఉన్నారంటూ వేధించేవారని పేర్కొన్నారు. అప్పు ఇచ్చిన సమయంలో తీసుకున్న ప్రామిసరీ నోట్లతో ఇప్పుడు కోర్టుల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇప్ప టికే ఏలూరు ఎస్పీతో మంత్రి అనిత ఫోన్‌లో మాట్లాడివివరాలు తెలుసుకున్నారు. సీఎం చంద్రబాబు పాదయాత్రకు నేటికి 13 ఏళ్ళు అన్నారు. వస్తున్నా,మీ కోసం పేరిట ఆయన నిర్వహించిన పాదయాత్రలో అనేక సమస్యలు గుర్తించి పరిష్కరించారు. ఇంకా ఆ దిశలో కృషి చేస్తున్నారన్నారు.

# చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు

### మాజీ సిఎం జగన్

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** నాలుగు నెలలు కాకముందే ప్రజల్లో చంద్రబాబు పట్ల ఆగ్రహం పెరిగిందని మాజీ సిఎం, వైయ స్సార్సీ అధ్యక్షుడు జగన్‌రెడ్డి అన్నారు. తాడే పల్లిలో పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులతో మాజీ సిఎం జగన్ మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగాఆయన మాట్లా డుతూ 4 నెలల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సూపర్‌సిక్స్ లేదు. సూపర్ సెవెన్ లేదన్నారు. చంద్రబాబు మోసాలపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారు. స్కూల్స్ పోయాయి, చదువులు పోయాయి, విద్యాదీవెన, వసతి దీవెన, అమ్మఒడి, ఆరోగ్య శ్రీ, డోర్ డెలివరీ, వాలంటర్లీ వ్యవస్థ, రైతు భరోసా వ్యవసాయం ఇలా మొత్తంపోయాయని పేర్కొన్నారు. ఇలా అన్ని అంశాల్లోక పరిపాలన కుప్పకూలింది. విద్య వైద్య వ్యవసాయ రంగాల్లోరాష్ట్రం తిరోగమనంలో ఉందని మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నారు. ఇక రాష్ట్రంలో రెడ్ బుక్ పరిపాలన కొనసాగుతోందని వైఎస్సార్సీ అధినేత జగన్ విమర్శించారు. తప్పుడు కేసులు పెడుతున్నారు. లా అండ్ ఆర్డర్ ఎక్కడా కనిపించడంలేదు. పారదర్శకత అన్నది ఎక్కడా లేదు. విజయవాడ వరద బాధితుల కష్టాలు వర్ణనాతీతం ఎన్యుమరేషన్‌ను సరిగ్గా చేయలేక పోయారు. కలెక్టర్ల కార్యాలయం చుట్టూ బాధితులు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. పరిపాలన ఇంత ఘోరంగా ఉంది. అందుకనే ప్రజలను డైవర్ట్ చేయడానికి కొత్త టాపిక్స్ తెరమీదికి తెస్తున్నారు. ఆ కొత్త టాపిక్స్ ఏంటో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవ సరం లేదన్నారు. వీళ్ల చేసిన పనులతో దేవుడికే ఆగ్రహంతెప్పిస్తున్నారు అని జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. అలాగే పార్టీ బాగుంటేనే మనం అంతా బాగుంటాం అని వైఎస్ జగన్ అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుంది. నేను కేవలం మీ అందరి ప్రతినిధిని మాత్రమే పార్టీ మన అందరిదీ అన్న విషయాన్ని గుర్తించండి పార్టీకోసం కష్టపడేవారికి, ఆ ప్రక్రియలో నష్టపోయినవారికి పూర్తిగా అండగా ఉంటాం వారికే ప్రథమ ప్రాధాన్యత ఉంటుందని మాజీ సీఎం చెప్పుకొచ్చారు. దేశంలో అత్యంత బలమైన పార్టీగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని మొదలుపెట్టాం పార్టీకి లక్షల మంది కార్యకర్తలు, కోట్ల మంది అభిమానులు ఉన్నారు. వీరందర్నీ మన పార్టీ వ్యవస్థల్లోకి తీసుకురావాలి. పార్టీ పిలుపు ఇస్తే పైస్థాయి నుంచి కింది స్థాయి వరకూ కదలిక రావాలి అని సూచించారు.

# విద్యుత్ ఛార్జీలపై వామపక్షాల ఆందోళన


**ఒంగోలు, ప్రభాతవార్త :** ఎన్నికల ప్రచారంలో అప్పటి వైఎస్సార్సీ ప్రభుత్వాన్ని విమర్శించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాను అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అలాగే వ్యవహరిస్తున్నారు. విద్యుత్ ఛార్జీలను పెంచబో మంటూ ఐదేళ్ల ఇవే ధరలను కొనసాగిస్తామని చెప్పిన చంద్రబాబు సర్దుబాటు ఛార్జీల పేరుతో ధరల బాదుడుకు దిగారని విపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. ట్రూఆఫ్ ఛార్జీల పేరుతో రూ.8వేల 114 కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపేందుకు ప్రభుత్వం సిద్ధమైందన్న సమాచారంతో వామపక్షాలు వాడవాడలా ఆందోళనకు దిగాయి. ట్రూఆఫ్ ఛార్జీల ప్రతిపాద నలను విరమించుకోవాలంటూ డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉందంటూ బాదుడు మొదలు పెట్టింది కూటమి సర్కారు. గత ప్రభుత్వం ఇదే రకంగా ట్రూ ఆఫ్ ఛార్జీలను అమలు చేసి విద్యుత్ ఛార్జీల భారం మోపింది. అప్పుడు ఆ ధరలపై మండిపడ్డ చంద్రబాబు ఇప్పుడు అదే మార్గంలో పయనిస్తుండటం విడ్డూ రంగా ఉందని వామపక్షాలు వ్యాఖ్యానిస్తు న్నాయి. ప్రజలపై భారం మరింత మోపడానికి తెలియకుండానే ఈ విద్యుత్ ఛార్జీల మోత పడనుంది. సర్దుబాటు ఛార్జీల పేరుతో వడ్డనానికి దిగితే ఆందోళనకు దిగుతామని సీపీఎం నేతలు హెచ్చరిస్తున్నారు. మరో వైపు ప్రభుత్వం నుంచి ఈ ప్రతిపాదనలపై ఎలాంటి కామెంట్స్ రాలేదు. ఎవరు దీనిపై స్పందించక పోవడంతో విపక్షాలు, ప్రజలు మరింత బలపడే అవకాశం ఉంది. నిజానికి కూటమిగా ఏర్పడిన టిడిపి, బిజెపి కూడా తమ ఎన్నికల మేని ఫెస్టోలో విద్యుత్ ఛార్జీలను పెంచబోమని చెప్పింది. దీంతో పాటు ప్రతి ఎన్నికల ప్రచార సభలో చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్‌లు బాదుడే బాదుడు అంటూ వ్యంగ్యాస్త్రాలు విసిరారు. వైఎస్సార్సీ ఓటమికి విద్యుత్ చార్జీలు పెంచడం కూడా ఒక కారణమని అంటారు. చిరు వ్యాపారులు ముఖ్యంగా విద్యుత్ ఛార్జీలు చెల్లించలేక అనేక ఆర్థిక ఇబ్బందులు పడ్డారని అనేక మంది గుర్తు చేస్తున్నారు. కాని కూటమి ప్రభుత్వం మాత్రం అధికారంలోకి వచ్చిన వంద రోజుల తరువాత ఈ విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదన తేవడంపై విపక్షాలే కాదు జనాగ్రహా నికి రాష్ట్ర ప్రభుత్వం గురికాక తప్పదన్న విశ్లేష ణలు వినిపిస్తున్నాయి. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని, ప్రజలకు ఇచ్చే హామీలను నిలబెట్టుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఒక లేఖ కూడా రాశారు. గత ప్రభుత్వం వ్యవసాయ పంపుసెట్లకు అక్రమంగాబిగించిన స్మార్ట్ మీట ర్లను తొలగిస్తామని మీరు ఎన్నికల్లో వాగ్దానం చేశారు. ఆ మేరకు తొలగించాలని కోరుతు న్నారు. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని, స్మార్ట్ మీటర్లు తొలగిస్తామని మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయన చంద్ర బాబుకు రాసిన లేఖలో శ్రీనివాస్ వివరించారు.

# డల్లాస్‌లో గాంధీ విగ్రహాన్ని సందర్శించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**సచివాలయం,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** గతవారం రోజులుగా అమెరికాలో తన పర్యనను విజయ వంతంగా కొనసాగిస్తున్న రాష్ట్ర సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమలు,గ్రామీణ పేదరిక నిర్మూలన ప్రవాసాంధ్రుల సాధికారత సంబం ధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా డల్లాస్ లోని గాంధీ విగ్రహాన్ని సందర్శించారు. రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడితో కలసి స్థానిక తెలుగు సంఘాల ఆధ్వర్యంలో ఈ పర్యటన సాగింది .అహింసా, శాంతి ఆయుధంగా స్వేచ్ఛ,సమానత్వంకోసం పోరాడి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహానేత జాతిపిత మహాత్మాగాంధీ అని మంత్రి కొండపల్లి కొనియాడారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను గుర్తుచేసుకొని, భవిష్యత్ తరాలు మహాత్మాగాంధీ బాటలో పయ నించాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ ప్రపంచదేశాల్లో సుప్రసిద్ధులని, శాంతి సమా నత్వం కోసం ఆయన అహింసా మార్గంలో జరిపిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకమన్నారు.

## సాగు నీటి సంఘాల ఎన్నికలకు ఉత్తర్వులు జారీ

**విజయవాడ, అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. భారీ, మధ్య,చిన్న నీటి పారుదల శాఖల ప్రాజెక్టుల వారీగా సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరుగనున్నాయి. సాగునీటి సంఘాల ఓటర్ల జాబితాను సిద్ధం చేయాలని కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ కమీషనర్‌కు ఆదేశాలు జారీచేసింది. ప్రాజెక్టుల పరిధి ఆధారంగా ఓటర్ల జాబితాను సవరించాలని అధికారులకు సూచిం చింది. ఆయకట్టు, డిస్ట్రిబ్యూటర్‌లు, ప్రాజెక్టుల పరిధిలో కొత్తగా వచ్చిన ప్రాంతాలను కలిపి ఓటర్ల జాబితాను సిద్ధంచేయాలని ఆదేశించింది



# కాంతులీనుతున్న శ్రీవారి ఆలయం

తిరుమలేశుని వార్షిక బ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని విద్యుద్దీపాలతో సుందరంగా తీర్చిదిద్దారు. విద్యుద్దీప కాంతులతో తిరుమలేశుని ఆలయం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటోంది.

## 10న మంత్రిమండలి సమావేశం

**విజయవాడ,అక్టోబరు2,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర మంత్రి మండలి సమావేశం 10వ తేదిన సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరుగుతుంది. ఈ సమావేశంలో ఉచితంగా మూడు సిలెండర్ల పంపిణీ,సంక్రాంతికి పి-4 కార్యక్రమం అమలు, రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు తదితరంశాలపై చర్చించే అవకాశం ఉంది. అమరావతి రాజధాని పున:నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపై కేబినేట్‌లో ప్రస్తావించి తగిన నిర్ణయం తీసుకుంటారు.



డిక్లరేషన్‌పై చిన్నకుమార్తె తరపున సంతకం చేస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# పవన్ శ్రీవారి దర్శనం

>> ఉండగా తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉండటం, వైకుంఠమ్ క్యూలైన్లలో సామాన్యభక్తులు నిరీక్షిస్తుండటంతో పవన్ కొంతసమయంలోపే వెంకన్నను దర్శించుకుని వెలుపలకు వచ్చేశారు.

**స్వామివారి చెంత వారాహిడిక్లరేషన్ బుక్:**
సనాతన ధర్మపరిరక్షణకోసం తనవంతు కృషి చేస్తానని చెప్పిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఆ బాధ్యతలను భుజాలకెత్తుకున్నారు. ఇప్పుడు దీనికి సంబంధించి వారాహిడిక్లరేషన్ బుక్‌ను శ్రీవారి పాదాలచెంత ఉంచి ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం వెలుపల ఆ పుస్తకాన్ని ఆయనచేతిలోనే పట్టుకున్నారు. ఆలయం వెలు పలకు వచ్చిన ఆయన వారాహి డిక్లరేషన్ పుస్తకాన్ని చూపారు. ఇందులోని విషయాలను గురువారం(నేడు)సాయంత్రం తిరుపతిలో జరిగే బహిరంగసభలో ఆయన వెల్లడించనున్నారు. ఇందుకు జనసేన పార్టీ నేతలు అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టారు.

**ఆలయ సాంప్రదాయంతో చిన్నకుమార్తె డిక్లరేషన్:**
రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిన్నకుమార్తె పలీనా అంజలి కొణిదెల అన్యమతస్థురాలు కావడం,అదే సంప్రదాయాల ప్రకారం పెరగడంతో టిటిడి అధికారులు ఆమె నుండి హిందూ మతంపై విశ్వాసం, శ్రీవారిపైనమ్మకం ఉందని డిక్లరేషన్‌ను తీసుకున్నారు. ఆ పుస్తకాన్ని టిటిడి అధికారులు డిసిఎం బసచేసిన అతిథిగృహం వద్దకు తీసుకొ చ్చారు. దీనిపై పలీనా సంతకం చేయడంతోబాటు ఆమె మైనర్ కావడంతో తండ్రి పవన్ సంతకం చేశారు.

**అన్నప్రసాదం స్వీకరణ:**
ప్రాయశ్చిత్తదీక్ష చేపట్టి తిరుమలేశుని దర్శనా నంతరం దీక్ష విరమించిన పవన్ కుమార్తెలతో కలసి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాదం భవనం చేరుకున్నారు. అక్కడ సామాన్య భక్తులతో కలసి డిసిఎం అన్నప్రసాదం స్వీకరిం చారు. భక్తులకు వడ్డిస్తున్న అన్నప్రసాదాలను ఆయన పరిశీలించారు. నాణ్యత, రుచి బావుందని అభినందించారు. అక్కడ నుండి అతిథిగృహం చేరుకున్నారు. ఆలయం వెలుపల తన చిన్న కుమార్తెను అభిమానులకు చూపించారు.

**మీడియాపై ఆంక్షలు:**
ఉపముఖ్యమంత్రి హోదాలో తొలిసారిగా పవన్‌కల్యాణ్ తిరుమల పర్యటనలో ఈ సారి టిటిడి అధికారులు మీడియాపైఆంక్షలు విధించారు. పూర్తిగా మీడియాప్రతినిధులను పవన్‌కల్యాణ్ కార్యక్రమానికి గొల్లమండపంపైకే పరిమితం చేశారు. ఆలయం వెలుపలకు వచ్చినా కూడా మీడియాను అనుమతించలేదు. ఆ తరువాత అన్న ప్రసాద భవనంలోకి కూడా మీడియాను అనుమ తించక పోవడంతో మీడియాప్రతినిధులు నిరసన వ్యక్తం చేశారు. అయితే సాయంత్రం వరకు కూడా టిటిడి అధికారులు ఈ విషయంపై స్పందించలేదు. కొందరు టిటిడి అధికారులు కావాలనే మీడియాను అడ్డుకున్నారనే ఆరోపణలు వినిపించాయి.

# విజయవాడలో కుండపోత

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్తప్రతినిధి:** నగరంలో బుధవారం మధ్యాహ్నం కుండపోత వర్షం కురిసింది. ప్రధాన రహదారులు జలయయం కావడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. కరెన్సీ నగర్, కారల్‌మార్క్స్, మహాత్మాగాంధీ అనుసం ధాన రహదారులపై వాన నీరు భారీగా చేరింది. భారీ వర్షం కారణంగా ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్స వాల పనులకు అంతరాయ మేర్పడింది. వన్‌టౌన్ (పాతబస్తీ), కృష్ణలంక, భాస్కరరావుపేట, చిట్టినగర్, కొత్తపేట, మొగల్రాజపురం, గుణదల పడవల రేవు ఇతర ప్రాంతాల్లోని శాక్తేయ ఆలయాలు,పందిళ్ల వద్ద నవరాత్రి ఉత్స వాల సందర్భంగా ఏర్పాటు చేసిన అలంకరణలు,లైటింగ్ తదితరలు దెబ్బతిన్నాయి. బస్‌స్టేషన్ దగ్గర రైల్వే వంతెన దిగువన దాదాపు రెండు అడుగుల నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించింది. ప్రధాన రహదారుల్లోని లోతట్టు ప్రాంతాల్లోకి చేరిన వర్షపునీటిని తొలగించేందుకు విజయవాడ నగర పాలక సంస్థ సిబ్బంది రంగంలోకి దిగారు. ఇటీవల వరద ముంపుకు గురైన ప్రాంతాల్లోను నీరు నిల్వకుండా చర్యలు తీసుకుంటున్నారు.

# రాష్ట్రంలో చెత్తపన్ను రద్దు

>> డ్వాక్రా సంఘాలకు ఎంఎస్ఎంఇల హోదా కల్పిస్తామన్నారు. బెజవాడకు అకాల వర్షాలు వచ్చాయి. బుడమేరు పెద్ద ఎత్తున వరద వచ్చింది. గత ప్రభుత్వం బుడమేరు గండ్లును పూడ్చలేదు, గొంతు వరకు నీళ్ళున్నాయి. భోజనం,నీళ్లు కుడా ఇవ్వలేక పోయామన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టరేట్‌లో ఉన్నా వరదపై యుద్ధమే చేసామన్నారు. స్వచ్ఛసేవకులు నన్ను అర్థం చేసు కున్నారు. వరద వల్ల అంటు వ్యాధులు రాకుండా అడ్డుకోగలిగామన్నారు. స్వచ్ఛ సేవకుల కృషి వల్లే ఇడి సాధ్యమైందన్నారు. బెజవాడలో వరద బాధితులకు చరిత్రలో ఎప్పుడు ఇవ్వని ఫ్యాకేజీ ఇచ్చామన్నారు.,వరద సాయం కింద పెద్ద ఎత్తున విరాళాలు కుడా వచ్చాయన్నారు. రూ.450కోట్లు విరాళాలు రూపంలోనే వచ్చాయి. నేను చేసిన పనికి గుర్తింపు లభించింది. అదే నాకు కిక్ అని అభి వర్ణించారు. అనంతపురంలో రథం తగులబెట్టి నెపం మనమీద నెట్టే ప్రయత్నం చేసారు. రామతీర్థంలో రాముడి తల తీసేస్తే ఎంక్వైరీ లేదు,మూడు సింహాలు దొంగిలిస్తే విచారణ లేదు,ఇకపై నేరాల కట్టడికి డ్రోన్లు ఉపయోగిస్తామన్నారు. ప్రతి ఇంటికి కరెంటు,గ్యాస్ ఇస్తామన్నారు.

గతంలో దీపం పథకం మనమే పెట్టామన్నారు. మనం చేసిన పనులను అప్పటికప్పుడు మరిచిపో తున్నారు. అందుకే కష్టాలు వస్తున్నాయి. టిడిపి చేసిన పనులను మరిచిపోయినప్పుడల్లా భూతం వస్తోంది. ఇబ్బందులు వస్తున్నాయన్నారు. దీపావళి నుంచి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం,2027 నాటికి ఇంటింటికి కుళాయి అందిస్తామన్నారు. జల్‌జీవన్ ద్వారా కేంద్రం ఇచ్చే నిధులను గత ప్రభుత్వం వినియోగించుకోలేద న్నారు. రిజర్వాయర్లు వీటిని ప్రజలకు ఇమ్మంటే ఆ స్కీంను గత ప్రభుత్వం ఆటకెక్కించింది. పవన్ కల్యాణ్,తాను ఆలోచించాం. మూడేళ్లలో ఇంటింటికి స్వచ్ఛమైన నీరు ఇస్తాం. ఇంటింటికి చెత్తను సేకరిస్తాం. మంగినపూడి బీచ్‌ను నాశనం చేసారు. మేం మంగినపూడి బీచ్‌ను టూరిజం స్పాటుగా అభివృద్ధి చేస్తామన్నారు. డిసెంబరు 2025 నాటికి బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. పోర్టు పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో పోర్టు పనులను పరిశీలిం చిన అనంతరం సిఎం మీడియాతో మాట్లాడారు. మచిలీపట్నంను అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తా మని హామీ ఇచ్చారు. పోర్టుకు అనుసంధారంగా వచ్చే పరిశ్రమలను ఆహ్వానిస్తామన్నారు. బందరు కళాశాలకు పూర్వవైభవం తీసుకొస్తామని సిఎం తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా గుంటూరు జిల్లా తాడేపల్లి నుండి హెలికాప్టర్‌లో మచిలీపట్టణం ఏ.జె. కళాశాల ఆవరణలో ఏర్పాటుచేసిన హెలిపాడ్ కు చేరుకున్న ముఖ్యమంత్రి కి రాష్ట్ర మంత్రులు పొంగూరు నారాయణ , కొలుసు పార్థసారథి , కొల్లు రవీంద్ర ఎంపీ వల్లభనేని బాలసౌరి, ఎమ్మెల్సీ కంచుమూర్తి అనురాధ, ఎమ్మెల్యేలు వెనిగళ్ళ రాము, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజు, మండలి బుద్ధ ప్రసాద్ , యార్లగడ్డ వెంకట్రావు , ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర్ రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ మాజీ ఎమ్మెల్యే బూరగడ్డ వేదవ్యాస్ ప్రభృతులు పుష్పగుచ్ఛాలు మొక్కలు అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## వారం - వర్జ్యం

తేది : 03-10-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
అశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
శుద్ధ పాడ్యమి, రా.2.58,
హస్త మ.3.31,
వర్జ్యం రా.12.33-2.22,
దు.ఉ.10.05-10.53, మ.2.53-3.41
శుభసమయం : ఉ.7.40-8.30,
సా.5.30-6.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** సహాయం కోసం ప్రత్యర్థులు మీ దగ్గరకు రావడం విశేషం. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**వృషభం:** చిరకాల స్వప్నం నెరవేరే సమయం. సంతానం నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.

**మిథునం:** భూ వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. పోటీ పరీక్షలు ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది.

**సింహం :**క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. నూతన భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**కన్య :** గృహనిర్మాణ ఆలోచనలు కార్య రూపం దాలుస్తాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవకాశాలు లభిస్తాయి.

**తుల :** రాజకీయ, కళా,పారిశ్రామిక రంగాల వారికి ప్రభుత్వ రంగాల నుండి ఆహ్వానాలు అందుతాయి.

**వృశ్చికం:** ఇతరుల విషయాలలో జోక్యం తగదు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. శ్రమ అధికం.

**ధనుస్సు:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో అధిక లాభాలు పొందుతారు.

**మకరం:** కాంట్రాక్టులు లాభిస్తాయి. ఉద్యోగులకు ఆర్థిక ప్రయోజనాలు అందు తాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**కుంభం :** రాజకీయ, కళా, పారిశ్రామిక రంగాల వారికి అనుకోని అవకాశాలు లభిస్తాయి.

**మీనం :** నిరుద్యోగుల శుభవార్తలు వింటారు. ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు పెరుగుతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

03-10Pg3exHMNWJQETK.qxd:03-10Pg3exHMNWJQETK.qxd 01/01/01 8:56 AM Page 1





# దేవదేవుని బ్రహ్మోత్సవాలకు నేడు అంకురార్పణ

## - రేపు ధ్వజారోహణం, సిఎం చంద్రబాబురాక - పట్టువస్త్రాలు సమర్పణ

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్స వాలకు తొలిఘట్టంగా వైఖానస ఆగమోక్తంగా "అంకురార్పణ"తో మొదలవుతుంది. గురువారం రాత్రి 7గంటలకు సర్వసేనాధిపతి విశ్వక్సే నులవారు ఆలయం నుండి ఊరేగింపుగా నైరుతి మూలన ఉన్న వసంతమండపంలో అర్చకులు పుణ్యాహవచనం, మృత్స ంగ్రహణం, ఆస్థానం నిర్వహిస్తారు. పుట్టమన్నుసేకరించి, నవధాన్యాలను మొలకెత్తిస్తారు. అక్కడ నుండి సేనాధిపతి ఊరేగింపుగా ఆలయంలోనికి చేరుకుంటారు.

**- రేపు సాయంత్రం ధ్వజారోహణం:** తిరుమలలో కన్నులపండువగా 4వతేదీ నుండి 12వతేదీ వరకు తోమ్మిదిరోజులు పాటు జరగ నున్న గోవిందుని వార్షిక బ్రహ్మోత్స వాలకు శుక్రవారం (రేపు) సాయంత్రం ధ్వజారోహణం చేపడతారు. సాయంత్రం 5.45గంటల నుండి 6గంటల మధ్య మీనలగ్నంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. ఇప్పటికే ఏడుకొండలు, ఆలయం పరిసరాలు పూర్తిగా గ్యాలరీలు, ఇనుపకంచెల బందీగా మారిపోయింది. నిత్యకల్యాణం పచ్చతోరణంగా విరాజిల్లే తిరుమలకొండ సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. శ్రీదేవి భూదేవితో కలసి శ్రీమలయప్పస్వామికి శుక్రవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్స వర ్లతో బాటు అనంత, గరుడ, చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరా లను తిరుచ్చిలో నాలుగుమాఢవీధుల్లో ప్రదక్షిణ గా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం మీనలగ్నంలో ధ్వజస్తంభంపైకి గరుడపటాన్ని అధిరోహిస్తారు. ఆ తరువాత రాష్ట్రప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పవిత్రంగా పట్టువస్త్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం ఏడుకొండలవాని వాహన సేవలు ఆరంభమవుతాయి. తొలివాహ నంగా శుక్రవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమ హావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా ఏడుతలల పెద్దశేషవాహనంపై మలయప్పస్వామి అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 11వతేదీ రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. బ్రహ్మోత్స వాలలో ఐదవరోజురాత్రి జరిగే గరుడసేవకు సిఎం పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. ఈ ఆనవాయితీని 2004 నుంచి బ్రహ్మోత్స వాల ప్రారంభంరోజే సమర్పించడం జరుగుతుంది. అనంతరం రంగనాయకుల మండపంలో 2025కు సంబంధించిన నూతన సంవత్స ర క్యాలండర్లు, డైరీలు ఆవిష్కరిస్తారు. తొమ్మిది రోజులు స్వామివారికి సుప్రభాతం మినహా మిగిలిన తోమాల, అర్చన,వారపు సేవలైన కల్యాణోత్స వం, డోలోత్స వం, ఆర్జితబ్రహ్మోత్స వం, వసంతోత్స వం, సహస్రదీపాలంకరణ సేవలు రద్దుచేశారు. బ్రహ్మోత్స వాలు జరిగే తొమ్మిదిరోజుల సమయంలో సర్వదర్శనం మాత్రమే అనుమతించనున్నారు. మిగిలిన సేవలన్నీ టిటిడి రద్దుచేసింది.

# తిరుమల సమాచారం

## చెన్నైనుండి తిరుమలకు గొడుగులు

### - గరుడసేవకు తీసుకువస్తున్న ట్రస్ట్



**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి రేపటి నుండి జరిగే వార్షిక బ్రహ్మోత్స వాలలో ఐదవ రోజురాత్రి గరుడవాహనసేవకు వినియోగించేందుకు అవసరమైన నూతన గొడుగులు తిరుమలకు ఊరేగింపుగా బయలుదేరాయి. చెన్నై నుండి ప్రతి ఏటా సాంప్రదాయంతో కాలినడకన ట్రస్టు సభ్యులు 11గొడుగులు తీసుకువస్తారు. ఈ గొడుగులు 7వతేదీ ఉదయం తిరుమలకు చేరుకుంటాయి. 2గొడుగులను తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి సమర్పిస్తారు. మిగిలిన 9 గొడుగులను తిరుమల శ్రీవారికి అంద జేస్తారు. ఆనవాయితీప్రకారం గొడుగులను చెన్నైలోని హిందూధర్మార్థ సమితి ట్రస్టీ ఆర్ఆర్ గోపాల్జీ ఆధ్వర్యంలో నిర్వాహకులు ఊరేగింపుగా తీసుకువస్తారు. ఈ గొడుగులకు ప్రత్యేకపూజలు నిర్వహించారు.



## వరదబాధితులకు తెలంగాణకు సిఎం ఆర్ భూరి విరాళం

### - సిఎం రేవంత్‌రెడ్డికి 25లక్షల చెక్కును అందజేసిన మావూరి

**విశాఖపట్నం, అక్టోబర్ 2, ప్రభాతవార్త** ఆపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సి ఎం ఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది ఇటీవలి కాలంలో వచ్చిన ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ. 25లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ చైర్మన్ మావూరి వెంకటరమణ సిఎం రిలీఫ్ ఫండ్‌కు ఆందజేశారు.

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసంలో 25లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.

# వాడ వాడల్లో బాపూజీ జయంత్యుత్సవాలు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని వాడ వాడల్లో పూజ్యబాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం, వైకాపా, బిజెపి, జనసేనలు వేర్వేరుగా కార్యక్రమలను నిర్వహించారు. అన్నదానాలు, రక్తదానాలు, బట్టల పంపిణి కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారధ్యంలో బాపూజీ జయంతిని పట్టణ నడిబొడ్డులోని తేరువీధిలో, గాంధీవీధిలో, పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం కోసం పూజ్యబాపూజీ చూపిన మార్గాన్ని తెలుగుదేశం ప్రభుత్వం అచరిస్తుందన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. నిర్లక్ష్యం నిరాదరణకు గురైన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలతోముందుకు వెళుతున్నామని వివరించారు. వైకాపా సారధ్యంలో గాంధీ జయంతిని నిర్వహించారు. మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధనరెడ్డి, మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. మహాత్మాగాంధీ అడగుజాడలే ఆదర్శం అన్నారు. ఎంఎల్ఏ బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి పార్టీ అనుచరులతో కలసి ఎన్‌టిఆర్ భవన్ వద్ద శ్రమదానం జరిపారు. అలాగే సమాజం పచ్చగా ఉండాలని చెట్లును నాటారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కమిషనర్ బి.ఎస్ గిరి సారధ్యంలో గాంధీజి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. గాంధీకి నివాళులర్పించారు. ఆయన ఆదేశించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను పాటించారు. జనసేన పార్టీ సారధ్యంలో పార్టీ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ ఇన్‌చార్జి వినూత కోట సారధ్యంలో గాంధీజి, లాల్ బహూదూరు శాస్త్రి చిత్రపటాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్ బత్తెయ్యనాయుడు సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపూజీ చిత్రపటానికి పూజలుజరిపి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

**శ్రీకాళహస్తి మండలంలో:** శ్రీకాళహస్తి మండలంలోని బాపూజీకి నివాళులర్పించారు. ఎపిబిసి సంఘం సారధ్యంలో గాంధీజీకి నివాళులర్పించారు. కాగా శ్రీకాళహస్తి ఎంపిడిఓ రఫీఖాన్ సారధ్యంలో గాంధీజయంతి వేడుకలను నిర్వహించారు.

**ఏర్పేడు మండలంలో:** ఏర్పేడు మండలంలోని పాపానాయుడుపేటలో ఎంజిఎం ట్రస్టుసారధ్యంలో అధ్యక్షుడు అర్జున్‌బాబు సారధ్యంలో పాపానాయుడుపేటలో గాంధీజయంతిని నిర్వహించారు. గాంధీజి విగ్రహానికి పాలాభిషేకం జరిపారు. పుష్పాలంకారం జరిపారు. వంద మహిళలకు పట్టు చీరలను పంపిణి చేసారు. యువనేస్తం సారధ్యంలో అధ్యక్షుడు మునిశేఖర్ సారధ్యంలో రాజుల పాళెం గిరిజన కాలనీలో గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బత్తినయ్యకాలనీ ఎస్ఓఎస్ విలేజ్ ఇండియా సారధ్యంలో గాంధీ జయంతి సందర్భంగా శ్రమదాన్ స్వచ్ఛత అభియాన్ కార్యక్రమాలను నిర్వహించారు. పేటలో సర్పంచ్‌మేకళత్తూరు లలితాక రుణాకర్ సారధ్యంలో గాంధీ జయంతి నిర్వహించారు.



గాంధీ విగ్రహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే వెంకటసుధీర్‌రెడ్డి

## శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను ఆహ్వానించిన దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను రాజ్ భవన్‌లో కలిసి విజయవాడ కనకదుర్గమ్మ, శ్రీశైలం భ్రమరాంబికా దేవి దసరా నవరాత్రి మహోత్స వాలకు ఆహ్వానించారు మంత్రి ఆనం. రాజ్ భవన్‌లో దేవాదాయ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ శ్రీశైలం విజయవాడ దేవస్థాన ఇఓలు, వేద పండితులతో కలిసి దసరా ఉత్స వాలకు గవర్నర్‌కు ఆహ్వానపత్రికలు అందజేసి గౌరవప్రదంగా రాష్ట్ర దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. ఆహ్వానించారు.



# భారీ చోరీ ఛేదించిన పోలీసులు

### - ఇద్దరు అరెస్ట్.. రూ.13 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం - రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేటలో ఈ ఏడాది మే నెలలో జరిగిన భారీ చోరీ కేసును పోలీసులు ఛేధించారు. ఈ చోరికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్టు చేసి సుమారు రూ.13 లక్షల విలువైన 212 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది మే 5వ తేదీన కొత్తపేట గ్రామంలోని బ్యాంకు కాలనీకి చెందిన రామోజు అనురాధ తన ఇంటికి తాళాలు వేసి కుటుంబ సభ్యులతో కలిసి రాజమండ్రి వెళ్ళారు. 9వ తేదీన తిరిగి వచ్చి చూసేసరికి ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోని బీరువాలో ఉన్న బంగారు, వెండి ఆభరణాలతో పాటు విలువైన వాచీ తదితర వస్తువులను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. దీనిపై బాధితుల ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్సై ఎం.అశోక్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో కొత్తపేట డిఎస్పి వై.గోవిందరావు పర్యవేక్షణలో దర్యాప్తును వేగవంతం చేసిన సిఐ విద్యాసాగర్, ఎస్సై సురేంద్ర ఈ చోరికి పాల్పడిన కొత్తపేట మండలం వాడపాలెంకు చెందిన బందారు మణికంఠ, చింతపల్లి వెంకటరాజులను బుధవారం అరెస్టు చేసి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న బంగారు, వెండి ఆభరణాలు, వాచీ విలువ సుమారు 13 లక్షలు ఉంటుందని, నిందితులను కోర్టులో హాజరు పరుస్తామని సిఐ తెలిపారు. నిందితులను అరెస్టు చేయడంలో చురుగ్గా పనిచేసిన సిసిఎస్ సిఐ డి.ప్రశాంత్, ఎస్సై జి.సురేంద్ర, ఏఎస్సై ఏ.బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు డిఎస్ స్వామి, ఎం.వీర్రాజు, కానిస్టేబుళ్లు ఆర్.సుబ్రహ్మణ్యం, జి.కృష్ణసాయి, డి.అర్జునరావు, ఎస్.బ్లేసన్ తదితర సిబ్బందిని అభినందించారు. దసరా సెలవులు నేపథ్యంలో బంధువుల ఇళ్ళకు వెళ్లే వారు ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అలాగే చోరీలను అరికట్టేందుకు నేరాలు జరిగితే నిందితులను గుర్తించేందుకు వీలుగా ప్రతీ ఒక్కరూ తమ వీధుల్లో సామూహికంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఐ కోరారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయ ఎఇఒ సస్పెన్షన్: ఆలయ పాలనలో సంస్కరణలు

## గత పాలనలో అవినీతి అవకతవకలపై విచారణ

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 2 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయ ఎఇఓ ఎకే ధనపాల్‌ను సస్పెన్షన్ చేస్తూ ఆలయ ఇఓ తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వ రాలయ దేవస్థానం తేది 02.10.2024 మేరకు ఎఇఓను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ఆయన సస్పెన్షన్‌కు సంబంధించి 9 కారణాలను పేర్కొంటూ 21 రోజుల్లో వివరణ ఇవ్వాలని పేర్కొన్నారు. గత నెల 30న ఇఓ గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేసినపుడు గుర్తించిన అంశాలతో సస్పెన్షన్ చేసినట్లు పేర్కొన్నారు.

**బాధ్యతారాహిత్యాంగా విధుల నిర్వహణ:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన గోశాలలో పని చేస్తున్న గోపాలకాస్‌లు 4 గురు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరుమాత్రమే పనిచేస్తున్నట్లు ఇలా చేయటానికి ఇక్కడ పర్యవేక్షణకు నియమించిన ఎఇఓ ధనపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు పేర్కొన్నారు. గోశాలలో ఒక్కొక్క షెడ్డులో కేవలం 20 ఆవులుండాల్సి న చోట 92 ఆవులను గుర్తించారు. ఈ విధానాలు గోవుల ప్రాణాలకు సంకటం అని పేర్కొన్నారు. కాగా గోశాలలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉన్నట్లు ఇఓ గుర్తించినట్లు పేర్కొన్నారు. గోశాలలో సిమెంటు పేమెంట్‌తో ఆవులు గిట్టల వ్యాధితో బాధపడుతున్నట్లు వివరించారు. గోశాలలో గుంద్రవ్ప స్వామి ఆలయం ఉందని అక్కడ పారిశుద్ధ్యం చూడ టానికే అసహ్యం గా ఉన్నట్లు గుర్తిం చినట్లు సస్పెన్షన్ కు కారణాలు పేర్కొన్నారు.



ఎకె ధనపాల్

**షాపుల్లో అవకతవకలు:** ఇక ఆయన ఎఇఓగా పలు నిబం ధనలను తుంగలో తొక్కి కమిషనర్ ఆదేశాలను కూడా పక్కన పెట్టి నట్లు గుర్తించినట్లు పేర్కొన్నారు. దేవాదాయశాఖ కమిషనర్ మహేశ్వరి శివకామేశ్వరి ట్రేడర్స్‌కు విభూది, పిడకలు ధూప్ స్టిక్స్‌కు అనుమతించగా ఎఇఓ తన ఇష్టారాజ్యంగా ఈ అనుమతించిన దుకాణాల్లో కమిషనర్ అనుమతించిన వస్తువులతో పాటు దీపాలు, దూది వత్తులు చందనం, శేష వస్త్రం, పసుపు కుంకుం మరియు పూజా సామగ్రి అంతా విక్రయిస్తున్నా పట్టించుకోకుండా వ్యవహారించారన్నారు. కమిషనర్ స్పష్టంగా దేవస్థానం అనుమతించిన స్టాల్స్‌లో ఖచ్చితంగా ప్లాస్టిక్ వాడరాదని ఆదేశిస్తే కమిషనర్ ఆదేశాలను తుంగలో తొక్కి పిడకలు, ధూప్ స్టిక్స్. విభూదిలను ప్లాస్టిక్ బాక్సుల్లో అనుమతించినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. దేవాదాయశాఖలో పని చేస్తున్న ఉద్యోగులు ఎలాంటి కాంట్రాక్టులు చేయరాదనే నిబంధన ఉన్నా పట్టించుకోకుండా ఆలయానికి సంబంధించిన గంగాధరం సతీమణి సుగుణ అవకాశం కల్పించారు. ఎఇఓ ధనపాల్ ఉద్దేశపూర్వకంగా నిబంధనలను అతిక్రమించినట్లు సస్పెన్షన్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కారణాలతో ఎఇఓ ధనపాల్‌ను విధుల నుంచి తప్పించి ఆయన నిర్వహిస్తున్న బాధ్యతలను డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డికి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. సస్పెన్షన్ కాలంలో ఎఇఓ హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ సంతకం చేయాలని ఇఓ ఆదేశించారు.

## స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ప్రభుత్వం: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వాన్ని ముందుకు నడిపిస్తున్నారని ఖ్ఞ గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో రా పాల్గొన్నారు. గాంధీ జయంతి రోజున బందరు గడ్డపై ఇలాంటి కార్యక్రమం సంతోషంగా ఉంది. చారిత్రక నేపథ్యం కలిగిన మచిలీపట్నం కాలక్రమంలో నిర్లక్ష్యానికి గురైంది. అన్న నందమూరి తారకరామారావు చొరవతో బందరుకు తాగునీటి సమస్య తీరింది. పెరిగిన జనాభా నేపథ్యంలో మరో రెండు చెరువులు కావాలి. బందరుని వేదిస్తున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడిప్పుడే శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం కావాలి. బందరుని వేధిస్తున్న మురుగునీటి సమస్యకు ఇప్పుడిప్పుడే శాశ్వత పరిష్కారం చూపే ప్రయత్నం చేస్తున్నాం. బందరులో డంపింగ్ యార్డును వీలైనంత త్వరగా తరలించాలి. బందరు వాసుల చిరకాల కోరిక పోర్టును వీలైనంత త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నాం. కేంద్ర సహకారంతో పర్యాటక అభివృద్ధికి తోడ్పాటు అందించాలి. మత్స్య కారులకు ఇబ్బంది లేకుండా కామన్ డెవెల్మెంట్ కేంద్ర ఏర్పాటు చేయాలి. గోల్డ్ కవరింగ్ పరిశ్రమకు ఎంఎస్ఎంఇ నీ జత చేసి మెరుగైన ఉపాధి కల్పించాలి. బందరులో ఉన్న మానవ వనరులు, సహజ వనరుల్ని ప్రపంచానికి పరిచయం చేయాలి.

## పద్మావతి మహిళ వర్సిటీలో ఎంబిఎ,ఎంసిఎ కోర్సులకు 5న స్పాట్ అడ్మిషన్లు

**తిరుపతి,అక్టోబర్ 2ప్రభాత వార్తప్రతి నిధి:** తిరుపతి శ్రీపద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో ఎంబిఎ, ఎంసిఎ, ఎంబిఎ మీడియా మేనేజ్ మెంట్ కోర్సులో ప్రవేశాలకు ఈనెల 5వతేదీ స్పాడ్‌అడ్మిషన్లు చేపడుతున్నట్లు వర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ఆచార్య పి,సువర్ణ లతా దేవి తెలిపారు. 5వతేదీ ఉదయం 10గంటలకు ఎపి ఐసెట్-2024లో అర్హత సాధించిన, ఇప్పటివరకు అడ్మిషన్స్ పొందని విద్యార్థినులు మాత్రమే ఈ స్పాట్ అడ్మిషన్లకు అర్హులన్నారు. అర్హులైన విద్యార్థినులు తమ ఒరిజనల్ సర్టిఫికెట్స్‌తో పద్మావతి మహిళ వర్సిటీ అడ్మిషన్స్ ఆఫీసులో హాజరుకావాలని ఆమె తెలిపారు. పూర్తివివరాలకు "డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఎస్‌పిఎంవివి.ఎసి,ఇన్"వెబ్‌సైట్‌లో చూడవచ్చన్నారు.




# కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని తిరుపతిలో కాంగ్రెస్ వినూత్న నిరసన



**తిరుపతి,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ,ప్రధాని మోదీ నాయకత్వంలో ప్రజలను విభజించి పాలిస్తోందని ఆరోపిస్తూ తిరుపతిజిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కళ్ళకునల్లరిబ్బన్లు కట్టుకుని వినూత్నరీతిలో నిరసన తెలిపారు. గాంధీజయంతి పురస్కరించుకుని బుధవారం ఉదయం తిరుపతి జిల్లాకేంద్రంలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలగురవంబాబు, నగర పార్టీ అధ్యక్షుడు గౌడపేరచిట్టిబాబు ఆధ్వర్యంలో ఏఐసిసి బిసి సెల్‌కోఆర్డినేటర్ కంభంపాటి మురళీకృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సుప్రజా, పిసిసి ఎస్సీవిభాగం మాజీ కన్వీనర్ బోయన నరేంద్రబాబు తదితరులు కలసి గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ జెండాలు చేతపట్టి వినూత్న నిరసన తెలిపారు. దేశంలో బిజెపి అధికారంతో మతోన్మాద ధుశ్చర్యలకు పాల్పడుతోందన్నారు. దేశప్రజల సమస్యల పరిష్కారం కంటే అధికారంలో ఉండటమే ఆ పార్టీ లక్ష్యంగా ముందుగా సాగుతోందని విమర్శించారు. దేశంలో నేడు మహాత్మాగాంధీ కన్నకలల పరిపాలన కనుమరుగైందన్నారు. కుల,ప్రాంతీయ తత్వాలు,మతోన్మాదం చర్యలతో దేశం అతలాకుతలం అవుతోందన్నారు. బిజెపి అంతం కాంగ్రెస్ పంతం రాహుల్‌గాంధీ వెంటనడవాలన్నారు.



## రక్తదానం చేయడం సామాజిక బాధ్యత

### - శ్రీకాకుళం ఎస్పీ కెవి మహేశ్వరరెడ్డి

### - రక్తదానం చేసిన ఎంపి కలిశెట్టి, ఉన్నతాధికారులు

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 2 ప్రభాతవార్త** రక్తదానం చేయడం సామాజిక బాధ్యత అని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి అన్నారు. బుధవారం జాతిపిత మహాత్మగాంధీ జయంతి సందర్భంగా శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని నడుకుదిటిపాలేంలో ఎన్ఇఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్ఇఆర్ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ మరియు శ్రీమహాలక్ష్మి యూత్‌క్లబ్ ఆద్వర్యంలో నిర్వహించిన ఎన్ఇఆర్ మెగా బ్లడ్ డొనెషన్ క్యాంప్‌ను ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తి పది మంది ప్రాణాలు కాపాడే అద్భుత అవకాశం రక్తదానం చేయడం వల్లే లభిస్తుందన్నారు. రక్తదానం వంటి బృహత్తర కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు. రక్తదానం పట్ల ప్రజలకున్న అపోహాలను తొలగించాలని ఆయన సూచించారు. ఎన్నిసార్లు రక్తదానం చేసినా ప్రాణహాని ఉండదని ఆయన తెలిపారు. విద్యార్థులు, యువతీ యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. బ్లడ్ డొనెషన్ క్యాంప్‌ను నిర్వహించిన అభినందించారు.

## గుంటూరు రైల్వే స్టేషన్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతితో పాటు స్వచ్ఛ భారత్

**సచివాలయం. అక్టోబర్ 2. ప్రభాతవార్త.** గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలోని గుంటూరుతో పాటు అన్ని రైల్వే స్టేషన్లలో అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతితో పాటు స్వచ్ఛ భారత్ దివస్‌ను గుంటూరు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) ఎం.రామకృష్ణతో పాటు రైల్వే సిబ్బంది ఘనంగా నిర్వహించారు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మహాత్ముడి చిత్ర పటానికి పూల మాలల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. గుంటూరు రైల్వే స్టేషన్‌లోని సర్క్యులేటింగ్ ఏరియాలో మెగా శ్రమదాన్ కార్యక్రమాలు నిర్వహించి, అధికారులు మరియు సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఆర్ఎం రామకృష్ణ మాట్లాడుతూ స్టేషన్ పరిశుభ్రత, స్టేషన్‌కు అప్రోచ్ రోడ్లను శుభ్రం చేయడం, ట్రాక్‌లను శుభ్రపరచడం మరియు కార్యాలయాలను శుభ్రపరచడం ఈ కార్యక్రమం యొక్క లక్ష్యమన్నారు. ప్రతి రోజు స్వచ్ఛ స్టేషన్, స్వచ్ఛ రైలు, స్వచ్ఛ నీర్ మొదలైన నిర్దిష్ట కార్యాచరణ ఉంటుందన్నారు. పని ప్రదేశం, ఇల్లు పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు రైల్వే స్టేషన్‌లోని కాన్‌కోర్స్‌లో నుక్కడ్ నాటక్ నిర్వహించారు.

వార్త

సమస్యలను చేపట్టేవారి శక్తి సామర్థ్యాలపై వాటి పరిష్కారం ఆధారపడి ఉంటుంది.

-వివేకానంద

# మాటల్లోనే వ్యవ'సాయం'

మాటలు కోటలు దాటుతుంటే చేతలు గడపదాటలేదంటారు. పాలకులు వ్యవసాయం విషయంలో వ్యవహరిస్తున్న తీరు ఇందుకు అద్దం పడుతున్నది. కోట్లాది రూపాయలతో ఎన్నో రాయితీలతోపాటు రైతుల సంక్షేమంకోసం మరెన్నో పథకాలు, కార్యక్రమాలు చేపడుతున్నా రైతుల జీవనవిధానంలో ఆశించిన మార్పు రావడం లేదు. ఎవరెన్ని మాట్లాడినా, ఎంతో చేశామని చెప్పుకున్నా రైతుల పరిస్థితి నానాటికీ దిగజారిపోతున్నది. కారకులు ఎవరైనా,కారణాలు ఏమైనా దేశంలో రైతులు ఎంతో కాలంగా బలైపోతూనే ఉన్నారు. ఈ దుస్థితికి ఎంతోమంది మరెన్నో ప్రభుత్వ విభాగాలతో పాటు ప్రకృతి చేస్తున్న విన్యాసాలు కారణాలవుతున్నాయి. ప్రకృతి ఎందుకోఏమోకానీ పగబట్టి, పంతంపూని, రైతులపై దెబ్బమీద దెబ్బ వేస్తున్నదేమోననిపిస్తున్నది. అయితే అతివృష్టి, లేకుంటే అనావృష్టితో దేశంలోని రైతాంగం అల్లాడిపోతున్నది. కొన్ని రాష్ట్రాలు అతివృష్టితో, వరదల బీభత్సాలతో విలవిల్లాడుతుంటే మరికొన్ని చుక్కనీటికోసం అర్రులు చాస్తున్నాయి. ఒకే రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో అతివృష్టి, కుంభవృష్టిలతో వరుణదేవుడు విరుచుకుపడుతుంటే మరికొన్ని ప్రాంతాలు సాగునీటి సంగతి దేవుడెరుగు తాగునీటికి కటకటలాడుతున్నాయి. ఇటీవల తెలుగు రాష్ట్రాల్లో కురిసిన వర్షాలు సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. ప్రధానంగా ఆంధ్రప్రాంతంలోని బుడమేరు పొంగి ప్రజలపై పడింది. తెలంగాణలో మున్నేరు ఉప్పొంగి పంటలను తుడిచిపెట్టింది. కొన్ని ప్రాంతాల్లో రైతులు తమ పొలాలను గుర్తుపట్టలేనంతగా ఇసుకమేటలు వేసింది. ఆ భూములు సాగుచేయడానికి మరో రెండు,మూడు యేళ్లపట్టే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో రైతులకు కావాల్సింది మాటలు, వాగ్దానాలు కాదు. ఎవరి దయాదాక్షిణ్యాలమీదనో బతకాలని దేశంలోని ఏ రైతు కోరుకోవడం లేదు. కోరుకోడు కూడా.వారికి న్యాయబద్ధంగా రావాల్సింది, కావాల్సింది సకాలంలో అందిస్తే చాలు. ఈ బాధ్యతలు నిర్వహించడంలో పాలకులు విఫలమవుతుండడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఈ వైఫల్యాలే అన్నదాతల ఆత్మహత్యలకు వ్యవసాయరంగం కుదేలుకు కారణమవుతున్నాయి. ఈ విషయాన్ని విస్మరించి ఏదో చేస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసమో పెద్దలు ఆలోచించాలి. రాష్ట్రాలకు సంబంధించినంతవరకు ఆర్థిక వనరులనుబట్టి అంతోఇంతో చేయూతను అందిస్తున్నారు. వరద బాధితులకు చేయూతనిచ్చేందుకు ఎన్నో స్వచ్ఛంద సంస్థలు, ప్రజాస్వామ్యవాదులు పెద్దఎత్తున విరాళాలు అందిస్తున్నారు. కానీ కేంద్రప్రభుత్వం కొన్ని రాష్ట్రాల పట్ల సవతితల్లి ప్రేమ చూపెడుతుందనే విమర్శలకు మంగళవారం కేటాయించిన నిధులు బలం చేకూరుస్తున్నాయి. వర్షాలు, వరదలవల్ల పదివేల మూడువందల ఇరవై కోట్లు నష్టం వాటిల్లినట్లు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి నివేదిస్తే కేవలం నాలుగువందల పదహారు కోట్లు మంజూరు చేసింది. దేశవ్యాప్తంగా చోటుచేసుకున్న ప్రకృతి విపత్తుల నష్టానికి సంబంధించి వివిధ రాష్ట్రాలకు నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి నిధులు విడుదల చేశారు. తెలంగాణలో మూడువందల యాభైఎనిమిది గ్రామాలు మునిగిపోయి రెండు లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇంకెంతోమంది నష్టపోయారని వివరించింది. పంటలు కొట్టుకుపోవడం,సాగుభూముల్లో ఇసుక మేటలు వేయడం, చెరువులు, కాలువలకు గండ్లు పడి భారీగా నష్టం వాటిల్లినట్లు తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి పంపిన నివేదికలో వివరించింది. కానీ కేంద్రం కేటాయించిన నిధులు అంతంత మాత్రంగానే ఉన్నాయి. పొరుగునున్న మహారాష్ట్రకు పద్నాలుగువందల తొంభైరెండు కోట్లు,ఎపికి వెయ్యిముప్పైఆరు కోట్లు, అసొంకు ఏడువందల పదహారు కోట్లు,బీహార్‌కు ఆరువందల యాభైఐదు కోట్లు, గుజరాత్‌కు ఆరువందల కోట్లు, పశ్చిమబెంగాల్‌కు నాలుగువందల అరవైఎనిమిది కోట్లు కేటాయింపులు చేశారు. ఖరీఫ్‌లో జరిగిన నష్టాన్ని పూడ్చుకొని రైతులు తిరిగి రబీకి సమాయత్తం కావాల్సి ఉంటుంది. మళ్లీ పెట్టుబడి అవసరం ఉంటుంది. ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని చెప్పిన కేంద్ర పెద్దలు రెట్టింపు సంగతి అటుంచి వ్యవసాయానికి పెట్టుబడి ఖర్చులు రెండింతలుగా పెరిగిపోయాయి. విత్తే దగ్గరనుంచి విక్రయించే వరకు రైతులకు అన్నీకష్టాలే. ప్రతిస్థాయిలోనూ దళారుల దోపిడీకి గురవుతున్నారు.మొత్తం వ్యవసాయరంగానికి మూలంవిత్తనాలు, ఎరువులు, గిట్టుబాటు ధర అలాగే మొలచిన మొక్కలకు చీడపీడలు ఆశించకుండా కాపాడే క్రిమిసంహారక మందులు, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఈ అంశాలు వ్యవసాయరంగంలో అత్యంత ప్రధానమైనవి. నకిలీ,నాసిరకం విత్తనాలు దేశమంతా సరఫరా అవుతున్నాయి.గతయేడాది ఈ నకిలీ విత్తనాల విషయంలో ఒక లేఖకు స్పందించి తెలంగాణ హైకోర్టు ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. వాస్తవానికి నకిలీ, నాసిరకం విత్తనాల సమస్యలు రానురాను తీవ్రరూపం దాలుస్తున్నాయి.తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి,మొత్తం పెట్టుబడి, శ్రమంతా చేసిన తర్వాత కోతకు వచ్చే సమయంలో అవి నాసిరకమో, నకిలీవనో తేలితే రైతులు కుప్పకూలిపోతున్నారు.దేశవ్యాప్తంగావేలాది మంది నేలతల్లిని నమ్ముకున్న హాలికులే అదే భూమిలో అర్థాంతరంగా కలిసిపోతున్నారు.ఇదేదో ఇప్పుడు ఈప్రభుత్వాలు వచ్చిన తర్వాత మొదలుకాలేదు. గత రెండు, మూడు దశాబ్దాలుగా జరుగుతూనే వస్తున్నది. రానురాను పెరిగిపోతున్నది. ఇలాంటి సమస్యలన్నీ వ్యవసాయరంగాన్ని కోలుకోకుండా చేస్తున్నది. దీంతో సాగు చేస్తేనే నష్టం వస్తుందనే ఆలోచనతో కొందరు రైతులు వ్యవసాయానికే మంగళం పాడుతున్నారు. ఇది విస్తరిస్తే ఏమవుతుందో పాలకపెద్దలు ఒక్కసారి ఆలోచించాలి.

# వన్యప్రాణుల సంరక్షణతోనే విపత్తుల కట్టడి!

**అంతరించే ప్రమాదంలో ఉన్న జంతువుల ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటను అరికట్టడం, పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయాలు వెతకడం, జాతీయ ఉద్యానవనాల ఏర్పాటు, అభయారణ్యాల నిర్వహణ, ఫారెస్ట్ రిజర్వుల అజమాయిషీ, అటవీ చట్టాలను కఠినంగాఅమలు చేయడం, అక్రమ అడవుల నరికివేతను అడ్డుకోవడం, అడవుల్లో మానవ రవాణా వ్యవస్థలను చేపట్టక పోవడం, విపత్తులో ఉన్న జీవజాతుల పునరుత్పత్తికి చర్యలు తీసుకోవడం, అడవుల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడం లాంటి చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణకు బీజాలు పడతాయి.వనానికి అందాన్నిచ్చే దట్టమైన వృక్షాలు, అనేక రకాల జంతుజాతులు సకల మానవాళికి జీవవైవిధ్యం కల్పిస్తూ అపూర్వ సేవలు అందిస్తున్నాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వమహమ్మారులు విజృంభిస్తాయని మనం ఎదుర్కొంటున్న చేదు అనుభవాలు తెలుపుతున్నాయి.**

డా.బుర్ర మధుసూదన్ రెడ్డి

మనిషికి ఊపిరితిత్తులు ఎంత ముఖ్యమో భూగోళ పర్యావరణానికి అటవీ సంపద అంతే ప్రధానం. అటవీ సంపదలో దట్టమైన హరిత సంపదలు, అందులో అంతర్భాగమైన జీవజాతులు లేదా వన్యప్రాణులు వస్తాయి. అడవుల్లో ఉండే జంతు వృక్షజాలం మానవాళికి వెలకట్టలేని మేలును చేస్తున్నది. మానవ ప్రమేయం లేకుండా స్వతంత్రంగా అడవులలో జీవించే వృక్షజంతుజాలాన్ని వన్యప్రాణులుగా పిలుస్తారు.వన్యప్రాణుల్లో భారీ ఏనుగులు, జిరాఫీలు, రైనోలతో మొదలు పక్షులు, క్రిమికీటకాలు, సూక్ష్మ జీవులు వస్తాయి. 1952లో ఏర్పాటు చేసిన భారత 'జాతీయ వన్యప్రాణుల మండలి' చొరవతో వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972తీసుకువచ్చి దేశవ్యాప్తంగా వన్యప్రాణి సంరక్షణ కార్యక్రమాలు ఉద్యమంలా సాగుతున్నాయి. దేశవ్యాప్తంగా వన్యప్రాణులను అటవీ సంపదగా కాపాడుకుంటూ, జీవ వైవిధ్యాన్ని పదిలపరుచుకోవాలనే అవగాహన సమాజంలో కల్పించడానికి ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంద కార్యకర్తలు కృషిచేయాల్సిన సమయం ఆసన్నమైంది.వన్యప్రాణులను ఆహారంగానే కాకుండా జంతు అవయవాలు, కలప అక్రమ వ్యాపారం కోసం చట్టాలను ఉల్లంఘించి వేటాడం జరుగుతున్న మాట కఠిన వాస్తవం. వన్యప్రాణి ప్రాముఖ్యతను ప్రజలకు వివరించే సదుద్దేశంతో ప్రతి యేటా భారత ప్రభుత్వం అక్టోబరు రెండు నుండి ఎనిమిదో తేదీ వరకు 'ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాల'ను ప్రతిష్టాత్మకంగా చేబదుతున్నది. అడవుల నరికివేతను కట్టడి చేస్తూ, జాతీయ ఉద్యానవనాలు, జీవావరణ నిల్వలు, వన్యప్రాణి అభయారణ్యాలు ఏర్పాటు చేయడం ద్వారా జీవ వైవిధ్యం కాపాడబడి, పర్యావరణ పరిరక్షణకు ఊతం ఇస్తుందన్న అవగాహన కలిగి ఉండాలి. 68వ ప్రపంచ వన్యప్రాణి వారోత్సవాలు -2024 థీమ్‌గా ' ప్రజలను భూగోళంతో కలపడం, డిజిటల్ విలక్షణత, వన్యప్రాణుల పరిరక్షణ' అనబడే అంశం తీసుకోబడింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతియేటా 5,500 రకాలైన జీవజాతులను స్వార్థ ప్రయోజనాల కోసం అక్రమంగా విక్రయిస్తున్నారని తేలింది. వన్యప్రాణుల పరిరక్షణతోనే జీవ వైవిధ్యం నెలకొంటూ కాలుష్యం తగ్గించబడి, పర్యావరణ సమతుల్యత సాధ్యపడుతుంది. వన్యప్రాణి వారోత్సవాల్లో భాగంగా అటవీశాఖ నేతృత్వంలో సదస్సులు,సమావేశాలు, కార్యశాలలు, పలు రకాలైన పోటీలు, గోడ పత్రికల విడుదల, వీధి నాటికలు, జంతు, పక్షుల ప్రదర్శనశాల సందర్శనలు, వనసందర్శనలు, వనమహోత్సవాలు, వన్యప్రాణి పుస్తక పఠనం, వన్యప్రాణుల వీడియోలు చూపించడం, స్వచ్ఛభారత్, పర్యావరణ వేత్తలతో ముఖాముఖి లాంటి వేదికల ద్వారా ప్రజలకే కాకుండా విద్యార్థిలోకానికి వన్యప్రాణుల పరిరక్షణ అవసరాన్ని వివరిస్తారు. ఈ వారోత్సవాలలో వన్యప్రాణి పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు, చట్టాల అమలులో పటిష్టత, అవసరమైన నూతన చట్టాల రూపకల్పన, జీవ సంరక్షణ అవసరం.అభయారణ్యాల ఏర్పాటు, జాతీయ ఉద్యానవనాల స్థాపన, అడవుల నరికివేతను వ్యతిరేకించడం వంటి అంశాలలో లోతైన చర్చలు జరుగుతుంది. భారత అడవుల్లో 91,797 రకాలైన జంతుజాతులు, 46,340 రకాల వృక్షజాతులు ఉన్నాయి. వీటికి తోడుగా 2,634 రకాల చేపల జలజాతుల సంపద మనదేశంలో ఉన్నది. ప్రపంచంలోని జీవజాతుల్లో 80శాతం వరకు జీవ వైవిధ్యం కలిగిన జంతు సంపద మన దేశంలోనే ఉంది. వీటిలో క్షీరదాలు, పక్షులు, సరిసృపాలు, ఉభయచరాలు లాంటి జీవుల అపార సంపద మన అడవులకు, మానవాళికి ఎనలేని సేవలందిస్తున్నాయి. ఉత్తరాన హిమాలయాల నుండి దక్షిణాన కేరళ అడవుల వరకు అపార జీవ వైవిధ్యంతో అటవీ గొర్రెలు, మేకలు, పులులు, చిరుతలు, అడవి




దున్నలు, గేదెలు, అటవీ పిల్లులు, జింకలు, లంగూర్స్, కోతులు, గాడిదలు, ముళ్లపందులు, దుప్పులు ఇలా రకరకాల జంతువులు వైవిధ్యభరిత 2000 రకాల పక్షులు, అపార క్రిమికీటకాలు లాంటి అసంఖ్యాక జంతుజాలం మన అడవుల సౌందర్యాన్ని ఇనుమడింపచేస్తున్నాయి. జాతీయ జంతువుగా పులి, జాతీయ పక్షిగా నెమలి గుర్తించబడినవి. మనదేశంలో అనేక అభయారణ్యాలు, జాతీయ ఉద్యానవనాలు, జంతు నిల్వల అడవులు ఉన్నాయి. టైగర్ ప్రాజెక్టు పథకంలో భాగంగా 21 టైగర్ రిజర్వులు నిర్వహించబడుతున్నాయి. అతిపెద్ద జీవ వైవిధ్యం కలిగిన 12 దేశాలలో భారత్ ఒకటిగా పేరు తెచ్చుకుంది. మనదేశంలోని ఈస్టర్న్ హిమాలయాలు వెస్టర్న్ ఘాట్స్ అంతర్భాగంలో ప్రపంచపు 20శాతం జంతుజాలం ఉంది. ఇండియాలో 3.64 శాతం భారత భూభాగంలో 1.2లక్షల చదరపు కిలోమీటర్ల పరిధితో 553 అభయారణ్యాలు ఉన్నాయి. స్వార్థపూరిత మానవుడు వన్యప్రాణుల అక్రమ వ్యాపారం పేరుతో పలురకాలైన క్షీరదాలు, సరీసృపాలు, పక్షులు, చేపలను వేటాడుతూ జీవ వైవిధ్యానికి ఎనలేని నష్టాన్ని కలిగిస్తున్నాడు. జీవ సమతుల్యతకు, పర్యావరణ పరిరక్షణకు, ఆహార చక్ర గమనానికి, జీవ వైవిధ్య పరిపుష్టికి, వృక్షరాజ్య విస్తరణకు, పర్యావరణ శుద్ధికి, వన్యజంతువు సంతాన స్థిరాభివృద్ధికి, పలు రకాలైన కాలుష్యాల కట్టడికి, వృక్షజంతుజాలల వైవిధ్యానికి కాపాడటానికి, పర్యాటకరంగ అభివృద్ధికి, క్రీడలు (ఫిషింగ్,వేట) పరిశోధ నలు మొదలగు అంశాలకు వన్యప్రాణుల సంరక్షణ అత్యంత అవసరమని గమనించాలి. వన్యప్రాణుల పరిరక్షణతో పలు అటవీ ఉత్పత్తులైన ఔషధాలు,తేనె, పట్టు,వెంట్రుకలు, ఈకలు, తోలు, చర్మాలు, దంతాలు వంటివి లభిస్తాయి. అడవుల నుంచి వంటచెరుకు, కలప,పండ్లు,కాయలు, పువ్వులు జిగురు లాంటి ఉత్పత్తులు కూడా ప్రత్యేకంగా లభిస్తాయి. మన సంస్కృతిలో భాగంగా ఏనుగు శిరస్సుగల గణపతి వెంట ఎలుక, దుర్గమాత వెంట పులి, సర్వసతి దేవి వెంట నెమలి, శ్రీరాముని వెంట వానరులు, ధైర్యసాహసాలకు ప్రతీకగా సింహం, శివుని మెడలో పాము వంటి జంతువుల సాహచర్యంతో వన్యప్రాణి ప్రాముఖ్యతను ఆధ్యాత్మికపాఠంగా బోధిస్తున్నాయి. వన్యప్రాణులతో మానవాళికి ప్రాణభయం, వాహనాల ధ్వంసం, సాధుజంతులపై దాడి, పంటచేను విధ్వంసం, క్రిమికీటకాలతో పంట తెగుళ్ల వంటి నష్టాలు కూడా వన్యప్రాణి పరిరక్షణకు సవాళ్లుగాఉన్నాయి. అడవుల నరికివేత, పోడు వ్యవసాయం, ప్రకృతి వైపరీత్యాలు, పారిశ్రామికీకరణ, డ్యాముల నిర్మాణం, రోడ్లువేయడం, రైలు మార్గాలు, జలాశయాల రూపకల్పన, అక్రమ సంపాదన జంతువేట, అటవీ సంపద దుర్వినియోగం, పర్యావరణ కాలుష్యం, భూతాపం, ఓజోన్‌పొర పలుచబడటం లాంటి కారణాలతో అటవీ జంతుజలానికి ప్రమాదం పొంచి ఉన్నది. సాధారణ జాతులు, విపత్తులో ఉన్న జాతులు, హానికర స్థితిలో ఉన్నజాతులు, అరుదైన జాతులు, అంతరించిపోయిన జాతులు వంటి పలు రకాలైన వన్యప్రాణులు ప్రమాద హెచ్చరికలు చేస్తున్నాయి. అంతరించిపోయిన వర్గంలో తెలుపు హెరోన్, స్యాండ్‌పైపర్, సైబేరియన్ క్రేన్, తెలుపు వల్చర్, సాఫిష్, రెడ్ టర్టిల్, రాక్‌ర్యాట్, పాండిచ్చెరిషార్క్, రీనోసీసరోస్, చేపలు తినే మొసళ్లు మొదలగు పలు జీవ జాతులు ఉన్నాయి. అంతరించే ప్రమాదంలో ఉన్న జంతువుల ఆవాసాలను కాపాడడం, అక్రమ వేటను అరికట్టడం, పోడు వ్యవసాయానికి ప్రత్యామ్నాయాలు వెతకడం,జాతీయ ఉద్యానవనాల ఏర్పాటు, అభయారణ్యాల నిర్వహణ,ఫారెస్ట్ రిజర్వుల అజమాయిషీ, అటవీ చట్టాలను కఠినంగాఅమలు చేయడం, అక్రమ అడవుల నరికివేతను అడ్డుకోవడం,అడవుల్లో మానవ రవాణా వ్యవస్థలను చేపట్టక పోవడం, విపత్తులో ఉన్న జీవజాతుల పునరుత్పత్తికి చర్యలు తీసుకోవడం, అడవుల్లో పెద్దఎత్తున మొక్కలు నాటడం లాంటి చర్యలు చేపట్టడం ద్వారా వన్యప్రాణుల సంరక్షణకు బీజాలు పడతాయి.వనానికి అందాన్నిచ్చే దట్టమైన వృక్షాలు, అనేక రకాల జంతుజాతులు సకల మానవాళికి జీవవైవిధ్యం కల్పిస్తూ అపూర్వ సేవలు అందిస్తున్నాయి. జీవవైవిధ్యానికి విఘాతం కలిగితే కరోనా లాంటి విశ్వమహమ్మారులు విజృంభిస్తాయని మనం ఎదుర్కొంటున్న చేదు అనుభవాలు తెలుపుతున్నాయి. భూమిని నివాసయోగ్యం గ్రహంగా కాపాడుకున్నప్పుడే భవిష్యత్ తరాలు పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకర వాతావరణంలో నివసించ చగలుగుతారు. జీవకోటి సమతుల్యత, జీవ వైవిధ్యసాధనకు వన్యప్రాణులను కాపాడుకోవడం అందరి బాధ్యత అని గుర్తించాలి. ●

విధి అంటూ ఎవరూ సృష్టించలేదు. మనకు మనమే సృష్టించుకున్నాం. మన మాట, ఆలోచన, ప్రవర్తన వల్ల మన జీవితానికి మనమే బాధ్యులం.



డబ్ల్యు ఎమర్సన్

వ్యక్తులను బట్టి సమాజం తీరు ఉంటుంది. ముందు వ్యక్తి మంచి ఆలోచనలకు, మంచి అలవాట్లకు మారాలి. అప్పుడే సమాజం బాగుంటుంది.



లాలోవ్

# దిసనాయకే శ్రీలంకకు తురుపు ముక్క కానున్నారా?

డా. చిట్యాల రవీందర్

శ్రీలంకలో ఈ మధ్యకాలంలో చారిత్రాత్మక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దేశం ఆర్థికసంక్షోభంలో చిక్కుకుపోయిన సమయంలో చారిత్రాత్మక నాయకత్వంలో భారీ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఆ సంక్షోభంలో గందరగోళం నుంచి దేశాన్ని బయటకు తీసుకురావడానికి అనుర కుమార దిసనాయకే నాయకత్వం కీలకంగామారింది. ఇటీవలే ఆయన శ్రీలంక అధ్యక్షుడిగా ప్రమాణం చేయడం, రాజపక్స కుటుంబపాలన తర్వాత ప్రజల్లో ఒక కొత్త ఆశను నింపింది.కొత్త నాయకుడి వలసతో ఆర్థికస్థిరత్వం, అంతర్జాతీయ సంబంధాల పునరుద్ధరణ పట్ల ప్రజలు ఎదురుచూస్తున్నారు. దిసనాయకే నాయకత్వాన్ని అంచనా వేస్తే ఆయన అభ్యుదయవాద దృక్పథం, కట్టుదిట్టమైన ఆర్థిక విధానాలు, ప్రజాస్వామ్య విలువలను సౌందర్యంగా సమతుల్యం చేసుకోవడంవల్ల శ్రీలంక రాజకీయాల్లో గణనీయ మార్పులు వచ్చాయి. అధ్యక్షుడిగా ప్రమాణం చేసిన తర్వాత, దిసనాయకే ముందు ఉంచిన సవాళ్లను ఎదుర్కోవడంలో దిశా నిర్దేశం చూపిస్తున్నారు. దేశం చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక సంక్షోభం, అంతర్గత రాజకీయ ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న సమయంలో, దిసనాయకే అధికారంలోకి రావడం గొప్ప సమయస్ఫూర్తిగా భావించవచ్చు. ప్రజలకు ఉన్న మొదటి ఆశ ఆర్థికంగా దేశాన్ని స్థిరపరిచి, ప్రజల నమ్మకాన్ని పొందడం. అధికారంలోకి వచ్చినవెంటనే ఐఎమ్ఎఫ్ సహకారం తీసుకునేందుకుఆయన ప్రాధాన్యం ఇచ్చారు. అంతర్జాతీయంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు చైనాతోపాటు ఇతర అగ్రరాజ్యాలతో సాన్నిహిత్యాన్ని పెంచే దిశగా చర్యలు ప్రారంభించారు. దేశంలో టూరిజం, ఎగుమతుల రంగాలను వృద్ధి చేసేందుకు ప్రత్యేక పథకాలు ప్రకటించారు.మౌలికవసతుల పునర్నిర్మాణం దృష్టిలో ఉంచుకొని,దిసనాయకే రవాణావ్యవస్థ, విద్యుత్ రంగంలో భారీమార్పులకు నాంది పలికారు. పటిష్టమైన రవాణా వ్యవస్థతోపాటు విద్యుత్, నీటి సరఫరాలను సమతుల్యం చేసే విధానాలను ప్రోత్సహించారు. శుద్ధి వ్యవస్థలను సవరించడం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని మరింత దృఢంగా చేయడం ద్వారా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దిసనాయకే సారథ్యం చేపట్టిన వెంటనే అతని విధానం ప్రధానంగా చైనా, భారత్ వంటి ప్రధాన దేశాలతో సంబంధాలను మెరుగుపరచడంపై దృష్టి పెట్టింది. శ్రీలంక భౌగోళిక స్థితిని దృష్టిలో ఉంచుకొని, వ్యూహాత్మక భాగస్వామ్యాలను సాధించడంలో ఆయన సఫలీకృతులయ్యారు. దానికితోడు విదేశీ పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. దిసనాయకే తన విదేశీ విధానంలో భారత్‌కు కీలక స్థానం ఇచ్చారు. భారత్‌తో వాణిజ్యసంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నారు.చైనా సరసన భారత్‌తో మంచి సాన్నిహిత్యం కలిగి, బలమైన వ్యూహాన్ని అనుసరించడంలో ఆయన చొరవ చూపించాలనుకుంటున్నారు. భారత్, శ్రీలంక మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాలు, సాంకేతిక సహకారంవంటి అంశాలు ఈవ్యూహంలో ప్రధానమైనవి.చైనాతో సంబంధాలను సమతుల్యం చేస్తూ నాయకే పెట్టుబడులను ఆకర్షించడంలో లక్ష్యంగాపెట్టుకున్నారు. చైనా సహకారంతో మౌలిక వసతుల అభివృద్ధి కోసం వివిధ ప్రాజెక్టులు శ్రీలంకలో చేపట్టబడ్డాయి.అయితే ఈ సహకారం వలన శ్రీలంక విదేశీ రుణభారం పెరగకుండా చూసేందుకు ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టబోతున్నారు. దిసనాయకే ప్రజాస్వామ్య విలువలను సుస్థిరం చేసేందుకు తన ప్రభుత్వంలో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని కట్టుదిట్టం చేశారు. ●

## ప్రజావాక్కు



### చర్యలు చేపట్టాలి

ప్రపంచంలోనే హుండీ వలన అత్యంత ఎక్కువ ఆదాయంవచ్చే దేవుడుగా శ్రీ వెంకటేశ్వర స్వామిని చెబుతారు. శ్రీవెంకటేశ్వర స్వామికి భక్తులు ధన కనక వాస్తు వాహనాల ముడుపులతోపాటు తలనీలాలు కూడా సమర్పిస్తారు. గుండు గీయించుకుంటారు. అత్యంత దీక్షతో స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి స్వామివారిని దర్శించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికి తెలిసేలా సొంత ధనాన్ని ఎక్కువ మొత్తంలో స్వామివారికి ముడుపుల రూపంలో సమర్పించాలి. ఇకపై స్వామి వారి సన్నిధానంలో ఎలాంటి కల్తీలేని లడ్డు ప్రసాదాన్ని ఎలాంటి అసౌకర్యాలు లేని స్వామివారి దర్శన భాగ్యాన్ని కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలి.

-వీరగంట భాస్కర్‌రావు, బొబ్బిలి

### చిత్ర జగతిలో చీడ పురుగులు

ఎంతో ఘనమైన చరిత్ర ఉన్న తెలుగు చిత్ర పరిశ్రమలో నేడు కొన్ని చీడ పురుగులు వస్తున్నాయి. కొన్ని నెలల కిందట డ్రగ్స్ కేసులో కొందరు సినీ నటీనటులు అరెస్టు అయ్యి పరిశ్రమ పరువు అడ్డంగా తీశారు. ఇటీవల రేప్ కేసులో ఒకడ్యాన్స్ మాస్టర్ అరెస్టుఅయి సంచలనం రేపారు.అలాగే అవకాశాల కోసం మహిళలు దర్శకుల హీరోల అనుకూలతను పొందవలసిందే అని ఇటీవల కొందరు జూనియర్ అర్టిస్టులు వాపోవడంచూశాం. ఇవ్వని తెలుగు చిత్ర పరిశ్రమలో చీడ పురుగులుగా తయారై సినిమా పరిశ్రమ ఇమేజ్‌ని దెబ్బతీస్తున్నాయి. కావునా ఇకనైనా ఇలాంటివి పునరావృతం కాకుండా సినీరంగ పెద్దలు చూడాలి. వారిపై గట్టి చర్యలు తీసుకోవాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### ఆధ్యాత్మికతను బోధించాలి

ప్రతి పాఠశాల, కళాశాల స్థాయిలో ప్రతీరోజు కొంత సమయాన్ని ఆధ్యాత్మిక బోధనలకు కేటాయించాలి. తద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమాజంపై జాతి, దయ బాధ్యత పెరుగుతుంది. ఆధ్యాత్మిక బోధనలువలన నేరప్రవృత్తి తగ్గుతుంది.విద్యాలయాల్లో నిర్బంధ ఆధ్యాత్మిక విద్య బోధించేలా చర్యలు తీసుకోవాలి. ఆధ్యాత్మికతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

-ఎస్. రామారావు, శ్రీకాకుళంజిల్లా

### సంక్షేమ పథకాల క్యాలెండరు ప్రకటించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తన ఎన్నికల వాగ్దానాలను వాస్తవంలోకి తీసుకురావడంలో జరుగుతున్న కార్యాచరణ ప్రక్రియలో జాప్యంకారణంగా సంక్షేమ పథకాలు అందుకోవాలనుకొనే సామాన్యులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో రాష్ట్రంలో వివిధ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఆరు సంక్షేమ కార్యక్రమాలను 'సూపర్ సిక్స్' పేరుతో రూపొందించి ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేసి అఖండ విజయం సాధించడం ద్వారా పాలనా పగ్గాలు చేపట్టింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినప్పటికీ ప్రజలకి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో స్పష్టమైన విధి విధానాలు లేక పేదలకు సంక్షేమ ఫలాలు చేరడంలో కాలయాపన జరుగుతోంది. ఒక్క సామాజిక భద్రత పింఛన్ల పెంపు హామీ మాత్రమే అమలుకు నోచుకొని విజయవంతంగా కొనసాగుతోంది.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### ఎ.ఐదే భవిష్యత్తు

రానున్న రోజుల్లో ఎ.ఐదే భవిష్యత్తు అని ఇటీవల పలు అంతర్జాతీయ నివేదికలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎ.ఐతో అభివృద్ధి చెందిన,చెందుతున్న దేశాల్లో ఉత్పాదకత పెరుగుతుందని ఈ నివేదికలు వెల్లడిస్తున్నాయి. అదే సమయంలో దీనివల్ల ప్రపంచవ్యాప్తంగా భారీ సంఖ్యలో ఉద్యోగాలకు కోత పడనుంది. మన పాలకులు తదనుగుణంగా తగిన కార్యాచరణతో యువ భారత్‌ను ఈ రంగంలో ప్రపంచంలో అగ్రభాగాన నిలబెడతారని ఆశిద్దాం.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

### మహిళలకు రక్షణ కల్పించాలి

పనిచేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించాలి. స్కూల్స్, కాలేజీలు, ఆఫీసులలో పనిచేసే ప్రతి చోట ఉద్యోగినులకు భద్రత కల్పించాల్సిన అవసరం ఉంది. పనిచేసే ప్రదేశాల్లో మహిళలకు రక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలి. మహిళలపై దాడులకు పాల్పడితే విధించే కఠినమైన శిక్షలను విస్తృతంగా ప్రచారం చేయాలి. పోలీసు శాఖ కాలేజీల్లో, స్కూళ్లల్లో, మహిళలు పనిచేసే ప్రదేశాలల్లో మహిళలకు రక్షణకు యాజమాన్యాలు తీసుకోవాల్సిన చర్యల గురించి విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ఆచరణలో చూపించాలి.

-తోట యోగేందర్, నల్గొండ జిల్లా

# ప్రణాళికను పక్కన పెట్టిన కూటమి ప్రభుత్వం!

బొల్లిముంత సాంబశివరావు

రెండువేల ఇరవైనాలుగులో జరిగిన సాధారణ ఎన్నికల సందర్భంగా టిడిపి, జనసేన పార్టీలు సూపర్ సిక్స్ పేరుతో విడుదల చేసిన ప్రణాళికలో అనేక హామీలు ఇచ్చాయి. వాటన్నిటినీ అధికారంలోకి రాగానే అమలు చేస్తామని చెప్పాయి. ప్రజలు ఆ పార్టీలు చేసిన హామీలు నమ్మారు. మూడు పార్టీల కూటమి విజయం సాధించి చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రభుత్వం ఏర్పడింది. తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేస్తానని ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. ప్రపంచ బ్యాంకు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన 'మోడల్' చట్టానికి అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వాలు, ఆయా రాష్ట్రాల్లో భూముల సర్వే చేపట్టి డిజిటలీకరణ చేస్తున్నాయి. దీనిద్వారా బహుళజాతి సంస్థలకు అవసరమైన భూములను వెంటనే కనుక్కొని, వాటిని సేకరించి వాటికి కట్టబెట్టటం, చిన్న, సన్నకారు రైతుల వద్ద మిగిలి ఉన్న కొద్ది భూములను కూడా అనేక అక్రమ మార్గాలలో సంపన్న వర్గాలకు దోచి పెట్టటం భూ సర్వే డిజిటలీకరణ లక్ష్యం. జగన్ ప్రభుత్వం ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని తెచ్చినప్పుడు దాన్ని టిడిపిపార్టీ బలపర్చింది.ఎన్నికలు ప్రకటించిన తర్వాత చట్టం చేసిన కేంద్ర ప్రభుత్వం ఊసెత్తకుండా జగన్ ప్రభుత్వంపై విమర్శలు చేసింది. రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత చట్టాన్ని రద్దు చేసినట్లు ప్రచారం చేసుకుంటూనే, జగన్ ప్రభుత్వం చేయగా మిగిలిన గ్రామాల భూముల సర్వే చేస్తామని చెప్పటం ద్వారా మరో రూపంలో మోడీ ప్రభుత్వ చట్టాన్ని అమలు జరపటమే అవుతుంది. మరో ఎన్నికల వాగ్దానం రైతుల వ్యవసాయ మోటార్లకు కరెంట్ మీటర్లు పెట్టటం గురించి, వ్యవసాయ మోటార్లకు కరెంట్ మీటర్లు బిగించమని ప్రధాని రాష్ట్రాలకు తెలియ చేశాడు. మీటర్లు పెట్టటం అంటే ఉచిత కరెంట్‌కు తిలోదకాలు ఇవ్వటానికే. జగన్ ప్రభుత్వం మీటర్లు బిగించటానికి అంగీకరించి అమలు చేయటం ప్రారంభించింది. తాము అధికారంలోకి వస్తే మోటార్లకు మీటర్లు బిగించటాన్ని రద్దు చేస్తామని టిడిపి, జనసేన పార్టీలు చెప్పాయి. అధికారం చేపట్టిన తర్వాత మీటర్లు పెట్టము అనే ప్రస్తావనే తేవటం లేదు. జగన్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో ముందస్తు పంట పెట్టుబడి కింద ఏటా 13,500 వేలు రైతులకు ఇచ్చింది. తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిసంవత్సరం 20 వేలు ఇస్తామని టిడిపి,జనసేన మ్యానిఫెస్టో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తైనా ఇంతవరకు రైతులకు ముందస్తు పెట్టుబడి అందలేదు. ఇస్తుందా లేదా అన్నది కూడా తెలియటం లేదు. సేద్య అవసరాలకు చిన్న, పేద రైతులు వడ్డీకి అప్పులు చేయాల్సివచ్చింది. పంటల బీమాకు రైతులు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తం తామేచెల్లిస్తామని చంద్రబాబు,పవన్ కల్యాణ్ రైతులకు హామీ ఇచ్చారు. ఖరీఫ్ పంటలకు ముందుగానే ప్రీమియం చెల్లించాల్సిఉన్నా, ఇంతవరకు చంద్రబాబు ప్రభుత్వం చెల్లించక పోవటం వలన నేటి వర్షాలకు, వరదలకు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించటానికి బీమా కంపెనీలు నిరాకరించాయి. ఫలితంగా రైతులు బీమా పరిహారం కోల్పోయారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని రీయింబర్స్‌మెంట్ చేస్తామని, పవర్ లూమ్‌కు 500యూనిట్లు, హ్యాండ్‌లూమ్‌కి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామన్న వాగ్దానంఅమలు కాలేదు. మగ్గంగల చేనేత వృత్తి కుటుంబానికి ప్రతి ఏడు ఇచ్చే 24 వేలు ఇప్పటికీ ఇవ్వలేదు.పేదరికంలో ఈ చేనేత కుటుంబాలుఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రభుత్వ సహాయం అందివుంటే కొంత ఊరటలభించేది. 59సంవత్సరాల మధ్య ఉన్న మహిళలకు 15వేలు ఇస్తామన్న పథకానికి ఇంతవరకు లబ్ధిదారుల ఎంపికేజరగలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గురించి మాట్లాడటంలేదు. ప్రతి ఇంటికి ఏడాదికి మూడు సిలిండర్ల పథకం ఎప్పుడు అమలు జరుగుతుందో తెలియదు. బిసి,ఎస్టీ,ఎస్సీలకు 50ఏళ్లకే 4వేల పెన్షన్ అని చెప్పినా,అందుకు దరఖాస్తుల సేకరణే మొదలుకాలేదు. గీత వృత్తిదారులకుమద్యం షాపుల్లో 10శాతం కేటాయింపులు చేస్తామని చెప్పి, ప్రభుత్వ నిర్వహణ నుంచి మద్యం అమ్మకాలు తొలగించి ప్రైవేట్‌పరం చేయటంవలన గీత కార్మికులకు 10 శాతం కేటాయింపులు ప్రశ్నార్థకమే.పిల్లల చదువు కోసం అమ్మ ఒడిపథకం కింద ఇచ్చేడబ్బులు స్కూల్స్ తెరిచి మూడునెలలు గడిచినా ఇవ్వలేదు. అమ్మఒడి పథకం డబ్బులు రాకపోవటంతో పిల్లల చదువులకు ఆర్థికంగాఇబ్బందులు పడుతున్నారు.స్కూల్స్, కాలేజీల్లో పేద విద్యార్థులకు 25 శాతం కేటాయింపులను ప్రభుత్వం రద్దుచేసి కార్పొరేట్ స్కూల్స్, కాలేజీలకు లబ్ధిచేకూర్చింది. వైద్యవిద్యను ప్రైవేట్ పరంచేసి పేద విద్యార్థులను వైద్యవిద్యకు దూరం చేస్తున్నది. మత్స్యకారులకు వేట విరామసమయంలో జగన్‌ప్రభుత్వం 10వేలు ఇస్తే, మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 20వేలు ఇస్తామని టిడిపి,జనసేన పార్టీలు ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నాయి. వేట విరామసమయం అయిపోయి మూడునెలలు గడిచినా,కూటమి ప్రభుత్వం వారికి డబ్బులు విడుదలచేయలేదు.విరామ సహాయం అందక పేద మత్స్యకార కుటుంబాలు ఆర్థికఇబ్బందులపాలయ్యారు. ఇళ్లపట్టాలు పొందిన వారందరికీ కూటమి ప్రభుత్వం పక్కాఇళ్లు కట్టిస్తానని చెప్పి,అమరావతిలో జగన్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాలన్నీ రద్దుచేయటం పేదలకు ఇళ్లనిర్మాణం ఎడల చంద్రబాబు వైఖరిని తెలియ చేస్తున్నది. ఇంకా చేసిన అనేక వాగ్దానాలుకూడా అమలుకు నోచుకోలేదు.ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేయటం, గెలిచిన తర్వాత వాటిని అమలు జరపకుండా పక్కదారిపట్టించటం చంద్రబాబు అనుసరించేవిధానం. తాజాగా జరిగిన ఎన్నికల్లో అదే విధానం అనుసరించాడు. రాష్ట్రం అప్పుల్లో ఉందని, నిధుల కొరత ఉందని తెలిసికూడా అలవికాని వాగ్దానాలు చేశాడు. వాగ్దానాల అమలుకుకేంద్రం సహాయం చేస్తుందని, సంపద సృష్టిస్తానని ప్రగల్భాలు పలికాడు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత పథకాలు అమలు జరపడానికి ఖజానాలో డబ్బులు లేవని చెప్పి,పథకాలకు తిలోదకాలు ఇస్తున్నట్లు పరోక్షంగాచెప్పటం జరిగింది. గ్రామీణ పేదలకు ఉపాధికల్పించే భూ పంపిణీ, పట్టణ పేదలకు ఉపాధి,చదువుకున్న యువతకు ఉద్యోగాలు, చేతివృత్తిదారులకు చేయూత లభిస్తే ఏ పథకాల అవసరం ప్రజలకు ఉండదు. పాలకప్రభుత్వాలు అలాంటి విధానాలు అమలు జరపకుండా సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసంచేస్తూ, అధికారాన్ని కాపాడుకుంటున్నాయి. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# విచారణకు హాజరైన మాజీమంత్రి జోగి రమేష్

**మంగళగిరి,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** చంద్రబాబు నాయుడు ఇంటి మీద దాడి కేసులో మంగళగిరి పట్టణ పోలీస్టేషన్‌లో విచారణకు జోగి రమేష్ మూడోసారి హాజరయ్యారు .నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 2గంటల పాటు జోగి రమేష్‌ను విచారించారు. 2గంటల్లో జోగి రమేష్‌కు పోలీసులు 27 ప్రశ్నలు అడిగినట్లు తెలిపారు. అయితే మాజీ మంత్రి జోగి రమేష్ పోలీసుల విచారణకు ఏమాత్రం సహకరించని పోలీసులు అంటున్నారు. రమేష్ చెప్పిన సమాధానానికి వాళ్ళ అనుచరులు చెప్పిన సమాచారానికి పొంతనలేదని నార్త్ సబ్ డిఎస్పీ మురళీకృష్ణ మీడియాకు వివరించారు. ఇప్పటివరకు ఈ కేసులో 8మంది మొబైల్స్,5గురివి పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రమేష్ మరొకసారి విచారణకు హాజరు కావాల్సి ఉంటుందని నార్త్ సబ్ డివిజన్ డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు.



# కాకాని శివాలయంలో దసరా ఉత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు

పెదకాకాని, అక్టోబర్2,ప్రభాతవార్త: పెదకాకాని శివాలయంలో శ్రీ భ్రమరాం అమ్మవారు తొలిరోజు భక్తులకు బాలా త్రిపురసుందరిదేవి ఆలంకాములో దరశనమిస్తారాని,గుంటూరు జిల్లాలోని ప్రసిద్ది చెందిన శైవక్షేత్రముగా విరాజిల్లుచున్న శ్రీభ్రమ రాంబ సమేత శ్రీమల్లేశ్వరస్వామి వారి దేశస్థానము నందు దేవి శరన్నవరాత్ర మహోత్సవములకు భక్తులకు ఎటువంటి అస్కోకర్యం కలుగకుండా ప్రత్యేక ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఉపకమీషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు, శివాలయం అంతయూ ప్రత్యేక విద్యుత్ దీపాలంకరణ,ఆలయప్రాంగణములో ప్రత్యేక పూల అలకరణ చేస్తున్నారాని,దసరా ఉత్సావాల లో 9రోజులు చండీహోమములు నిర్వహిస్తున్నా మని తెలిపారు. దసరా శరన్నవరాత్రులు నందు ఒకరోజునకు రూ 2500లు మరియు మూల నక్షత్రమున రోజున రూ.3500లు చెల్లించి ఉభయ దాతలకు రుద్రాభిషేకము,కుంకుమార్చన సేవలో పాల్గొను అనంతరము శ్రీస్వామివారి శేషవస్త్రము దివ్యప్రసాదము అందజేశారు. కావున భక్తులు సదరు అవకాశము వినియోగించు కొనవలసినదిగా ఆలయ ఉపకమీషనర్ లీలాకుమార్ కోరారు. దసరా ఉత్సవాలములలో ప్రతిరోజు సాయంత్రం 5.00గం నుండి ఆలయ సాంస్కృతిక కళావేదిక నందు వివిధ సాంస్కృతిక కార్యక్రమములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# లుంబిని వనంలో జాతిపిత జయంతి

గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 2,ప్రభాతవార్త : జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి పురస్కరించుకొని కలెక్టరేట్‌లోని లుంబినివనంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్



ఎస్.నాగలక్ష్మీ,సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్‌తేజ,అసిస్టెంట్ కలెక్టర్ పోవార్ స్వప్నిల్ జగన్నాధ్,జిల్లా రెవెన్యూ అధికారి పెద్దిరోజా,గుంటూరు రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావుతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ నాగలక్ష్మీ మాట్లాడుతూ భారతదేశ దాస్య శృంఖలాలను తెంచి దేవస్వాతంత్ర్య సముపార్జనకు కృషిచేసిన మహనీయుడు మహాత్మాగాంధీ అన్నారు. ఆయన వ్యక్తిగత పరిసరాల పారిశుద్ధ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మహాత్మాగాంధీ సందేశాన్ని ఆచరిస్తూ జిల్లాలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17వ తేది నుండి ఈరోజు వరకు పట్టణ,గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలు,స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. పారిశుద్యం అనేది నిరంతర ప్రక్రియ అని ఇందులో ప్రతిఒక్కరూ భాగస్వాములై జిల్లాలను స్వచ్ఛ జిల్లాగాల రూపాంతరం జరిగే విధంగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ పూర్ణచంద్రరావు, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు ఇస్మాయిల్, హెచ్ సెక్షన్ పర్యవేక్షకులు మల్లేశ్వరీ, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిఎం సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసి చెక్కులు పంపిణీ

## -స్థానిక నాయకుల ద్వారా పంపిణీచేయించిన మంత్రి నారా లోకేష్

**మంగళగిరి, అక్టోబర్ 2,ప్రభాతవార్త :** అనారోగ్యంతో బాధపడుతూ ముందస్తు చికిత్స కోసం యర్రబాలెం గ్రామానికి చెందిన లేళ్ళ



రంగమ్మ, బాణాల తిరుపతమ్మ ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మొత్తం రూ. 2,67,200లు మంజూరయ్యాయి. ఆ ఎల్‌ఓసి చెక్కులను టిడిపి నాయకులు బాధితుల ఇళ్ళకు వెళ్ళి బుధవారం పంపిణీచేశారు. లేళ్ళ రంగమ్మకు రూ. 2,17,200లు, బాణాల తిరుపతమ్మకు రూ. 50,000ల ఎల్‌ఓసి చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి రావడానికి కృషిచేసిన మంత్రి నారా లోకేష్‌కు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ తోట పార్థసారథి మాట్లాడుతూ బాధితులు మెరుగైన వైద్యం చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆపదలో ఉన్న ప్రతిఒక్కరికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎం సహాయనిధి ద్వారా ఆదుకుం టున్నార న్నారు. కార్యక్ర మంలో మండల ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్, మండల కార్యనిర్వాహకకార్యదర్శి కర్నాటి సత్యనారాయణ, మండల కార్యదర్శి గడదాసు రంగారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం అంకారావు, షేక్ నజీర్, పాలకాయల నాగేశ్వరరావు, చావలి ఉల్లయ్య, షేక్ ఫిరోజ్ తదితర గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# గాంధీ సిద్ధాంతాలు నేటి యువతకు మార్గాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** గాంధీ చూపిన అహింసా,సత్యాగ్రహం,సహాయ నిరాకరణ వంటి మార్గాలు అనుసరణీయం అని విసి ప్రొఫెసర్ కె.గంగాధరరావు పేర్కొన్నారు. ఏఎన్‌యులోని సెంటర్ ఫర్ గాంధీయన్ స్టడిస్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు జరిగాయి. వేడుకలకు విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ కె.సోమశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన విసి గంగాధరరావు గాంధీ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ ఆశించిన దేశాన్ని నిర్మించేందుకు నేటి యువత ముందుకు రావాలన్నా రు. రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం మాట్లాడుతూ గాంధీ భావజాలం 1శాతం అలవర్చుకున్నా మన ఎదుగుదల గొప్పగా ఉంటుందన్నారు. రాబోయే కాలంలో ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపట్టాల న్నారు. లాల్ బహదూర్‌శాస్త్రి దేశానికి రెండవ ప్రధానిగా సేవలు అందించారని నీతి నిజాయితీ లకు మారుపేరుగా నిలిచారని ఆయన 121 వ జయంతి సందర్భంగా నివాళులర్పించారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చల్లపల్లి స్వరూపరాణి మాట్లాడుతూ దేశానికి సేవలందించిన మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి వారసత్వాన్ని కొనసాగించాల న్నారు. డాక్టర్ సోమశేఖర్ మాట్లాడు



తూ ప్రపంచంలోనే 20వ శతాబ్దపు గొప్ప నాయకుడిగా గాంధీ నిలుస్తారని పేర్కొన్నారు. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ కూడా గాంధీ సిద్ధాంతాలను కొనియాడారని గుర్తుచేశారు. విసి ఆచార్య గంగాధర రావు యూనైటెడ్ నేషన్స సూచించిన విధంగా గాంధీ జయంతిని నాన్ వైలెన్స్‌డేగా ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సైన్స్, ఇంజనీరింగ్, వ్యాయామ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కే.వీరయ్య, ఆచార్య పి.సిద్దయ్య, ఆచార్య పి.జాన్సన్, యూజీసీ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్, బాలుర వసతి గృహాల చీఫ్ వార్డన్ ప్రొఫెసర్ మల్లికార్జున, దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామ చంద్రన్, అధికాఉలు, అధ్యాపకులు ,ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త





# స్వచ్ఛత మనందరి బాధ్యత

## -స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

గుంటూరు క్రైమ్,అక్టోబర్ 2,ప్రభాతవార్త : పారిశుధ్యం అంటే వీధులు శుభ్రపరచడం మా త్రమే కాదు, పారిశుధ్య కార్మికుల ఆత్మగౌరవం నిలబెట్టడం మా బాధ్యత, కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపిస్తాం, అని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడారు. స్వచ్ఛ దివాస్ కార్యక్రమంలో భాగంగా గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటుచేసిన స్వచ్ఛ తా హి సేవా 2024 కార్యక్రమానికి విశిష్ట అతిథిగా డాక్టర్ పెమ్మసాని పాల్గొన్నారు. జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు సభా అధ్యక్షతన ప్రారంభమైన ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో పెమ్మసాని ప్రారంభించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరితో స్వచ్ఛతా - సుభ్రతపై అవగాహన కల్పించేలా స్వచ్ఛత ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఏ కార్యక్రమమైన సరే కార్మికులు వెళ్ళి శుభ్రం చేసిన తర్వాతే ప్రారంభమవుతుంది. మేము నిత్యం నియోజకవర్గంలో తిరగినప్పుడు సైడ్ కాల్వలను చూస్తూ కార్మికుల కష్టం కనిపిస్తుంటుంది. కరోనా సమయంలో మీరు చేసిన కృషి, ప్రాణత్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. మా అందరి తరపున ఈ క్షణం మీ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శానిటేషన్ అనేది ఒక రోజుతో జరిగేది కాదు. కార్మికులందర్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు తీసుకెళుతున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. 10లక్షల మంది జనాభా ఉన్న గుంటూరు లో కేవలం 2వేల మంది కార్మికులతో పారిశుధ్య పనులు చేయిస్తే సరిపోదు చెత్తను రోడ్లపై వేయకుండా డంపర్ బిన్లు పూర్తిగా వాడుతూ, నిర్లక్ష్యం వీడి పని చేసిన నాడే గుంటూరును గ్రీన సిటీగా చయగలుగుతాం. అప్పడే ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబ ఉ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్దేశించిన లక్ష్యాలను సాధించగలుగాం. చెత్త సేకరించి వేసేందుకు డంపర్ బిన్లు లేవని, జీతాలతో పాటు మరేదైనా సౌకర్యాలు కల్పించే అవకాశం ఉంటే మున్సిపాల్ శాఖమంత్రి నారాయణ తో మాట్లాడి అందించే ఏర్పాతు చేస్తాం...చెడు వినకు, చెడుమ చూడకు, చెడు మాట్లాడకు, అని మహాత్మా గాంధీ అన్నారు. అదేవిధంగా మంచిని చూడాలి, మంచిని గుర్తించాలి, మంచిన్పిఒత్సహించాలే అనే మూడు అంశాలు కూడా అనుపసరించిన నాడే సమాజం ముందుకు వెళ్తుందన్నారు. పారిశుధ్య కార్మికులకు ఎప్పుడైనా, ఏ సమస్య వచ్చినా మా పార్టీ కార్యాలయినికి రండి. మీ సమస్యలు తెలుసుకొని పరిష్కరించే బాధ్యత మేం తీసుకంటామన్నారు. కార్యక్రమంలో పెమ్మసాని తో పాడు ఎమ్మెల్యేలు, మహ్మద్ నసీర్ అహ్మద్, గల్లా మాధవి, కలెక్టర్ ఎప.నాగలక్ష్మీ, జిఎంసి కమీషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీలా, పలువురు కార్పొరేటర్లు, నాయకులు పాల్గొనారు.




# మహిళా ప్రభుత్వ కళాశాలలో స్వచ్ఛతా హి సేవ

**గుంటూరు కలెక్టరేట్, అక్టోబర్ 2,ప్రభాతవార్త :** స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల్లో కేంద్ర గ్రామీణాభవృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని



చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, జిఎంసీ కమీషనర్ పులి శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్ సజీలతో కలసి మొక్కలు నాటారు. అనంతరం కళాశాల లోని పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా పారిశుద్య కార్మికులు తమ సమస్యలను కేంద్రమంత్రి ఆలకించారు. డస్టుబిన్లు లేక చెత్త సేకరణకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, బిన్లు పాడైతే తమనే బాగుచేయించ కోమంటున్నారని పారిశుద్య కార్మికులు చెప్పారు .పుష్‌కార్టులు లేవని, ఒక బండితోనే రోజంతా పనిచేయాల్సి వస్తుందని వాపోయారు. ముగ్గురు చేయాల్సిన పనిని ఒకరితో చేయిస్తున్నారని కొన్ని చోట్ల పని చేయడం లేదని ఫోటోలు తీసి అధికారులకు పంపిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ పెమ్మసాని మాట్లాడుతూ అధికారులంతా రెండు నెలలుగా వరద డ్యూటీల్లో ఉన్నారని, పారిశుద్య కార్మికుల సమస్యలన్నీ 3-4 నెలల్లో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. నగరపాలక సంస్థ కార్యాలయం సమీపంలోని హిమని సెంటర్ వద్ద జాతిపిత మహాత్మాగాంధీ విగ్రహానికి కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్సీ కెఎస్‌లక్ష్మణం రావు, ఎమ్మెల్యేలు నసీర్ అహ్మద్, గల్లా మాధవి, డిప్యూటీ మేయర్ సజీల తో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి, స్వీపింగ్ మిషన్లను లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమీషనర్లు సిహెచ్ శ్రీనివాస్, డి. శ్రీనివాసరావు, టి.వెంకట కృష్ణయ్య ,సిపి రాంబాబు, ఎస్ఈ శ్యామ్‌సుందర్, కార్పొరేటర్లు మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య కార్మికులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కలకలం రేపిన యువకుని హత్య


**తెనాలి, అక్టోబరు 2 (ప్రభాతవార్త) :** అహింసమూర్తి మహాత్మాగాంధీ జయంతి వేళ, మహాత్మ సేవా శాంతి ఆశ్రమంకు వెళ్ళి మార్గంలో యువకుడి హత్య ఉదంతం. బుధవారం తెల్లవారు తుండగానే పట్టణంలో కలకలం రేపింది. వివరాల్లోకి వెళితే స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని మహాత్మ సేవా శాంతి ఆశ్రమానికి వెళ్ళే మార్గంలో యువకుడు హత్య గావించబడిన ఉదంతాన్ని ఉదయన్నే వాకింగ్‌కు వచ్చిన వారు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ సిఐ బెల్లం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాసరావు మీడియాకు వివరించారు. హత్యకు గురైన యువకుడు బుర్రిపాలెం గ్రామానికి చెందిన పేరుశెట్టి కోటేశ్వరరావుగా గుర్తించామని తెలిపారు. కోటేశ్వరరావు సెలబ్రిటీలకు బౌన్సర్‌గా ఉండేవాడని తెలిపారు. గతంలో కొంతకాలం పోలీస్ వాహనాలకు డ్రైవర్‌గా కూడా పని చేశారని, హత్యకు గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈ



రోజు స్నేహితుల మధ్య చోటు చేసుకున్న వివాదమే హత్యకు కారణమని తెలుస్తుంది. వచ్చి జరిగిన ప్రాంతంలో మృతుడు కోటేశ్వరరావు చెంత కాళీ మద్యం బాటిల్ పడి ఉంది. మృతుడిని గొంతుకోసి చంపినట్లుగా పోలీసులు గుర్తించారు. ఆ ప్రాంతంలోనే హత్య జరిగిందా మరి ఎక్కడైనా చంపేసి తీసుకొచ్చి అక్కడ పడేసారా అనే కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు జరుపుతున్నట్లు సమాచారం.

# బాపూజీ, లాల్‌బహదూర్ శాస్త్రి ల మార్గమే మనందరికీ శిరోధార్యం : కేశన శంకరరావు

**తాడేపల్లి, అక్టోబర్ 2,ప్రభాతవార్త :** సత్యం, శాంతి, అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాల ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి ల మార్గమే మనందరికీ శిరోధార్యమని ఘన నివాళులర్పిస్తున్నామంటూ ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు తెలియజేశారు. అక్టోబర్ 2 గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతుల సందర్భంగా మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో పలువురు బిసి నాయకులు, మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి ల చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అధ్యక్షతన జరిగిన బాపూజి, శాస్త్రీల జయంతుల సభలో కేశన మాట్లాడుతూ



మహాత్మాగాంధీ ప్రజలందరికి స్వచ్ఛత, ఆత్మ నిర్భరత, ధైర్యం, సర్వమత సమానత్వం గురించి నిరంతరం బాపూజీ ప్రబోధించే వారన్నారు. ఆ మహనీయులు త్యాగాలను నిరంతరం స్మరించుకుంటూ వారి ఆశయాల లక్ష్య సాధనకు కృషిచేయడమే బాపూజీకి, లాల్ బహదూర్ శాస్త్రీలకు నిజమైన, ఘనమైన నివాళులర్పించిన వారమవుతాయని మహేష్ ఉద్బోధించారు. కార్యక్రమంలో యువజన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ఉప్పాల రాజ్‌కిరణ్, నియోజకవర్గ అధ్యక్షుడు ఉడతా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ తిరువీధుల కిరణ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఆలా శివాజీ యాదవ్, పవన్, జంజనం వరప్రసాద్, జి.లక్ష్మీ, జాకీర్ హుస్సేన్, దామర్ల నారాయణ, నాయక్, దానా తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ ప్లానింగ్ సూపరింటెండెంట్ గుమస్తాలకు షోకాజ్ నోటీసులు: కమిషనర్

**గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 2,ప్రభాతవార్త :** గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్‌కు రైల్వే శాఖ రద్దుచేసిన ఎన్‌ఓసి అమలుపై నిర్లక్ష్య వైఖరి కనబరిచిన ప్రణాళి అధికారులకు సంబంధిత సూపరింటెండెంట్ గుమస్తాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామని నగర పాలక సంస్థ కమీషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణాలపై వచ్చిన వార్తా కథనాలపై ప్రాధమిక స్థాయిలో సిటి ప్లానర్ నేతృత్వంలో పట్టణ ప్రణాళిక అధికారులు విచారణ చేశారని, సదరు నివేదిక మేరకు తాము కూడా క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించామని తెలిపారు. ప్రణాళికా అధికారుల నివేదిక ప్రకారం రైల్వే శాఖ 2023 మే 25న తాము జారీ చేసిన ఎన్‌ఓసిని రద్దుచేస్తున్నట్లు నగరపాలక సంస్థ కు లేఖ పంపిందని పేర్కొన్నారు. సదరు లేఖ అప్పటి సిటీ ప్లానర్ ద్వారా సంబంధిత విభాగ సూపరింటెండెంట్ ,గుమస్తా ద్వారా టిపిఎస్‌కు పంపబడి, అక్కడే ఎటువంటి చర్యలు లేకుండా పెండింగ్‌లో ఉంచారన్నారు. సదరు లేఖపై స్పందించని అధికారుల అలసత్వంపై చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు, కమీషనర్‌కు సిఫార్స్ చేయని కారణంగా నాటి విభాగ సూపరింటెండెంట్, గుమస్తాలకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. అలాగే గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్ కు 2015నుంచి ఇచ్చిన అనుమతులు, నిర్మాణ పర్యవేక్షణ లోపంపై నాటి పట్టణ ప్రణాళిక అధికారులకు కూడా షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు.



# ఐక్యతతోనే సమస్యల పరిష్కారం

**గుంటూరు విద్య, అక్టోబర్ 2,ప్రభాతవార్త :** లైఫ్ ఇనూరెన్స్ ఏజెంట్స్ ఐక్యతతో ఉంటేనే సమస్యలు పరిష్కారమవుతాయని లైఫ్ ఇన్సురెన్స్ ఏజెంట్స్ ఫెడరేషన ఆఫ్ ఇండియా సెక్రటరీ జనరల్ బి.మార్కండేయులు అన్నారు. డొంకరోడ్డులోని జయ గ్రాండ్ సమావేశ మందిరంలో లైఫ్‌ఇన్సూరెన్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా 60వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి లియాఫీ గుంటూరు బ్రాంచ్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మార్కండేయులు




మాట్లాడుతూ 1964లోలియాఫీ ఏర్పడిన దగ్గర్నుండి ఇప్పటివరకు ఎన్నో విజయాలు సాధించామన్నారు. అక్టోబర్ 1వ తేది నుండి లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల్లో పలు మార్పులు జరిగే అవకాశం ఉందని తెలిపారు. ఈనెల 6వ తేదీ సాయంత్రం 4గంటలకు సెంట్రల్ సెక్రటేరియట్ నుంచి జూమా మీటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ లియాఫీ బైలాకు బద్దులై ఉండాలన్నారు. డివిజన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి ఆరేగకూటి రవీంద్రారెడ్డి, ఆలిండియా ఉపాధ్యక్షులు తోకల నాగేశ్వరరావులు మాట్లాడుతూ మన వ్యవస్థను మనమే కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమానికి తొలుత మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రిల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు బ్రాంచి సెక్రటరీ కాశీంవలి, బ్రాంచ్ కోశాధికారి గోవింద శ్రీనివాసరావు, బ్రాంచి మాజీ అధ్యక్షుడు పి.నాగేశ్వరరావు, డివిజన్ ఉపాధ్యక్షులు పలనాటి భావనారాయణ, బ్రాంచ్ మాజీ అధ్యక్షుడు గుంటూరు పరిశుద్ధరావు, సిహెచ్ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో డి.మార్కండేయులు ను ఏజెంట్లు ఘనంగా సత్కరించారు. కేక్ కట్‌చేసి ఆనందోత్సహాల మధ్య వ్యవస్థాపక దినోత్సవాన్ని జరుపుకున్నారు.

# పారిశుధ్య కార్మికులకు సన్మానం

**పెదకాకాని, అక్టోబర్2,ప్రభాతవార్త:** పెదకాకాని గ్రామపంయతీలోని పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల కు గాంధీజయంతిని పురస్కరించుకొని స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచిస్వరూప రాణి ,ఉపసర్పంచ్ వలివేటి మురళికృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించి. పారిశుధ్యకార్మికు లను ఘనం గా పుష్ప గుచ్ఛాలతో, శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఉపసర్పంచ్ మురళికృష్ణ మాట్లాడుతూపారి శుద్ధ్యకార్మికుల వల్లే గ్రామంలోని పతివీధి శుభ్రంగా ఉంటుందని, వీరుశుభ్రపరచడం వల్లే గ్రామములో విషజర్వాలు, డెంగ్యూ, మలేరియా, వాధ్యులు రాకుండా నివారించగలుగు తున్నామని తెలిపారు. వీరినిసత్కరించడం ఎంతో అనందంగా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు కె.మల్లికార్జునరావు, సీనియర్‌నాయకులు పెంద్యాలనాగేశ్వరరావు, ఎస్సీ సెల్ నాయకులు లింగం గుంట్ల సాల్మన్ రాజ్, ఆత్మకూరి వెంకటేశ్వర్లు, వార్డ్‌నెంబర్ మేడ కృష్ణ, పంచాయితీ కార్యదర్శి రాజారామ్, తదితరు పాల్గొన్నారు.


వార్త VAARTHA CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**


★ **I, Namburi Anand** (Old name), S/o Venkateswara Rao, 22-6-66, Krishna Rao Naidu St, Kothapet, Tenali, Guntur, Andhra Pradesh-522201. I have changed my name as Namburu Anandeswara Rao (New name). Hereafter my name is known as **Namburu Anandeswara Rao** (New name).
(Ro.No.26007)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పలు పార్టీలు, పలు సంఘాల ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

చిలకలూరిపేట, అక్టోబర్2, ప్రభాతవార్త: పట్టణంలో పలు పార్టీలు, పలుసంఘాలు, ప్రభుత్వ కార్యాలయాలలో జాతిపిత మహాత్మాగాంధి, మాజీ ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో మహాత్మాగాంధి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ సమద్‌ఖాన్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, పార్టీ నాయకులు ఎస్ఎస్ సుభాని, మురకొండ మల్లిబాబు, షేక్ అజారుద్దిన్, ముల్లా కరిముల్లా, తోట బ్రహ్మస్వాములు, జాకబ్‌రాజు, సిబిఎన్ రఫీ, పూర్ణసింగ్, పిల్లి కోటి, మౌలాలి, ఉదయ్‌సింగ్, మటన్‌సుభాని, బాలాజీసింగ్, మంజు భార్గవ్, నాగరాజు, చుండి శ్రీను తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో గాంధీజి చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ శ్రీహరిబాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది గాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఆరంజ్ సెంటర్ వద్దనున్న మహాత్మాగాంధి విగ్రహనికి రోటరి సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి ఉప్పుటూరి ప్రసాద్, కోశాధికారి కటకం శివరాంప్రసాద్, డైరక్టర్లు గల్లా సాంబశివరావు, తోటకూర వెంకటనారాయణ, ఆకుల శ్రీనివాసరావు, పానకాల రాంబాబు, క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. పట్టణ పోలీస్ స్టేషన్‌లో మహాత్మాగాంధి చిత్రపటానికి పట్టణ సిఐ పి రమేష్, పట్టణ ఎస్ఐలు చెన్నకేశవులు, రహంతుల్లా, ఎఎస్ఐ ప్రసాద్‌నాయక్, సిబ్బంది పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మహాత్మాగాంధి విగ్రహనికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ, పార్టీ నాయకులు హాజీ, షేక్ సలాం, చేరెడ్డి శ్రీరాంరెడ్డి, జాష్టి నాగాంజనేయులు, షేక్ బాజీ, కె కోటేశ్వరరావు, నటరాజ్ వెంకటేష్ తేవర్, ఈదర అమర్‌నాథ్, అల్లం సుబ్బారావు, సాగి మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. చౌదరయ్య పాఠశాలలో మహాత్మాగాంధి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటాలకు ధనలక్ష్మీ సంస్థల డైరక్టర్ యం లింగయ్య చౌదరి, స్కూల్ డైరక్టర్ ప్రభాకరరెడ్డి, ప్రిన్సిపల్ భాషాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బిజెపి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మహాత్మాగాంధీజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లక్ష్మణ్,



రాజు, బాలకృష్ణ, కళ్యాణ దుర్గారావు, రాయుడు, పుల్లయ్య, కొప్పురావూరి నాగేశ్వరరావు, సాల్మన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు. నియోజకవర్గ బిజెపి ఆధ్వర్యంలో గడియారస్థంభం సెంటర్‌లో ఉన్న మహాత్మాగాంధి విగ్రహనికి నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, పార్టీ నాయకులు పోట్రు పూర్ణచంద్రరావు, కస్తూరి వెంకటేశ్వర్లు, మల్లెల శివనాగేశ్వరరావు, పొత్తూరి బ్రహ్మానందం, శ్రీనివాసకుమార్, ఉప్పాల భాస్కరరావు ఆలా శివకోటిరెడ్డి, ఎ రమణలు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మహాత్మాగాంధి విగ్రహనికి సంఘాల నాయకులు బి శ్రీనునాయక్, పాలపర్తి శ్రీనివాసరావు, కె హనోక్, చిననాయక్, వెంకట బుల్లోడు, వెంకట్, రాంబాబు నాయక్, శ్రీనివాసరావు, వెంకటేష్ నాయక్, వాగ్యానాయక్, బి వెంకట్, బి శ్రీనివాసరావులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గడియారస్థంభం వద్దనున్న మహాత్మాగాంధి విగ్రహనికి నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, దామిశెట్టి నాగేంద్రం, మురికిపూడి ప్రసాద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య కళ్యాణమండపంలో మహాత్మా గాంధి విగ్రహనికి



నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణమండపం అధ్యక్షుడు డాక్టర్ అర్వపల్లి సురేష్‌కుమార్, కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, కోశాధికారి రాజీవ్



తదితరులు పాల్గొన్నారు. గాంధి క్లబ్ ఆధ్వర్యంలో మోడరన్ కాంప్లెక్స్ వద్ద నిర్వహించిన సభలో మహాత్మాగాంధి చిత్రపటానికి గాంధి క్లబ్ చైర్మన్ ఘంటసాల బంగారుబాబు, సభలో పాల్గొన్న అతిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ వ్యాపారవేత్తలు పొట్టి రత్నబాబు, గట్టా హేమకుమార్‌లకు గాంధిసేవా పురస్కారాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో వెల్లంపల్లి రవిశంకర్, చేబ్రోలు మహేష్, రాచుమల్లు బదరీనారాయణమూర్తి, పానకాల రాంబాబు, ఆలపాటి పాండురంగారావు, రామకృష్ణ, సాధు సుధీర్, అరవపల్లి రఘునాద్, నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**-తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి**

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తహశీల్దార్ ఇసుకపల్లి ప్రశాంతి సూచించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో మహనీయుడు



గాంధీ కృషి చిరస్మరణీయమన్నారు. యువకులు మహాత్మాగాంధీ మార్గాన్ని అవలంభించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తొలుత మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాలి

**-మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు**

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** మహనీయులను ఎల్లప్పుడూ స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న స్వరాజ్యస్థాపనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల సాంబశివరావు, షేక్ యాసిన్‌బాబా, కె.కిషోర్, పఠాన్ ఫైరోజ్‌ఖాన్ తదితరులున్నారు.

## ఉత్తమ సేవకు సత్కారం

పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త: ఉత్తమ సేవలందించిన వారిని సత్కరించుకోవడం శుభపరిణామమని ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకరలక్ష్మీప్రసాదరావు



అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో గాంధీ జయంతి సందర్భంగా మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన పలువురిని సత్కరించారు. ఈ సందర్భంగా బాపనపల్లి ప్రభాకరరావు మాట్లాడుతూ సత్యం, అహింస గాంధీ నమ్మే సిద్ధాంతమన్నారు. తన ఆలోచనా విధానంతో బ్రిటీష్‌వారిని గడగడలాడించి అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. అలాంటి మహనీయుని ఆశయ సాధనకు, ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా పనిచేయాలన్నారు. ఉత్తమ సేవలందించినందుకు గాను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిలక్ష్మిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో అవ్వారు వెంకటేశ్వరరావు, తాతా రాజేంద్రప్రసాద్, పారేపల్లి రమేష్, గండు శ్రీనివాసరావు, యలవర్తి వెంకటేశ్వరరావు, సాంబశివరావు పాల్గొన్నారు.

## వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచితంగా సీడ్‌బాల్స్ పంపిణీ

**చిలకలూరిపేట, అక్టోబర్2, ప్రభాతవార్త:** చిలకలూరిపేట వాసవీక్లబ్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధి జయంతిని పురస్కరించుకొని బుధవారం పలురకాల పండ్లచెట్లకు చెందిన విత్తనాలను సీడ్‌బాల్స్ రూపంలో ప్రజలకు క్లబ్ సభ్యులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు గురునాథం, ఎవి



సత్యనారాయణ, పసుమర్తి సూర్యం, దామిశెట్టి నాగేంద్రం, కొప్పురావూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి

**దుర్గి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి దుర్గి మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కారా ్యలయాల్లో గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. దుర్గి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన జయంతి వేడుకల్లో పాఠశాలఉపాధ్యాయులు విద్యార్థులు గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించగా దుర్గి సచివాలయంలో జరిగిన




వేడుకల్లో సచివాలయ సిబ్బందితో కలసి కూటమి నాయకులు గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్.యం మల్లిఖార్జునరావు, రమేష్, శివానంద్, అనంతరామయ్య, ప్రసాద్, ఏచూరి రమేష్‌బాబు, యొనుముల ఏడుకొండలు, పంచాయితీ కార్యదర్శి కృష్ణ, కూటమి నాయకులు రుద్రాల రవి, కటకం రామమోహన్‌రావు, సూరె కృష్ణ పాల్గొన్నారు.

## సైబర్ కేటుగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలి : తెనాలి డీఎస్పీ

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** సైబర్ నేరాలు చేసే కేటుగాళ్ళ పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని తెనాలి డిఎస్పీ జనార్ధనరావు సూచించారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలోని శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానం ప్రాంగణంలో బుధవారం వారధి కార్యక్రమం ద్వారా ప్రజల్లో వివిధ నేరాల పట్ల అవగాహన కల్పించారు. నేరాలకు




సంబంధించిన పలు వీడియోలను ఎల్ఈడి స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఈ సందర్భంగా డిఎస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు చాలా ఎక్కువగా జరుగుతున్నాయి, మరీ ముఖ్యంగా ఇలాంటి నేరాలు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్నట్లుగా గుర్తించడం జరిగిందన్నారు. గ్రామాల్లోని యువత సరైన అవగాహన లేకపోవడంతో మాదక ద్రవ్యాలకు బానిసలై, మత్తులో అనేక అఘాయిత్యాలకు పాల్పడుతున్నారన్నారు. కొంతమంది మోసకారులు బ్యాంకుల్లో లోన్లు ఇప్పిస్తామని, మీరు తాము నిర్వహించిన సర్వేలో బహుమతులు గెలుచుకొన్నారని, ఇలాంటి మాయ, మోసపూరితమైన మాటలతో మోసం చేస్తున్నారన్నారు. ప్రజలంతా చైతన్యవంతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజల్లో ఇలాంటి నేరాలపై అవగాహన కల్పించేందుకు ఎస్పీ ఆదేశాల మేరకు వారధి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామాల్లో ఎక్కువగా రాజకీయ కక్షలు, ఇతర తగాదాలకు గురై ఎంతో మంది తమ జీవితాలను నాశనం చేసుకొంటున్నారన్నారు. వీరిందరిలో అవగాహన కల్పించేందుకే అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సైబర్ నేరంలో ఇరుక్కున్న వ్యక్తి అవమానంతో తాను మోసపోయిన విషయాన్ని ఎవరికీ చెప్పడం లేదని, అందువల్ల కూడా గ్రామాల్లో సైబర్ నేరాల పట్ల అవగాహన సన్నగిల్లిందన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమయంలో సైబర్, ఆన్‌లైన్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని, ముందుగా అవగాహన కలిగి ఉంటే రాబోయే విపత్తు నుంచి తప్పుకోవచ్చనే ఉద్దేశంతోనే వారధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు రూరల్ సిఐ యాదల కోటేశ్వరరావు, రూరల్ ఎస్సై గండు కిరణ్‌బాబు, దేవాలయం కార్యనిర్వహణాధికారి నిడమానూరి శ్రీనివాసరావు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు బొర్రు రామారావు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ మార్గంలో విద్యార్థులు పయనించాలి

**-విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య**

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** మహనీయుడు మహాత్మాగాంధీ చూపిన మార్గంలో విద్యార్థులందరూ పయనించాలని విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య పిలుపునిచ్చారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీ, విజ్ఞాన్ జూనియర్



కళాశాలల ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి, స్వాతంత్ర్య సమరయోదులు, మాజీ ప్రధాని భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం ఆరోగ్యంగా ఉంటుందనే విషయాన్ని ఆనాడే చెప్పి ఘనుడని తెలియజేశారు. గాంధీ చూపిన మార్గం వల్ల నేడు మనం స్వేచ్ఛావాయువుల ను పీల్చుకొని బ్రతుకుతున్నామన్నారు. గాంధీజీ తాను నమ్మిన సిద్ధాంతాల కోసం ఎంతటిదాకైనా పోరాటం చేసే వ్యక్తిత్వం ఆయన సొంతమన్నారు. సాటి మనుషులతో కఠినంగా కాకుండా మృదువుగా, సూటిగా అర్థమయ్యేటట్లు మాట్లాడం వల్లే స్వాతంత్ర్య కాంక్ష సాధ్యమైందన్నారు. వివిధ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ జె.మోహనరావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని హాస్పటల్స్‌పై చర్యలు తప్పవు : డియంహెచ్ఓ రవి

**దుర్గి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** అనుమతులు లేకుండా వైద్యసేవలు అందిస్తున్న హాస్పటల్స్ పై చర్యలు తప్పవు జిల్లా వైద్యాధికారి డి.రవి అన్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా వైద్యసేవలు అందిస్తున్న రెండు హాస్పటల్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు బుధవారం ఆయన దుర్గికి వచ్చారు. దుర్గిలోని పీపుల్స్ నర్సింగ్ హాస్పటల్, డాక్టర్ కేర్ హాస్పటల్‌ను సందర్శించారు. ఆ సమయంలో రెండు ఆస్పుత్రులు మూసి వున్నాయి. అనంతరం దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఆరోపణలు వచ్చిన రెండు ఆస్పుత్రులకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. అనుమతులు లేకుండా అర్హతలు లేని డాక్టర్లతో వైద్యసేవలు చేయటం చట్ట వ్యతిరేకమన్నారు. అట్టి హాస్పటల్‌పై చర్యలు తప్పవన్నారు. వైద్యం వికటించి ప్రమాదస్థితికి చేరిన మహిళ విషయంపై ఆయన మాట్లాడుతూ హాస్పటల్ యాజమాన్యాన్ని విచారించేందుకు అవి మూసి ఉన్నాయని సరైన ఆధారాలుంటే వాటిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో సరైన వైద్యసేవలు అందటం లేదని, రాత్రి సమయంలో ఆస్పుత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆయన దృష్టికి తీసుకురాగా అటువంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కుటుంబ నియంత్రణ కూడా ఆస్పుత్రుల్లో జరిగేవిధంగా చూస్తామని అందుకు తగిన ప్రణాళికను సిద్ధం చేయాలని వైద్యాధికారి సైదులకు సూచించారు. ఆయన వెంట వైద్యులు డాక్టర్ బానుప్రకాశ్‌లు ఉన్నారు.



## నేటి నుంచి దసరా ఉత్సవాలు

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** చుండూరు మండల పరిధిలోని మోదుకూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో గురువారం నుంచి దసరా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు అర్చకస్వామి కనగాల లక్ష్మీకాంతారావు, మామిళ్ళపల్లి నాగేశ్వరరావు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ప్రతి రోజు కుంకుమార్చనలు, విశేషార్చనలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వివిధ రకాల అభిషేకాలు నిర్వహిస్తామన్నారు. అమ్మవారిని ప్రతి నిత్యం వివిధ రకాల అలంకరణల్లో భక్తులకు దర్శనమిచ్చేవిధంగా ఏర్పాట్లు చేసినట్లు వారు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**వినుకొండ, అక్టోబర్2, ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో జాతిపిత మహాత్మాగాంధీజీ అనుసరించిన అహింసా మార్గం, అందించిన సేవలు ఎంతో గొప్పవని గాంధీజీ స్ఫూర్తిగా పౌరులు,పాలకులు సమాజాభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు




అన్నారు. బుధవారం గాంధీజీ జయంతి పురస్కరించుకొని పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గల గాంధీజీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గాల్లో గాంధీజీ సాధించిన విజయాలు నేటికి ప్రపంచానికి ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని అన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాలతో ప్రతి భారతీ యుడిలో స్వాతంత్ర్య కాంక్ష ప్రేరేపించి ఆనాటి బ్రిటిషర్లను దేశం విడిచిపెట్టిపోయేలా చేయడంలో గాంధీజీ ముఖ్య భూమిక పోషించారని కొనియాడారు. గాంధీజీ కలలు కన్న సమాజం కోసం ప్రతి భారతీయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ఎన్నెస్పీ కాలనీ సాయిబాబా గుడి వద్ద స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో పాల్గొని చెత్తా, చెదారం,



ముళ్ళకంపను తొలగించి వీధులను శుభ్రం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌చంద్రబోస్, పుర ప్రజలు, తెదేపానాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**నూజెండ్ల......** మండలంలోని జంగాలపల్లి గ్రామ పంచాయితీలో గల ఎస్సీ కాలనీ నందు పంచాయితీ కార్యదర్శి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ్యం పనులు చేపట్టి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐటిసి సెర్ఫ్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, ఎస్ఈ రమేష్, మండల రిసోర్స్ కోఆర్డిటనేటర్ సుబ్బరామయ్య పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**నూజెండ్ల, అక్టోబర్2, ప్రభాతవార్త:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని వి. అప్పాపురం గ్రామ సర్పంచ్ దాసరి రవీంద్ర అన్నారు. మండలంలోని వి. అప్పాపురం రైతుసేవా కేంద్రం వద్ద యూరియా, డిఏపీ, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎరువుల కోసం రైతులు



దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా అందించేందుకు తీసుకున్న నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నక్కా బుల్లేశ్వరరెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు పి. అశోక్, గాదె నాగార్జునరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం స్వాధీనం

**అమృతలూరు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** అమృతలూరులో అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.27,960లు విలువ గల 196 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ అమరవర్ధన్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం అమృతలూరు గ్రామంలో అక్టోబర్ 2 వ తేది విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టుకున్నామని ముద్దాయిలు పరారీలో ఉన్నారని తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అమరవర్ధన్ తెలిపారు.



## ప్రేమ్‌కుమార్ సేవలు అభినందనీయం

**తెనాలి, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు ఈపూరి ప్రేమ్‌కుమార్ సేవలందించడం అభినందనీయమని యాక్ట్, ఎజెకె చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆళ్లమూడి ప్రభాకరరావు కొనియాడారు. నేషనల్ బ్లడ్ డొనేషన్ డే సందర్భంగా చినరావూరు బాబు జగ్‌జీవన్‌రామ్ జంక్షన్ వద్ద మంగళవారం రాత్రి ప్రేమ్‌కుమార్‌ను బాబు జగ్‌జీవన్‌రామ్ విగ్రహం అవిష్కరణ కమిటీ సభ్యులు, యాక్ట్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెనాలి



ఆర్‌టిసి డిపో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో పి.లక్ష్మయ్య, ఎపిపి సుద్దపల్లి సుకుమార్, కె.రాజేష్‌కుమార్, మాజీ ఎపిపి ఇందుపల్లి రాజారామ్, న్యాయవాదులు సుద్దపల్లి మురలి, వి.శరత్, మానుకొండ లెనిన్ వర్మ, జి.అల్విన్‌బాబు, టీచర్స్ లక్ష్మణ్‌కుమార్, జి.నాగేశ్వరరావు, బిఎస్ఎన్ఎల్ మాజీ ఉద్యోగి భాస్కరరావు, ఎ.శ్యామ్‌బాబు, ప్రసాద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు జయప్రకాష్, ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కళ్యాణమండపంలో రక్తదాన శిబిరంలో పాల్గొన్న తెదేపా నాయకులు

**చిలకలూరిపేట, అక్టోబర్2, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణమండపంలో బుధవారం స్థానిక



శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు మాతృమూర్తి చిననారాయణమ్మ జ్ఞాపకార్ధం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ఎస్ సుభాని, టిడిపి అధికార ప్రతినిధి మురకొండ మల్లిబాబు, టిడిపి నాయకులు కొత్త కోటేశ్వరరావు, షేక్ అజారుద్దీన్, అమరా రమాదేవి, మటన్ సుభాని, మున్సిపల్ కౌన్సిలర్లు కొత్త కుమారి, కనమర్లపూడి లక్ష్మీ తిరుమల, కూనల ప్రమీల, నసీమాబేగం, ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ ఎవి సురేష్ కుమార్, కార్యదర్శి చేవూరి కృష్ణమూర్తి, శిఖాకొల్లి శ్రీనివాస్ గుప్తా, గుర్రం సాంబశివరావు, రాచుమల్లు సూర్యారావు, శిబిర నిర్వాహకులు కనమర్లపూడి రమేష్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు. 100 మంది యువకులు రక్తదానం చేశారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన జనసేన నాయకులు

**చిలకలూరిపేట, అక్టోబర్2, ప్రభాతవార్త:** తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పవిత్ర లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగం ద్వారా భక్తజనకోటి మనోభావాలను గత ప్రభుత్వం దెబ్బతీసింది. గత పాలకమండలి వ్యవహారశైలి, లడ్డు కల్తీ ద్వారా చేసిన అపచారానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రాయశ్చిత దీక్షకు శ్రీకారం చుట్టారని చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రాజారమేష్ తెలిపారు. దీనికి సంఘీభావంగా బుధవారం పట్టణంలోని మార్కండేయనగర్‌నందు గల రామాలయంలో



జనసేన పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పట్టణంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా ప్రముఖ్ పూర్ణచంద్రరావు

**చిలకలూరిపేట, అక్టోబర్2, ప్రభాతవార్త:** పట్టణంలో



బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గత కొద్ది రోజులుగా చురుకుగా కొనసాగిస్తున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రతి వార్డులో తిరుగుతూ సభ్యత్వాలను చేర్పిస్తున్నారు. అదేవిధంగా బుధవారం కూడా బిజెపి జిల్లా సభ్యత్వ ప్రముఖ్ పోట్రు పూర్ణచంద్రరావు, నియోజకవర్గ కన్వీనర్ తాటిపర్తి జయరామిరెడ్డి, కో కన్వీనర్ మల్లెల శివనాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి కస్తూరి వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి దండా శ్రీనివాసకుమార్, బిజెపి నాయకులు ఉప్పాల భాస్కరరావు, ఆలా శివకోటిరెడ్డిలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని కొనసాగించారు.

# పర్యాటకలను ఆకర్షించేలా బీచ్‌ను సుందర వనంగా తీర్చిదిద్దాలి కలెక్టర్

**బాపట్ల, అక్టోబర్02,ప్రభాతవార్త:** సూర్యలంక బీచ్‌లో పర్యాటకలను ఆకర్షించేలా పరిశుభ్రంగా ఉంచాలని కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.బుధవారం సూర్యలంక తీరంలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని మాట్లాడుతూ సముద్ర తీరంలో పర్యాటకులకు




ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలన్నారు.తీరంలో ప్లాస్టిక్ నిషేదాన్ని అమలు చేయాలని ప్రజలు కూడా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు.కార్యక్రమంలో నేహ్రు కేంద్ర యువత, వివిధ కళాశాలల ఎన్సిసి,ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

**బాపట్ల,అక్టోబర్02,ప్రభాతవార్త:** భారత జాతీ ఔనత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత గాంధీజిదని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు.బుధవారం మహాత్మాగాంధీ 154వ గాంధీ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కులావర్ణ భేదాలు లేని గొప్ప వ్యక్తి గాంధీజి అన్నారు.ప్రజలను చైతన్యవంతులను చేసి స్వతంత్ర ఉద్యామానికి నడుం బిగించిన ఘనత గాంధీజిదే అన్నారు. గాంధీజి ఆశయాలు ఆలోచనలు నేటి యువతకు స్ఫూర్తి అన్నారు.గాంధీజి



కన్న కలలు బావితరాల ప్రజలకు అర్థమైయ్యే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.భారత దేశం పరిశ్రుభంగా ఉండాలని ఎటువంటి అవినీతి తావుఇవ్వకుండా ఉండాలని గాంధీజి పిలుపునిచ్చారన్నారు.అహింసవాధంతో ఉద్యమాలు నడిపిన ఘనత గాంధీజీ అన్నారు.కార్యక్రమంలో పౌరసరఫరాల సంస్థ అధికారి చంద్రశేఖర్,జివి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ అహింసా మార్గం నేటి తరానికి శిరోధార్యం

## - మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్

**తెనాలి, అక్టోబరు 2 (ప్రభాతవార్త) :** సత్యము, అహింసా ఆయుధాలుగా భారతీయులందరిని ఒకతాటిపై నడిపించిన మహాత్మగాంధీ అహింసా మార్గం నేటితరానికి శిరోధార్యమని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు. బుధవారం గాంధీజీ 155వ జయంతి సందర్భంగా గాంధీచౌక్‌లో గల వమాత్మగాంధీ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే శివకుమార్ పూలదండలు వేసి ఘనంగా






నివాళులర్పించారు. మహాత్మగాంధీ సేవా శాంతి ఆశ్రమం నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి ఆధ్వర్యంలో మహాత్మగాంధీ విగ్రహానికి ఆవుపాలతో అభిషేకం చేసి కొబ్బరికాయలు కొట్టి గాంధీజీ పట్ల తమకున్న భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. మాజీ ఎమ్మెల్యే శివకుమార్ మాట్లాడుతూ మహాత్మగాంధీ అనుసరించి అహింసా మార్గం ద్వారా, ప్రపంచ శాంతి కాముఖుడిగా నిలిచిపోయారని అన్నారు. గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకువెళుతున్న రామలింగాచారి వృద్ధులకు అందిస్తున్న సేవలు స్ఫూర్తి దాయకమని అన్నారు. వజ్రాల రామలింగాచారి మాట్లాడుతూ మహాత్ముడు నడిచిన బాట మానవాళికి శిరోధార్యమని అన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.రాధిక మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించే విషయంలో గాంధీజీ అనుసరించిన విధానాలను వివరిస్తూ నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఛైర్‌పర్సన్ కాలేదా నసీమ్, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు మాలేపాటి హరిప్రసాద్, అత్తోట నాగవేణి, మద్దాలి శేషాచలం, పలువురు కౌన్సిలర్లు, వైసిపి శ్రేణులు, గాంధేయ వాదులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధే ప్రధానంగా పనులు నిర్వహిద్దాం

**యడ్లపాడు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధి చెందేవిధంగా పనుల గుర్తింపు చేసి తదనుగుణంగా ముందుకు వెల్దామని సర్పంచ్ వడ్డేపల్లి నరసింహారావు పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామంలో బుధవారం నిర్వహించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకము మండల ప్రజా పరిషత్ అధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో అర్ధిక సంవత్సరం 2025-26గాను కొత్త పనుల గుర్తింపు తదితర అంశాలపై గ్రామ సభలో అయన




ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. పంచాయితీలలో నిర్వహించుతున్న కార్యక్రమాలు పథకాలు వాటిపై గ్రామ సభలో అధికారులు, గ్రామస్తులతో చర్చించారు. తదుపరి వంకాయలపాడు గ్రామంలో స్వచ్ఛాభారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు కామినేని సాయిబాబు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

# శరన్నవరాత్రులకు దేవాలయాలు ముస్తాబు

**యడ్లపాడు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని ప్రధాన గ్రామాలలోని దేవాలయాలలోని శ్రీ కనకదుర్గా అమ్మవారు మరియు పార్వతీ దేవి అమ్మవార్ల దేవాలయాలు ప్రత్యేక అలంకరణలు నిర్వహించే కార్యక్రమాలు పూర్తిచేస్తున్నారు. నేటి నుండి ప్రారం





భంకానున్న దసరా మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తికావస్తుందని అయా దేవాలయాల నిర్వాహకులు వడ్డేపల్లి శివశంకరరావు, వడ్డేపల్లి నరసింహారావు తెలుపుతున్నారు. గత ఏడాది కంటే భక్తులు అధిక సంఖ్యలో అమ్మవార్లను దర్శించుకొనే అవకాశం ఎక్కువగా ఉంటుందని, వారికి కావల్సిన వసతులు అన్నీ సిద్ధంచేస్తున్నామని అంటున్నారు. వివిధ రకాల రంగులలో అలయాలను తీర్చిదిద్దారు.

# గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలి

**గుంటూరు నగరపాలక సంస్థ,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** గ్రామవార్డు సచివాలయాలు ఏర్పడి నేటికి ఐదు సంవత్సరాలు పూర్తయిందని,గాంధీజి కన్న కలలను సాకారం చేస్తూ గ్రామవార్డు సచివాలయాలు అనేక సేవలను అందించి ప్రజల మన్ననలు పొందుతున్నాయని,ఉద్యోగులకు ఈ దసరా పండుగ కానుకగా ఐఆర్ ప్రకటించాలని గ్రామ వార్డు సచివాలయ ఉదో ్యగుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.ఆర్.ఆర్.కిషోర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.12వ పిఆర్‌సి ని కూడా నూతన సంవత్సర కానుకగా ఉద్యోగులకు అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు తక్కువ వేతనానికి పనిచేస్తున్నారని ఈ దసరా పండుగకు ఐఆర్ ప్రకటించి ఉద్యోగులకు మేలు కల్పించాలి ్సందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు కిషోర్ తెలిపారు.



# మృతదేహంతో పోలీసు స్టేషన్ వద్ద గిరిజనవాసుల ధర్నా

- -బాధితుడికి న్యాయం చేయాలని ఆందోళన
- -నిందితులను కఠినంగా శిక్షించాలి
- -బోరున రోదిస్తున్న కుటుంబ సభ్యులు

**కారంపూడి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మృతదేహంతో గిరిజన వాసులు పోలీసు స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. మండలంలోని పేటసన్నెగండ్ల తండాకు చెందిన బాణావత్ గోపినాయక్ (34) గత వారం రోజులుగా మృత్యువుతో పోరాడి బుధవారం మృతి చెందాడు. గోపినాయక్ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. తన భార్య హనిమిబాయి పేటసన్నెగండ్ల గ్రామానికి చెందిన వ్యక్తితో గత మూడు సంవత్సరాల నుంచి అక్రమ సంబంధం పెట్టుకుంది. భర్త గోపినాయక్ ఎన్నిసార్లు మందలించినా ఆమె తీరు మారలేదు. గత కొద్దిరోజులక్రిత హనిమిబాయి అక్రమ సంబంధం పెట్టుకున్న వ్యక్తితో ఉండటంతో గ్రహించిన గోపినాయక్ తల్లిదండ్రుల వద్దకు తీసుకెళ్లి విషయాన్ని తెలిపాడు. కుల పంచాయతీ పెట్టి నిబంధనలు పెట్టారు. కాలం గడిచిన కొద్దీ హనిమిబాయిలో మార్పు రాకపోవడం, ఆమె ప్రవర్తనలో మార్పు లేకపోవడం, భర్తను ఎలాగైనా వదిలించుకోవాలనే ఆలోచనతో కూల్‌డ్రింక్‌లో గడ్డి మందు పెట్టి తాగించింది. గడ్డి మందు విషమించడంతో గోపినాయక్‌ను పిడుగురాళ్ల గుంటూరు వైద్యశాలలకు తరలించారు. వైద్యశాలల్లో కూడా సరైన వైద్యం అందకపోవడంతో హనిమిబాయి నిర్లక్ష్యంగా వ్యవహరించిందని బాధితులు తెలిపారు. వైద్యపరీక్షలు చేసిన వైద్యులను అడగ్గా వైద్యపరీక్షల్లో మందు కలిపినట్లు నిర్ధరణ అయినట్లు వైద్యులు



తెలిపారని బాధితులు విలేకరులకు తెలిపారు. మృత్యువుతో పోరాడిన గోపినాయక్ గుంటూరులోనే మృతి చెందడంతో మృతదేహాన్ని కారంపూడి పోలీసు స్టేషన్ వద్దకు తీసుకువచ్చి ధర్నాకు దిగారు. గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి శవపంచనామా చేయించారు. తమకు న్యాయం చేయాలంటూ తండావాసులు సుమారు 150 మంది పోలీసు స్టేషన్ ముందు బైఠాయించారు. బాధితులకు న్యాయం చేసి నిందితులను వెంటనే అదుపులోకి తీసుకుని కఠినంగా శిక్షించాలని కోరారు. సీఐ శ్రీనివాసరావు, ఎస్సై వాసు, బాధితులతో చర్చించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని



బాధితులతో మాట్లాడుతున్న సీఐ శ్రీనివాసరావు



హామీ ఇచ్చారు. గోపినాయక్‌కు మాధురిబాయి, గాయత్రీబాయి, దేవాన్ పిల్లలు ఉన్నారు. గోపినాయక్ మృతితో పేటసన్నెగండ్ల తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు బోరున రోదిస్తున్నారు. వైద్యం కోసం రూ.2 లక్షలు అప్పు తెచ్చి వైద్యం అందించినా అనంత లోకాలకు వెళ్లాడని గోపినాయక్ తల్లిదండ్రులు రోదిస్తున్నారు. పొలంపనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న గోపినాయక్ లేకపోవడంతో గిరిజన వాసులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

# వైద్యం వికటించి గర్భిణీ మృతి

**దుర్గి, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** వైద్యం వికటించి గర్భిణీ మహిళ మృతి చెందింది. తెల ంగాణ రాష్ట్రం దేవరకొండ ప్రాంతానికి చెందిన బాణావత్ రాజేంద్రనాయక్ కుటుంబం అడిగొప్పల సమీపంలోలెదర్‌పార్కు వద్ద కొంతకాలంగా నుంచి నివాసం ఉంటూ కూలీ పనులకు వెళ్తున్నారు. రాజేంద్రనాయక్ భార్య ఐదు నెలల గర్భవతి. రక్తస్రావం కావటంతో దుర్గిలోని ఒక ప్రైవేట్ వైద్యశాలకు తీసుకొచ్చారు. రక్తస్రావం అధిక కావటంతో మెరుగున చికిత్సకు నర్సరావుపేటకు తీసుకెళ్లాలని ఆస్పత్రి వైద్యులు తెలుపగా నర్సరావుపేటకు వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. అయితే గతంలోనే కవితకు గతంలోనే ఒక కుమార్తె ఉంది, తిరిగి ఆడబిడ్డే జన్మిస్తుందని అనుమానంతో గర్భస్రావం చేయించుకునేందుకు ఆస్పత్రికి వచ్చారని అక్కడ చికిత్స చేస్తుండగా అధిక రక్తస్రావం అవ్వటంతో భయపడిన ఆస్పత్రి సిబ్బంది నర్సరావుపేటకు తీసుకెళ్లాలని సూచించినట్లు సమాచారం. దుర్గిలో వైద్యచికిత్స అందిస్తున్న విషయం స్థానిక అధికారులకు కూడా సమాచారం రావటంతో ఈ విషయం బహిర్గతమైంది. అధికారులు రావటంతో హడావుడిగా కవితను వేరే ప్రాంతానికి తరలించారు. సరైన వైద్యం అందకని మృతి చెందిందని భావిస్తున్నారు.

# పెన్షనర్ల అసోసియేషన్ సేవలు నిరుపమాణం

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త: పెన్షనర్ల అసోసియేషన్ చేస్తున్న సేవలు నిరుపమాణమని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక పెన్షనర్ల అసోసియేషన్ కార్యాలయంలో బుధవారం పలువురు సీనియర్ పెన్షనర్లను అసోసియేషన్ సత్కరించింది. అనేక సంవత్సరాలు వివిధ సేవలు అందించి సమాజానికి దిక్సూచిగా నిలిచిన పెన్షనర్లను సత్కరించుకోవడం సముచితమన్నారు. తమను కూడా సత్కరించడమంటే తమ బాధ్యతను పెంచినట్లుగా భావిస్తున్నట్లు చెప్పారు. పెన్షనర్ల అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు



అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నవారంతా ఎప్పటికైనా ఒకనాటికి ఈ అసోసియేషన్‌లో చేరాల్సిందే కదా! అని చెప్పారు. పారిశుద్ధ్య కార్మికులను గాంధీ జయంతి సందర్భంగా సత్కరించుకోవడం వారికి ఇచ్చే సముచిత గౌరవమని అసోసియేషన్ అధ్యక్షుడు సక్కుర్తి ప్రసాద్ అన్నారు. పురపాలక సంఘం పరిధిలో పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీవో శ్రీనివాసరావు, సెక్రటరీ మర్రెడ్డి సాంబిరెడ్డి, కోశాధికారి పి.సాంబిరెడ్డి, జాయింట్ సెక్రటరీ సూరా రామారావు, ఉపాధ్యక్షుడు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# ఘనంగా మహాత్మాగాంధీ జయంతి వేడుకలు

తెనాలి, అక్టోబరు 2 (ప్రభాతవార్త) : సత్యసాయి చేయూత ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్ఎస్ఎస్ఎన్ హెచ్ స్కూల్ ఎన్‌సిసి విద్యార్థులు



జాతిపిత మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకుని ఐతానగర్‌లోని నన్నపనేని లింగారావు సెంటర్‌లో ఉన్న మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రలేఖన ఉపాధ్యాయులు బెల్లంకొండ వెంకట్ మాట్లాడుతూ మహాత్మగాంధీ భారతదేశానికి అందించిన స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలను విద్యార్థిని, విద్యార్థులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ మహాత్మగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని ఆయన కోరారు. మహాత్మగాంధీ అహింసా మార్గం ద్వారా స్వాతంత్ర్యం తీసుకొచ్చారని ఈ సందర్భంగా వెంకట్ తెలియజేశారు. అనంతరం సత్యసాయి చేయూత వారు విద్యార్థినీ, విద్యార్థులకు పర్యావరణ పేపర్ పెన్ను, బిస్కెట్లను అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ ఎన్‌సిసి విద్యార్థులు భద్ర, ఫరూక్, మరియు సత్యసాయి చేయూత ట్రెజరర్ చుండూరి రఘురాం గుప్తా, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ కన్నకలలు నెరవేరిన నాడే దేశం సురక్షితం

**యడ్లపాడు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ఎన్నో వ్యయప్రయాసలకువోడి శాంతి యుత మార్గంలో స ్వరాజ్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు గాంధీ చిత్రపటానికి మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గార్ల జయంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు





గాంధీజీ, అయన కన్న కలలు నెరవేర్చిన నాడే దేశం సురక్షితంగా ఉంటుందని, దానికి అందరూ తమవంతు ప్రయత్నం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని తహశీల్దార్ కార్యాలయం విఆర్‌వో మరియు విఆర్‌వో అసోసియేషన్ అధ్యక్షుడు చారీ, ఎస్సై వి బాలకృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రం యడ్లపాడు తహశీల్దార్ కార్యాలయంలో మరియు పోలీస్ స్టేషన్‌లో మహాత్మా అర్పించారు. బుధవారం గాంధీజీ 155వ జయంతి వేడుకల సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో అధికారులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలల ోని పంచాయితీ కార్యాలయాలలో గాంధీజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఆదర్శనీయం మహాత్ముడి జీవితం : మహ్మద్ మున్ను

**గుంటూరు విద్య,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలు స్థానిక జైన్ హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జైన్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహ్మద్‌మున్ను ప్రిన్సిపల్ కనకదుర్గ, ఉపాధ్యాయ సిబ్బంది దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మున్ను మాట్లాడుతూ మహాత్మాగాంధీ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహాత్మాగాంధీ ఆలోచనలు



సంస ్కరణలు మనందరికి ఆదర్శనీయమని డాక్టర్ మున్ను పేర్కొన్నారు.కార్యక్రమంలో జైన్ హైస్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది అనూష,శ్రీదేవి,అఖిల, గాయత్రి,షబీనా,ఇంకా విద్యార్థిని విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాల ఖోఖో పోటీలకు క్రీడాకారుల ఎంపిక

**కారంపూడి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి జిల్లా అండర్-14 బాలబాలికల ఖోఖో పోటీలకు క్రీడాకారుల ఎంపిక జరిగినట్లు జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి



స్వర్ణరాజు బుధవారం తెలిపారు. బాలుర జట్టులో ఎం.కేశవ, డి.అనిల్, బి.జాన్‌జీవన్ (కారంపూడి), ఎం.రవికిరణ్, వి.మనోహర్ (ఒప్పిచర్ల), బి.ఆంజనేయులు నాయక్ (వినుకొండ), ఎం.కమలేష్ (నరసరావుపేట), షేక్ నబీరసూల్ (నకరికల్లు), బి.కిరణ్‌కుమార్ (క్రోసూరు), బి.రాజు (నిదానంపాడు), సీహెచ్ లక్ష్మణ్ (తాటికొండ), డి.శ్రీకాంత్ (ఈపూరు), స్టాండ్‌బైలుగా బి.రామబ్రహ్మం, ఎన్.మణికుమార్, ఎస్.వరప్రసాద్, వి.సాయిలు ఎంపికయ్యారు. బాలికల జట్టుకు టి.ఉమాహర్షిత (చెరుకుపల్లి), లక్ష్మీప్రసన్న (ఒప్పిచర్ల), ఎం.సంజనామాధురి (మంగళగిరి), కె.వైష్ణవి (ఎస్‌బీ పురం), జె.నాగమణి (వినుకొండ), వి.దేవి, వై.హర్షిత (కారంపూడి), జె.పద్మ (రెంటచింతల), బి.శ్రీలక్ష్మి (రొంపిచర్ల), ఐశ్వర్య (చిలకలూరిపేట), బి.చౌడేశ్వరి (రెంటాల) బి.దీక్షితసింధు (నరసరావుపేట) తుదిజట్టుకు ఎంపికయ్యారు. స్టాండ్‌బైలుగా షేక్ మహమున్నీసా, ఎం.దీపిక, టి.శ్రీహర్షితలు ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి అండర్ 14 బాలబాలికల టోర్నమెంట్ కం సెలక్షన్‌లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు కూడా కారంపూడిలోని బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో నిర్వహిస్తామని స్వర్ణరాజు తెలిపారు. క్రీడాకారులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ బాలునాయక్, షేక్ మోదీన్‌సా, సురేష్, జిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు భద్రారెడ్డి, పుల్లయ్య, పీఈటీ చినరత్తయ్య, జనుముల శ్రీను, చిరంజీవిరావు, బండ్ల ప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అహింసా మార్గం ద్వారా ఏదైనా సాధించవచ్చు

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** అహింసా మార్గాన్ని అవలంభించడం ద్వారా దేనైన్నా సాధించవచ్చని నిరూపించిన ఏకైక మహనీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. సత్యం, శాంతి, అహింసా మార్గాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో మహాత్మాగాంధీ కృతకృత్యులయ్యారన్నారు. గాంధీ మహాత్ముని అహింసా మార్గాన్నే నేటికి చాలా మంది



అనుసరిస్తున్నారన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రజలు కావచ్చు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు కావచ్చు వీరంతా శాంతియుతంగా నిరసనలు తెలియజేసి వారి సమస్యలకు పరిష్కారం పొందుతున్నారన్నారు. అంటే మహాత్ముని ఆశయం ఎంత గొప్పదో దీన్ని బట్టి అర్థమవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీ జీవిత చరిత్రను తెలుసుకొని రాబోయే తరాలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, ఫిరోజ్‌ఖాన్, పఠాన్ అహ్మద్‌ఖాన్, ఆకుల సాంబశివరావు, దుర్గయ్య, మునిసిపల్ సిబ్బంది తదితరులున్నారు.

# శాంతియుత పోరాటం గాంధీ మార్గం

## -ఏఎంసి మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** మహనీయుడు గాంధీ మహాత్ముడన్నారు. శాంతియుత పోరాటం .గాంధీ మహాత్ముని స్వాతంత్ర్య కాంక్షను ప్రజల్లో పురికొల్పేందుకు ఊరూరా తిరిగి ప్రజల్లో చైతన్యం తెచ్చి శాంతియుత మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. అలాంటి మహనీయుని స్మరించుకోవడం అందరి బాధ్యత అని చెప్పారు. తొలుత గాంధీ మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



మార్గమని ఏఎంసి మాజీ ఛైర్మన్ మాదాల వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో బుధవారం జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడారు. భారతీయ న్యాయవాది, సామాజిక కార్యకర్త, బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసిన కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, ఆకుల సాంబశివరావు, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, బొర్రు రామారావు, లక్ష్మీనారాయణచౌదరి, షేక్ బాజిసాహెబ్, తోట ప్రసాద్, యరసాని శ్రీరామమూర్తి,జాగర్లమూడి సుధీర్ తదితరులున్నారు.

# మహిళలు ఆర్థిక స్వావలంభన సాధించాలి

## -లయన్స్ జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** మహిళలు ఆర్థిక స్వాలంభన సాధించిన నాడే గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం సాధించినట్లవుతుందని లయన్స్ జోన్ ఛైర్మన్ పరాశరం రంగవల్లి అన్నారు. జడ్పీ పాఠశాలలో బుధవారం జరిగిన గాంధీ జయంతి వేడుకల్లో ఆమె మాట్లాడారు. లయన్స్‌క్లబ్ స్వర్ణపురి మహిళా అధ్యక్షురాలు మన్నవ అనసూయాదేవి మాట్లాడుతూ గాంధీజీ తలపెట్టిన ఉప్పు సత్యాగ్రహం దేశ ప్రజల గుండెల్లో ఉప్పెనగా ఎగిసి దేశభక్తి




రగిలిందన్నారు. జై జవాన్...జై జవాన్ అంటూ నినందించిన మాజీ ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని తనదైన బాణిలో ఉద్యమించారన్నారు.తొలుత గాంధీ మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శేషుకుమారి, అమరేశ్వరి, కోశాధికారి బి.శబలాదేవి, మోహనలక్ష్మి తదితరులున్నారు.

# పోలీసులు రక్షణ కల్పించాలి : మహిళ వేడుకోలు

**గుంటూరు విద్య,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** నా భర్త ఈ ఏడాది జనవరి 26వ తేదిన చనిపోయాడని మాకు ఎలాంటి సంతానం లేదని,ఒక మహిళ నా భర్తను తన భర్తగా చెబుతూ ఆస్తిని కాజేయాలనే దురుద్దేశ్యంతో నన్ను ఇబ్బందులు పెడతమే కాకుండా చంపుతానని బెదిరింపులకు దిగిందని,నాకు ప్రాణహని ఉందని ఆరోపిస్తూ పోలీసులు రక్షణ కల్పించాలని గుంటూరు సంజీవయ్యనగర్ కు చెందిన చెట్టి విజయలక్ష్మీ విలేకరుల ముందు వాపోయింది.స్థానికంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మా ఆస్తిని కాజేయ్యాలని దురద్దేశ్యంతోనే ఆ మహిళ తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఇబ్బందులకు గురిచేస్తుందని జిల్లా ఎస్పీ కూడా ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.పోలీసులు తగిన న్యాయం చేయాలని విజయలక్ష్మీ ఈ సందర్భంగా కోరారు.

# విద్యార్థుల డిమాండ్‌ను తుంగలో తొక్కిన అధికారులు

**-వారికి అనుకూలం లేని వారిపై వేటు**
**-స్థానిక ఎమ్మెల్యే అదేశించినా ఫలితం శూన్యం**
**-డిసీవో ఇచ్చిన హామీ అమలు లేనట్లే**
**-విద్యార్థుల అవేదన అవిరేనా ?**

**యడ్లపాడు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** ఎన్ని సార్లు చెప్పినా వినే నాధుడు లేక చివరికి పాఠశాలకు చెందిన 65మంది విద్యార్థుల ఒక్కతాటిపై అనుకొని ఎవరికీ చెప్పకుండా పాఠశాల ప్రహరీ గోడ దూకి వెళ్లిపోయిన సంఘటన ఇటీవల మండల పరిధిలోని వంకాయలపాడు పంచాయితీ పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న డాక్టర్ బిఆర్ అబేద్కర్ గురుకుల పాఠశాలలో జరిగిన విషయం పాఠకులకు విదితమే. అయితే వారు అసించింది ఒకటి సుదూర ప్రాంతాల నుండి విచ్చేసి కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి అయినా ఏదో కొంత విద్య నభ్యసించాలన్న



ఉద్దేశంతో చేరిన విద్యార్థులకు వారు అనుకున్న విధంగా లేకపోవటం వారి మాటలు ఎవరూ పట్టించుకోకపోవటం వల్ల వారి అసహనం తారాస్దాయికి చేరి పారిపోవుట జరిగింది. అయితే విద్యార్థుల ప్రధాన డిమాండ్ ఇక్కడ ఉన్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ ఇరువురూ విద్యార్థులపై ఇష్టానుసారంగా కొట్టడం, తిట్టడం మరియు సరిఅయిన భోజనం లేకుండా చేయటం, బాత్‌రూమ్‌లు కడిగించడం, రూమ్‌లు చిమ్మిచ్చటం వంటి పనులుచేయించడం చేయని వారిని దూషించి కొట్టటం చేస్తున్నట్లు విద్యార్థులు అరోపించటం జరిగింది. వీరికి న్యాయం చేస్దామని వచ్చిన అధికారులు అందరూ చెప్పి పోయారేగాని చివరికి వీరికి వరిగింది ఏమీలేదని తెలుస్తుంది. వీరి ప్రధాన డిమాండ్ ఇక్కడ ఉన్న ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్‌ను తొలగించి కొత్తవారిని నియమించితే చాలని, చివరికి జరిగింది వేరు అక్కడ విచారణ జరిపాం అక్కడ తేలింది కొందరు పార్టుటైమ్ ఉపాధ్యాయులు కారణం అని వారిపై వేటు వేయటం జరిగింది. దీనిపై విద్యార్థులలో అసహనం స్పష్టం కనిపించింది.

**డిసివో ఇచ్చిన హామీ లేనట్లే :** గతంలో పాఠశాల స్టాఫ్‌ను మారుస్దాం అన్న డిసివో : విద్యార్థులు వెళ్లిపోయారన్న విషయం తెల్సుకొని పాఠశాలకు డిసివో పద్మజ రావటం జరిగింది. ఇంతలో పోలీసులు గాలించి విద్యార్థులను పాఠశాలకు తరలించారు. ఈ సందర్భంగా అధికారుల ముందు మరియు పాత్రికేయుల ముందు బహిరంగంగా తెలుపుతూ ఇక్కడ ఉపాధ్యాయులలో రెండు వర్గాలు ఉన్నాయని, వాటికారణంగానే విద్యార్థులు పోవటం జరిగిందని తెలిపి చివరికి ఇక్కడి స్టాఫ్‌ను అందరిని వేరే పాఠశాలకు మార్చి అక్కడి వారిని ఇక్కడ వేస్దాం త్వరలో అని చెప్పారు. చివరికి ఇప్పుడు విచారణ జరిపాం ఇక్కడ కొందరి ఉపాధ్యాయులు కారణం అని తెల్సింది వారిని మారుస్తున్నాం అని అన్నారు. మరి విద్యార్థుల డిమాండ్ ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్‌ను మార్చమని కదాఅని అడుగగా అది మా పరిధిలో లేదని, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవల్సి ఉందని తప్పించుకున్నారు. అంటే ఇక్కడ విద్యార్థుల డిమాండ్‌ను నీరు గార్చి అసలు వారు కోరిన వారిని కాకుండా ఉపాధ్యాయులను తొలగింపు చేసి చేతులు దులుపుకుంటున్నట్లు తెలుస్తుంది.

**ఎమ్మేల్యే అదేశించిన శూన్యం :** స్దానిక శాశసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పాఠశాలను సందర్శించి అన్ని తరగతి గదులలో ఉన్న విద్యార్థులను కలసి వారి సమస్యలు విని వెంటనే సంబంధిత డిసివోకు అక్కడి నుండే ఫోన్ చేసి వెంటనే ఇక్కడ ఉన్న ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ స్దానికంగా ఉండటం లేదని, ఇక్కడ ఉండేవారిని వెంటనే నియమించి విద్యార్థుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, విద్యార్థులను వేదిస్తున్న ప్రిన్సిపాల్, వైస్‌ప్రిన్సిపాల్ వద్దని, నాణ్యమైన భోజనం అందించాలని అదేశించారు. అయితే వారి అదేశాలను పక్కన బెట్టి అసలి వారిని వదిలేసి విచారణలో కొందరు ఉపాధ్యాయులు వల్ల ఈవిధంగా జరిగిందని వారిపై వేటు వేయం జరిగింది. మరి దీనిపై స్దానిక శాసన సభ్యులు ఏవిధంగా ముందుకు వెళుతారో వేచి చూడవల్సి ఉంది. ఎందుకంటే విద్యార్థులకు అండగా ఉండి వారికి న్యాయం చేస్తానని, ప్రతి మాసం పాఠశాలకు వస్దానని తెలపటం జరిగింది.

**పాఠశాలలో అన్నీ సమస్యలే :** ఇక్కడ విద్యార్థులు 480మంది ఉన్నారు. వీరికి 80బాత్ రూమ్‌లు ఉన్నా అందులో వినియోగించు తున్నది 40, దీనిపై ఎందుకు వాడరన్నది సమాధానం లేదు. విద్యార్థులు అడుకుంటాం మాకు అటలు నేర్పండి మహా ప్రభో అంటే పట్టించు కొనే వాడు లేడు. సరిఅయిన క్రీడా ప్రాంగణం లేదు. త్రాగటానికి మంచి నీరు సరిగా అందుబాటులో లేదు. అదేవిధంగా గత రెండు సంవత్సరాల నుండి పదవ తరగతి లెక్కల సబ్జెక్టులో సుమారు 40మంది వరకు రెండు సంవత్సరాలు ఒకే విధంగా తప్పినా సంబంధిత ఉపాధ్యాయుడిని మార్చరు వారు విద్యార్థుల బాగోగులు పట్టించుకోరు. బాలల పరిరక్షణ కమిటీ సభ్యులు వచ్చిన రోజే విద్యార్థులకు గడువు ముగిసిన రాగి జావ పెట్టడం దానిని ఎవరూ అసక్తి చూపకపోవటంతో దానిని పరిశీలించిన కమిటీ సభ్యులు సంబంధిత ప్రిన్సిపాల్‌పై అగ్రహం వ్యక్తపరచారు. విద్యార్థులకు గడువు ముగిసిన వాటిని అందించుతారా అని, మరి ఇక్కడ ఇన్ని సమస్యలు ఉంటే దీనిని ఎవరూ పరిష్కరించ కుండా విద్యార్థులు గోడదూకి పోయారన్నదాని పైనే ప్రధానంగా దృష్టిసారిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు అవేదన వ్యక్త పరుస్తున్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# మహాత్మాగాంధీ దేవాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు అరవింద్‌బాబు

**నరసరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ దేవాలయాన్ని బుధవారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విశ్రాంత సివిల్ సర్వెంట్ ఎం.భూపాల్‌రెడ్డి అధ్యక్షత వహించారు. శాసనసభ్యులు డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ మహాత్మాగాంధీకి దేవాలయాన్ని ఏర్పాటు చేసుకోవడం సంతోషమన్నారు. ఇటువంటి కార్యక్రమాల ద్వారా వారి ఆశయాలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చన్నారు. సత్యం,అహింసా మార్గాల ద్వారా మద్యపాన నిషేధం, సర్వమత సమానత్వం సాధించడమే గాంధీజీకి నిజమైన నివాళి అన్నారు. దేవాలయాన్ని నిర్మించిన ఎం.భూపాల్‌రెడ్డిని శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అభినందించారు. కార్యక్రమంలో ఎం.శ్రీపాల్‌రెడ్డి, భూమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, పొన్నపాటి ఈశ్వరరెడ్డి, ఏవి మధుకుమార్, స్వర్ణ చిన్నరామిరెడ్డి, ఇ.ఎం.స్వామి, డాక్టర్ కరసాని శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. తొలుత పేదలకు నూతన వస్త్రాలను ఉచితంగా అందజేశారు.



# జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**నరసరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** జిల్లా తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో బుధవారం మహాత్మాగాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



అరవింద్‌బాబు, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, నాయకులు కొట్టా కిరణ్, గంగుల పెద్దిరెడ్డి, గొట్టిపాటి జనార్ధన్‌రావు, వాసిరెడ్డి రవి, వనమా శివ, క్రాంతికుమార్, కనుమూరి లక్ష్మి, బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణలు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు మాట్లాడుతూ అహింసా మార్గంలో గాంధీ దేశానికి స్వాతంత్ర్యాన్ని తీసుకువచ్చారన్నారు. విద్యాలయాలతో పాటు అన్ని చోట్ల మహాత్మాగాంధీ వంటి వారి జీవితచరిత్రలను అందించే విధంగా చూడాలన్నారు. మహాత్మాగాంధీ భారతదేశంలోనే కాక ప్రపంచంలోనే గొప్ప నాయకుడని తెలియజేశారు. తెలుగుదేశంపార్టీ వారి ఆశయసాధన కొరకు ముందుకు వెళ్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావులు పిలుపునిచ్చారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం ఐకమత్యమే మహాబలం

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** ఆరోగ్యమే మహాభాగ్యమని....ఐకమత్యమే మహాబలమని...మన పూర్వీకులు ఎప్పుడూ చెప్తుండేవారని, అందులో భాగంగానే దేశవ్యాప్తంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు అన్నారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ ముగింపు సందర్భంగా భారీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ సెప్టెంబరు 17వ తేదీ నుంచి అక్టోబరు రెండవ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని అన్ని వార్డుల్లో పచ్చదనం పరిశుభ్రత వెల్లివిరిసేవిధంగా చేయడం జరిగిందన్నారు. కాలువల్లో సిల్ట్ తొలగించడం, రోడ్లవెంట పిచ్చిమొక్కలు, ముళ్ళపొదలను తొలగించడం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించామన్నారు. అంటువ్యాధుల వ్యాప్తిపట్ల, పరిశుభ్రతపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామన్నారు. గాంధీజీ కలలు కన్న స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించేందుకు కృషి చేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ పోటీలు నిర్వహించామన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ సిబ్బంది, టిడిపి నాయకులు ఆకుల సాంబశివరావు, దుర్గయ్య, అలపర్తి చంద్రమోహన్, టి.లక్ష్మీనారాయణచౌదరి, మాదల వెంకటేశ్వరరావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, గురుబాలు, జాగర్లమూడి సుధీర్, బండ్లమూడి బాబూరావు, వాసవిక్లబ్ అధ్యక్షుడు ఆకి కిషోర్, వాసవిక్లబ్ సభ్యులు అవ్వారు వెంకటేశ్వరారవు, కార్యదర్శి సృజన్, కోశాధికారి ప్రసాద్, శివ, ఆలపాటి సురేష్, భావనారాయణ తదితరులున్నారు.




# బాపట్ల పట్టణాన్ని సుందరవనంలా తీర్చిదిద్దుతాం

**బాపట్ల,అక్టోబర్02,ప్రభాతవార్త:** బాపట్ల పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి పారిశుద్ధ్య కార్మికులు సైనికులా పనిచేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు.బుధవారం గాంధీజయంతి సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను దుశాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ మన పట్టణాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.మురుగు డ్రైన్‌లు ప్లాస్టిక్ వస్తువులు,చెత్త చెదారంలు వేయరాదని సూచించారు.జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ ఇటీవల వరదలలో పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు మరువలేనివన్నారు.ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం పట్టణంలోని 90మంది పారిశుద్ధ్య కార్మికులకు దుశాల్వాతో సన్మానించారు. పారిశుద్ధ్య కార్మికులకు రూ.5వేలు నగదు బహుమతి: ఇటీవల వరదలలో పనిచేసిన పారిశుద్ధ్య కార్మికులకు ఒక్కొక్కరికి రూ.5వేలు నగదు బహుమతి ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ప్రకటించారు.అనంతరం మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సత్తిబాబు,ఆర్డివో గ్లోరియా,రెడ్ క్రాస్ కార్యదర్శి నారాయణ భట్టు,గిరిజారాణి,టిడిపి నాయకులు గొలపల శ్రీనివాసరావు,మున్సిపల్ కమీషనర్ నిర్మల్ కుమార్ పాల్గొన్నారు.

# వైకాపా ఆధ్వర్యంలో గాంధీ జయంతి

**నరసరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య ప్రముఖులు మద్ది రామబ్రహ్మానందరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మహాత్మాగాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం చేసిన సేవలను గుర్తు చేశారు. ఆత్మాభిమానం, ఆత్మగౌరవం కాపాడుకోవాలని గాంధీజీ పోరాటం తెలియజేస్తుందన్నారు. సత్యం, అహింసా ఎప్పటికైనా విజయాలను సాధిస్తాయని గాంధీజీ తెలియజేశారని డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.




# పట్టణంలో స్వచ్ఛత హి సేవ

**నరసరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ స్పూర్తితో జిల్లా కేంద్రమైన నరసరావుపేటను క్లీన్ అండ్ గ్రీన్‌గా అగ్రస్థానంలో నిలుపుతామని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. బుధవారం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి స్వయంగా ఆయన రోడ్లను ఊడ్చి శుభ్రం చేశారు. పలు వీధుల్లో ఉన్న మొక్కలకు పాదులు చేసి నీరు పోశారు. పరిశుభ్రతకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు నివాసం ఉండే ఇళ్ళ వద్ద, పరిసర ప్రాంతాలలోనూ, పని చేసే కార్యాలయాల సమీపంలోనూ పరిశుభ్రతను పాటించాలన్నారు. పట్టణంలో మూడు నెలల పాటు ప్రత్యేకంగా డ్రైన్లలో సిల్ట్ తొలగించి



కాలువలను శుభ్రం చేశామన్నారు. ఇంటింటికి పారిశుద్ధ్య కార్మికులు వచ్చే సమయంలో ఇంట్లోని వ్యర్థాలను తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించాలన్నారు. ఇష్టానుసారంగా రోడ్లపై, డ్రైన్లలో వ్యర్థాలను పడవేస్తే అనేక నష్టాలు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ జశ్వంత్‌రావు, విద్యార్థులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

**నరసరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** కొండవీడు ఇ.యన్.టి.హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ కె.జె.మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది జాతీయ పర్వదినాలలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి పేద రోగులకు వైద్యసేవలను అందించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులోనూ ఇటువంటి వైద్య శిబిరాలకు తమ వంతు సహకారాన్ని అందజేస్తామన్నారు. నిర్వాహకులు డాక్టర్ కంజుల జగన్



మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరంలో డాక్టర్ కంజుల శ్రీవర్షిణి, డాక్టర్ సుధీర్‌చంద్ర, డాక్టర్ నాగేశ్వరరావు, డాక్టర్ చంద్రబాబు, సిఈవో మస్తాన్‌రెడ్డి, మేనేజర్ మహేష్, ఫార్మసిస్ట్ స్వామి తదితరులు వైద్యసేవలను అందించారన్నారు. మొత్తం 225 మంది రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. యువత వెసనాలకు దూరంగా ఉండాలని డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు.

# విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపడం దారుణం

**నకరికల్లు, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** విద్యుత్ ఛార్జీల భారాన్ని ప్రజలపై మోపడం దారుణమని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మౌలాలి అన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు ఇచ్చిన హామీలను ఇంతవరకు అమలు చేయకపోగా ప్రజలపై భారాలు మోపడం శోచనీయమన్నారు. ఎంఐఎం కార్యాలయంలో బుధవారం మౌలాలి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కరెంట్ ఛార్జీలను తగ్గిస్తామని, ఎట్టి పరిస్థితులలో ప్రజలపై భారాలు మోపబోమని ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ చెప్పడం జరిగిందన్నారు. హామీని మరిచి కరెంట్ ఛార్జీలను పెంచుతున్నారని, రాష్ట్ర ప్రజలపై రూ.8100 కోట్లు భారం మోపేందుకు ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేశారన్నారు. వంద రోజులకే నిత్యావసర సరుకులు ఆకాశంలో ఉంచారని, నిత్యావసర సరుకులు ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయన్నారు. కూరగాయలు, ఉల్లిపాయలు, నూనె, కందిపప్పు వంటివి రెట్టింపు ధర పలుకుతున్నాయన్నారు. బియ్యం ధరలు సైతం అదుపు చేయలేకపోయారని విమర్శించారు.

# భర్త చేతిలో భార్య హత్య

**నరసరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** నరసరావుపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గాంధీజయంతి రోజున దారుణ సంఘటన చోటు చేసుకుంది. మండలంలోని పమిడిపాడు గ్రామ శివారులో త్రివేణి (36) ని భర్త మురళీకృష్ణ కత్తితో పొడిచి చంపారు. మృతురాలి స్వగ్రామం బెల్లంకొండ మండలం వున్నాయిపాలెం గ్రామంగా పోలీసులు గుర్తించారు. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే ఈ హత్య జరిగినట్లు చెప్తున్నారు. స్వగ్రామం నుండి భార్య త్రివేణిని భర్త మురళీకృష్ణ ద్విచక్ర వాహనంపై నరసరావుపేటకు



వెళ్దామని తీసుకువచ్చాడు. పమిడిపాడు గ్రామ సమీపంలోకి రాగానే కత్తితో దాడి చేసి త్రివేణిని హతమార్చి అనంతరం బైక్‌పై పారిపోతూ కారంపూడి వద్ద రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. దాంతో 108 ద్వారా స్థానికులు నిందితుడు మురళీకృష్ణను ఆసుపత్రికి తీసుకెళ్ళడంతో ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. రూరల్ సి.ఐ. పి.రామకృష్ణ, ఎస్.ఐ.లు చల్లా కిషోర్, లేఖ ప్రియాంకలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**కర్లపాలెం,అక్టోబర్02,ప్రభాతవార్త:** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం తెలుగుదేశంపార్టీ కర్లపాలెం ఆర్యవైశ్య కళ్యాణమండపం వద్ద గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివళులర్పించారు.ఈ సందర్భంగా కర్లపాలెం మండల టిడిపి అధ్యక్షులు ఏపూరి భూపతిరావు మాట్లాడుతూ గాంధీజి మన దేశానికి అహింసా పద్ధతిలో స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కర్ల పాలెం జెడ్పిటిసి పిట్ల వేణుగోపాల్ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ ,మాజీ ఎంపిటిసి అడ్వకేట్



బెజ్జం వెంకటేశ్వర్లు నాయకులు అంగలకుదురు ప్రకాష్‌రావు, కుమ్మరికుంట దాసు,పఠాన్ కరిముల్లాఖాన్,మాజీ కో ఆప్షన్ సభ్యులు బాషా,మాజీ సర్పంచ్ దానియేలు,మాజీ ఎంపిటిసికట్టా సుజాత,బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి శవనం శ్రీనివాసరెడ్డి,సమ్మెట నాగేంద్ర రెడ్డి పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలకు అణుగుణంగా యువత నడవాలి : ఏఎస్ఐ పోతురాజు

**కొల్లిపర,అక్టోబరు 2 ప్రభాతవార్త:** గాంధీజీ ఆశయాలకు అణుగుణంగా యువత నడవాలని ఏఎస్ఐ పోతురాజు అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర ఆర్యవైశ్య కళ్యాణ మండపం వద్ద జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ ఆద్వర్యంలో మహాత్మాగాంధీ 155 వ జయంతిని ఘనంగా నిర్వహించారు.గాంధీ విగ్రహానికి ఏఎస్ఐ పోతురాజు,ఆర్యవైశ్య సంఘ



నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఎస్ఐ పోతురాజు మాట్లాడుతూ సత్యం..అహింస ఆయుధాలుగా ఆహోరాత్రులు శ్రమించి మనకు స్వాతంత్ర్యం తీసుకువచ్చారన్నారు.జిల్లా ఆర్యవైశ్య సంఘ ఉపాధ్యక్షుడు అన్నవరపు రమేష్ మాట్లాడుతూ ఖద్దరు చూడగానే గాంధీ గుర్తుకు వస్తారన్నారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ మండల అద్యక్షుడు మునగాల రామలక్ష్మణరావు,ఆర్యవైశ్య సంఘ నాయకులు ఆలపాటి పూర్ణచంద్రరావు,తాతా సతీష్‌కుమార్,చుండూరు వెంకటరత్నం,చుండూరు రవి,మునగాల శివకోటేశ్వరరావు,సుగ్గుల సురేష్,బొల్లుశెట్టి హరీష్,సుగ్గుల క్రాంతి పాల్గొన్నారు.

# జనసేన ఆధ్వర్యంలో మహాత్మాగాంధీజీ జయంతి వేడుకలు

**నరసరావుపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మహాత్ముని సేవలు ఆదర్శనీయమని జనసేన నాయకులు అన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి అద్దేపల్లి ఆనంద్, గుప్తా శ్రీకాంత్, ఆర్కే యాదవ్, కృష్ణంశెట్టి గోవిందు, చెన్నుపల్లి సాంబ, మిరియాల వెంకట సుబ్బమ్మ, జడ శ్రావణి, రేణుక, మాధవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి వారు నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన పోరాటాన్ని వారు వివరించారు. వారు చూపిన మార్గంలో ముందుకు వెళ్తామన్నారు.

**జనసేన పార్టీ కార్యాలయంలో...**

జనసేన పార్టీ కార్యాలయంలో మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహుదూర్‌శాస్త్రీ జయంతి వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర నాయకులు సయ్యద్ జిలానీ, జి.వి.ఎస్.ప్రసాద్, వీరవల్లి వంశీ, షేక్.అద్రూఫ్, ఆళ్ళ శ్రీనివాసరావు, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, మేడిశెట్టి రామారావు, దినేష్, అచ్చుల సాంబశివరావు ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించారు. గాంధీజీ శాంతినే మార్గంగా ముందుకు వెళ్ళడం జరిగిందన్నారు. రాష్ట్ర డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ గాంధీజీ బాటలో నడుస్తారన్నారు. జనసేన పార్టీ గాంధీజీ ఆశయసాధన కొరకు కృషి చేస్తుందని తెలియజేశారు.

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం మానవ ధర్మం

## - సీఐటీయూ జిల్లా నాయకురాలు ఏవీఎన్ కుమారి

**కొల్లిపర,అక్టోబరు 2 ప్రభాతవార్త:** ఆపదలో ఉన్న వారిని ఆదుకోవటం మానవ ధర్మమని సీఐటీయూ జిల్లా నాయకురాలు ఏవీఎన్ కుమారి అన్నారు.బుధవారం మండల పరిధిలోని



బొమ్మువానిపాలెం,కొత్తూరు లంక,అన్నవరపు లంక గ్రామాల్లో సీఐటీయూ ఆద్వర్యంలో కృష్ణానది వరదలు కారణంగా నష్టపోయిన అంగన్‌వాడీ,ఆషా,మధ్యాహ్న భోజనం,పంచాయతీ కార్మికులకు సీఐటీయూ నాయకులు నిత్యవసర సరుకులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఏవీయన్ కుమారి మాట్లాడుతూ వరదల కారణంగా లంక గ్రామాల ప్రజలు బారీగా నష్టపోయారన్నారు.కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసాంబిరెడ్డి,సీఐటీయూ మండల కార్యదర్శి కోటా చంద్రశేఖర్,అంగన్‌వాడీ యూనియన్ మండల అద్యక్షురాలు నిర్మలజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి గామస్తులు కూడా సహకరించాలి : ఉపసర్పంచ్ దివ్వెల ఏడుకొండలు

**కొల్లిపర,అక్టోబరు 2 ప్రభాతవార్త:** గ్రామం అభివృద్ధి చెందాలంటే గ్రామస్తులు కూడా సహకరించాలని ఉపసర్పంచ్ దివ్వెల ఏడుకొండలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని అత్తోట గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద అధికారులు గ్రామ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడుకొండలు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభను ఏర్పాటు



చేయటం జరిగిందన్నారు. అనంతరం గ్రామ ప్రజలు వినతి పత్రం ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బొల్లిముంత వెంకటేశ్వరరావు,పంచాయతీ కార్యదర్శి శ్రీహరి,నాయకులు యర్రు వెంకయ్యానాయుడు,దాసరి నర్సయ్య,కోఠారు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

కొల్లిపర,అక్టోబరు 2 ప్రభాతవార్త: మండల కేంద్రం కొల్లిపరలో మద్యం అమ్ముతున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ కోటేశ్వరరావు తెలిపారు.వివరాలు ప్రకారం కొల్లిపరకు చెందిన బొడ్డు ఏసుబాబు శివాలయం సమీపంలో మద్యం అమ్ముతున్న సమయంలో అతని వద్ద ఉన్న 24 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేసినట్లు తెలిపారు.వీటి విలువ సుమారు రూ.3,600 ఉంటుందన్నారు.



3-10Pg5.qxd:3-10Pg5.qxd 01/01/01 6:39 AM Page 1





మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము



మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా బుధవారం ఢిల్లీలోని విజయ్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోదీ

# ఇజ్రాయెల్ తర్వాతి టార్గెట్ ఖమేనీ?





**జెరూసలెం, అక్టోబరు 2:** ఇజ్రాయెల్‌పై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణుల వర్షాన్ని కురిపించడంతో పశ్చిమాసియా నిప్పు కణికలా మారింది. ఏ క్షణాన ఏం జరుగుతుందో చెప్పలేని స్థితి నెల కొంది. ఈ దాడికి టెహ్రాన్ ఖచ్చితంగా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఇజ్రాయెల్ ప్రధాని స్వయంగా చేసిన హెచ్చరిక ఇప్పుడు సంచలనంగా మారింది. దీంతో టెల్‌అవీవ్ దేనిని టార్గెట్ చేస్తుందనే అంశం చర్చనీయాంశమైంది.

ఇజ్రాయెల్ ముందున్న ఆప్షన్లలో అణుస్థావరాల ధ్వంసం ప్రధానమైంది. టెహ్రాన్‌కు పశ్చిమ దేశాలతో ఘర్షణకు ఇవే కేంద్రబిందువు. ఇప్పుడు ఇజ్రాయెల్‌పై ఇరాన్ నేరుగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఇప్పుడు దాని అణు కేంద్రాలను లక్ష్యంగా చేసుకోవడానికి టెల్ అవీవ్‌కు అవకాశం లభించినట్లయింది. ఇజ్రాయెల్ మాజీ ప్రధాని నెఫ్తలీ బెన్నెట్ ఇదే విషయాన్ని బలంగా చెబుతూ ఎక్స్‌లో పోస్టు

## నెతన్యాహు పరోక్ష హెచ్చరిక!

చేయడం గమనార్హం. మిడిల్‌ఈస్ట్ ముఖచిత్రం మార్చేందుకు ఇదే అద్భుతమైన అవకాశం. సాధారణంగా ఇరాన్ వ్యూహాల్లో దిట్ట. కానీ. ఇప్పుడు భారీ తప్పుచేసింది. మనం ఇప్పుడు ఖచ్చితంగా ఆ దేశ అణుస్థావరాల, ప్రధాన విద్యుత్తు కేంద్రాలనుధ్వంసం చేయాలి. ఉగ్ర ఆక్టోపస్ శిరస్సును లక్ష్యంగా చేసుకోవాలి. ఇప్పటికే దాని సామ్రాజ్యం తాత్కాలికంగా నిర్వీర్యం అయింది. ఇప్పుడు శిరస్సు లక్ష్యం కావాలి అని రాసుకొచ్చారు.

మొస్సాద్ కార్యకలాపాలను అనుసరించి కొన్ని ఎక్స్ హ్యాండిల్స్ కూడా ఇరాన్‌లో భారీ విద్యుత్ కేంద్రాల వీడియోలను పోస్టుచేస్తున్నాయి. అమెరికా మాజీ డిఫెన్స్ సెక్రటరీ విలియమ్ కోహెన్ కూడా టెహ్రాన్ అణుస్థావరాలను ధ్వంసం చేయవచ్చని విశ్లేషించారు. డెమోక్రటిక్ పార్టీ ప్రతినిధి జారెడ్ మాస్కోవిట్జ్ కూడా న్యూక్లియర్ కేంద్రాలను ధ్వంసం చేయడమే సరైన పని అని అభిప్రాయపడినట్లు న్యూస్‌వీక్ పేర్కొంది. మరోవైపు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ప్రకటనను పరిశీలిస్తే ఐడిఎఫ్ దళాల గురి ఇరాన్ టాప్ లీడర్ ఖమేనీపై ఉన్నట్లు తెలుస్తోంది. నిరంకుశ పాలనను అంతంచేస్తామంటూ మొన్న ఆయన వీడియో సందేశం విడుదల చేశారు. ఆమర్నాడే ఇరాన్ క్షిపణుల దాడిచేసింది. దీనికి స్పందగా నెతన్యాహు ఇరాన్ పాకులు మా ఆత్మరక్షణ శక్తిని, మా శత్రువులపై ప్రతిదాడి చేసే సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేశారు. సిన్వార్, డెయిఫ్ ఇలానే అర్థం చేసుకోలేదు. నస్రల్లా, షుక్ర్ కూడా అలాగే వ్యవహరించారు. ఇప్పుడు ఇరాన్ కూడా ఇలానే చేస్తోంది. వారు అర్థం చేసుకొంటారు. మాపై ఎవరు దాడి చేశారో వారిపై మేం దాడి చేస్తాం అని నర్మగర్భ వ్యాఖ్యలు చేశారు. దీంతో ఇప్పుడు ఇరాన్ నాయకత్వం ఇజ్రాయెల్ రాడార్లోకి వచ్చిందని బలమైన సంకేతాలు వెళ్లాయి.

### హెజ్‌బొల్లా చీఫ్ హత్యకు నిరసనగా
# కాశ్మీర్‌లో ప్రదర్శనలు



**శ్రీనగర్, అక్టోబరు 2:** జమ్ముకాశ్మీర్‌లోని బుడగాం జిల్లాలో హెజ్‌బొల్లా చీఫ్ హసన్‌నస్రల్లా హత్యకు నిరసనగా ప్రదర్శనలు జరిగాయి. మధ్యకాశ్మీర్ జిల్లాలోని బుడగామ్ పట్టణంలో మాగమ్ మార్కెట్‌ప్రాంతంలో ఈనిరసనలు జరిగినట్లు పోలీసులు తెలిపారు. నస్రల్లా మృతికి సంతాపంగా నాలుగోరోజు పాటించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈ ఆందోళనకారణంగా కొన్ని మార్కెట్‌కేంద్రాలను కూడా మూసివేసారు. గత శనివారం నస్రల్లా హత్యకు గురికాగా ఆయన భౌతికకాయానికి అంత్యక్రియలు ఆమరుసటిరోజే నిర్వహించారు. హెజ్‌బొల్లాకు మద్దతుగా మహిళలు, పురుషులు, చిన్నారులు కూడా మెయిన్‌రోడ్లపై గుమికూడారు. నల్లజెండాలు ప్రదర్శించారు. నస్రల్లా హత్యను తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన నినాదాలుచేసారు. ఇజ్రాయెల్, అమెరికాకు వ్యతిరేకంగా నినాదాలుచేసారు. వైమానిక దాడులు నిలిపివేయాలని డిమాండ్‌చేసారు. అయితే నిరసన ప్రదర్శనలు శాంతియుతంగానే ముగిసాయి. ఎలాంటి ఉద్రిక్తతలు చోటుచేసుకోకుండా పోలీసులు బందోబస్తు చర్యలు పటిష్టం చేసారు. బుడగామ్ పట్టణంలోని మాగమ్ మారెనకట్‌లోని షాపులన్నింటినీ మూసివేసారు. ప్రస్తుతం పరిస్థితులు ప్రశాంతంగానే ఉన్నట్లు తేలింది.

## ఇరాన్‌దాడి వేళ బంకర్‌లోకి నెతన్యాహు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** ఇరాన్ దాడి వేళ ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు సంబంధించినదిగా చెబుతున్న ఓ వీడియో వైరల్‌గా మారింది. దీనిలో ఆయన వేగంగా ఓ గదిలోకి పరిగెడుతున్న దృశ్యాలున్నాయి. ఇరాన్ హైపర్‌సానిక్ క్షిపణి ఇజ్రాయెల్ గగనతలంలోకి ప్రవేశించడంతో ఆయన రక్షణకోసం బంకర్‌లోకి పరుగెడుతున్నారంటూ సోషల్ మీడియాలో ఇరాన్ మద్దతుదారులు చెబుతున్నారు. వాస్తవానికి ఈ వీడియోపై కొన్ని సంస్థలు ఫ్యాక్ట్ చెకింగ్ చేయగా మూడేళ్ల క్రితం వీడియోగా తేలింది. 2021లో ఇజ్రాయల్ పార్లమెంట్ భవన్‌లోని కారిడార్లలో ఆయన హడావుడిగా పరుగెడుతున్న దృశ్యమది. నాడు సమావేశంలో హాజరయ్యేందుకు ఆయన ఆ విధంగా వెళ్లినట్లు తెలుస్తోంది. ఇరాన్ 180 క్షిపణులను ఇజ్రాయెల్‌పై ప్రయోగించింది. ఈ యేడాది టెల్‌అవీవ్‌పై జరిపిన రెండోదాడి ఇది. చాలావరకు క్షిపణులను కూల్చివేయడంతో ప్రాణనష్టం తప్పింది. భారత్‌లోని ఇజ్రాయెల్ దౌత్య ప్రతినిధి గయ్ నిర్ మాట్లాడుతూ తాము టెహ్రాన్‌కు తగిన జవాబు ఇస్తామని వెల్లడించారు. ఒకవేళ ఇరాన్ పూర్తిస్థాయి యుద్ధం కోరుకుంటే అది దాని భారీ తప్పుగా మిగులుతుందని వ్యాఖ్యానించారు.

## రైల్వే ట్రాక్ పేల్చివేత..
### ఝార్ఖండ్‌లో దుండగుల దుశ్చర్య!

**పాట్నా, అక్టోబర్ 2:** రైలు ప్రమాదాలే లక్ష్యంగా ట్రాకులపై రాళ్లు, పేలుడు పదార్థాలు పెట్టిన ఘటనలు ఇటీవల కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఝార్ఖండ్‌లో కొందరు దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. బొగ్గు రవాణాకు వినియోగించే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చివేశారు. దీని వెనుక క్రిమినల్ ముఠాల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ఇది భారతీయ రైల్వే నెట్‌వర్క్‌లో భాగం కాదని అధికారులు వెల్లడించారు. ఝార్ఖండ్‌లోని సాహిబ్‌గంజ్ జిల్లాలో బొగ్గు రవాణాకు వినియోగించే రైల్వే ట్రాక్‌లో కొంత భాగాన్ని పేల్చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో 470 సెంటిమీటర్ల మేర ట్రాకు పేలిపోయినట్లు తెలిపారు. గోడ్డాలోని లాల్‌మాటియా నుంచి పశ్చిమ బెంగాల్ ఫరక్కాలోని తన పవర్ స్టేషన్‌కు బొగ్గును రవాణా చేసేందుకు ఈ ట్రాక్‌ను నిర్వహిస్తున్నట్లు ఎన్టీపిసి వెల్లడించింది

### ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు వద్దు: కేంద్రం

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ఇరాన్, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధంతో పశ్చిమాసియా అట్టుడుకుతోంది. ఇజ్రాయెల్‌పై ఇరాన్ భీకర దాడులు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం కేంద్ర ప్రభుత్వం ఓ కీలక ప్రకటన చేసింది. ఇరాన్‌కు అనవసర ప్రయాణాలు మానుకోవాలని సూచించింది. యుద్ధ ప్రాంతాల్లోని భద్రతా పరిస్థితులను మేము నిశితంగా పరిశీలిస్తున్నాం. భారత పౌరులు ఇరాన్‌కు అనవసరమైన ప్రయాణాలకు దూరంగా ఉండాలి. ప్రస్తుతం ఇరాన్‌లో నివసిస్తున్న వారు అప్రమత్తంగా ఉండాలి. అవసరమయితే టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలి అని కేంద్రం పేర్కొంది.



### ఉక్నా మిలిటెంట్‌ను కాల్చివేసిన ఆగంతకులు

**ఇంఫాల్, అక్టోబరు 2:** తనకుతానుగానే ఇంఫాల్ పట్టణ మిలిటెంట్ కమాండర్‌గా ప్రకటించుకున్న వ్యక్తిని గుర్తుతెలీని దుండగులు కాల్చి చంపారు. యునైటెడ్ కుకీ నేషనల్ ఆర్మీ (ఉక్నా)కుచెందిన మిలిటెంట్‌గా భావిస్తున్న ఈ కమాండర్‌ను చుర్‌చాంద్‌పూర్‌జిల్లాలోని లీషాంగ్ గ్రామంలో కాల్చివేసినట్లు తేలింది. సీఖోహావ్ హోయ్‌కిప గామృతుడిని గుర్తించారు. చుర్‌చాంద్‌పూర్ జిల్లాలోని కాప్రాంగ్‌గ్రామానికి చెందినవాడుగా గుర్తించారు. పోలీసుల వివరాలప్రకారం జిల్లాలోని తోర్బుంగ్ బంగ్లాకు 1.5 కిలోమీటర్ల దూరంలో ఈ ఘాతుకం జరిగింది. హోయ్‌కిప్ మృతదేహాన్ని చుర్‌చాంద్‌పూర్ మెడికల్‌కళాశాల మార్చురీకి తరలించారు. ఈసంఘటనకు సంబంధించి మరింత లోతుగా దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## వాంగ్‌చుక్ అరెస్టుతో హైవేపై ట్రాఫిక్ నిలిపివేత
### లే లో సోనమ్ మద్దతుదారుల నిరవధిక ఆందోళన



**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** పర్యావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్‌ను ఢిల్లీపోలీసులు అదుపులోకి తీసుకోవడంతో సింఘు సరిహద్దువద్ద ఉద్రిక్తతలు చెలరేగాయి. ఆయన మద్దతుదారులు దేశ రాజధానివైపునకు తరలివస్తున్న క్రమంలోనే ఢిల్లీపోలీసులు వాంగ్‌చుక్‌ను అదుపులోకి తీసుకోవడంలో లడక్ వాసులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. దీనితో ఒకటోనంబరు జాతీయ రహదారిపై ఆరుకిలోమీటర్ల పొడవునా అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌కు తీవ్ర విఘాతం కలిగించారు. సుమారు రెండు డజన్లకుపైగా నిరసనకారులు కర్రలు, తారుడబ్బాలను రోడ్లపై వేసారు. స్థానిక పర్యావరణపరిరక్షణకోసం కృషిచేస్తున్న వాంగ్‌చుక్‌ను అరెస్టుచేయడంపై వారు ఒక్కసారిగా భగ్గుమన్నారు.

ఫియాంగ్ పట్టణంనుంచే ఆరుకిలోమీటర్ల పొడవునా రోడ్లపై అడ్డంకులు ఏర్పాటుచేసి ట్రాఫిక్‌ను నిలిపివేసారు. దీనివల్ల పర్యాటకులకు తీవ్ర అంతరాయం కలిగింది. విదేశీ పర్యాటకులు కూడా భయాందోళనలకులోనయ్యారు. సుమారు వందకుపైగా కార్లు, 50కిపైగా ట్రక్కులు ఈ అంతరాయంలో నిలిచిపోయాయి. ఆందోళన కారులు ఎవ్వరినీ వెళ్లనీయడంలేదని దీనివల్ల తాము ఇక్కడే నిలిచిపోయామని మూడొందల మందికిపైగా పర్యాటకులు ఆందోళన వ్యక్తం చేసారు. 30మందివరకూ ఉన్న విదేశీ పర్యాటకులు ఫియాంగ్‌లోని బౌద్ధకేంద్రాన్ని సందర్శించేందుకు వచ్చారు. ట్రాఫిక్ నిలిచిపోవడంతో 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న లేహ్‌పట్టణానికి వెళ్లాలని భావించారు. కార్లలోనే తమ బ్యాగేజిని భద్రంచేసుకుని వారు కాలినడకన బయలుదేరారు. ప్రస్తుతం ఇక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని విదేశీ పర్యాటకుల గైడ్ గీల్‌హ్యాండ్ చెప్పాడు. కేవలం మిలిటరీ వాహనాలను మినహాయించి మరెఇతర వాహనాన్ని కూడా వెళ్లనీయడంలేదని ఆతడుచెప్పాడు. వాంగ్‌చుక్‌తో పాటు వందమందికిపైగా మద్దతుదారులు రాజధానికి ర్యాలీగా బయలు దేరారు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో లడక్‌ను చేర్చాలని దీనివల్ల కొన్ని గిరిజన ప్రాంతాలకు స్వయం ప్రతిపత్తి కలుగుతుందని, తమ వనరులను పరిరక్షించుకోగలగుతుతామని వాదిస్తున్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో తనతోపాటు 150 మంది మద్దతుదారులను కూడా అదుపులోకి తీసుకున్నారని, వెయ్యిమందికిపైగా పోలీసులు తమను బలవంతంగా అదుపులోకి తీసుకున్నారని, వారిలో అందరూ వృద్ధులున్నారని, 80ఏళ్లు దాటిన మహిళలుకూడా ఉన్నారని, మరికొందరు మాజీ సైనికులు కూడా ఉన్నారన్నారు. బాపూ ఘాట్‌కు శాంతియుతంగా ర్యాలీకి వెళ్లాలనే వచ్చామని, అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇదేనా మన దుస్థితి అంటూ వ్యాఖ్యలు పోస్టు చేసారు. కాంగ్రెస్ ఎంపి రాహుల్ గాంధీ కూడా వాంగ్‌చుక్‌నుఅదుపులోకి తీసుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. లడక్ భవిష్యత్తుకోసం కృషిచేస్తున్న పౌరులపై ఈ చక్ర వ్యూహం ఎందుకు మీ అహంకారానికి ఇదే నిదర్శనమని అన్నారు.

### ప్రశాంత్ కిశోర్ రాజకీయ పార్టీ
# 'జన్‌సురాజ్' ఆవిర్భావం



**పాట్నా, అక్టోబరు 2:** మాజీ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ ఎన్నికలరాజకీయాల్లోకిన ప్రవేశించారు. ఆయన పార్టీ జన్‌సురాజ్‌గ్రూప్‌ను రాజకీయ పార్టీగా ప్రారంభించారు. రానున్న బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లోను తమ పార్టీ పోటీచేస్తుందని ప్రకటించారు. ఎన్నికల సరళిని మొత్తంమార్చేసే లక్ష్యంతోనే తాను ఎన్నికల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కుల ఎన్నికల రాజకీయాలను నిర్మూలించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన చెప్పారు. గడచిన రెండేళ్లుగా ఆయన రాజకీయ పార్టీ ప్రారంభించే లక్ష్యంగా కసరత్తులుచేస్తూ వస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గడచిన రెండేళ్లుగా ఆయన పర్యటించారు.

అంతకుముందే ఈ ఏడాదిలోనే ప్రశాంత్‌కిశోర్ తాను రాజకీయ పార్టీని ప్రారంభించేందుకు సిద్ధమేనని వెల్లడించారు. తన జన్‌సురాజ్‌పార్టీని ప్రజలకు ప్రత్యామ్నాయ అస్త్రంగా మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయ పార్టీని ప్రకటించినట్లు చెప్పారు. గడచిన 25 నుంచి 30 ఏళ్లలో బీహార్ ప్రజలు ఆర్జేడి లేదా బిజెపికి ఓట్లువేస్తున్నారని, ఈ ప్రత్యామ్నాయం లేని విధానానికి తమ పార్టీ ముగింపు చెపుతుందని అన్నారు. ప్రత్యామ్నాయంగా వచ్చే తమ పార్టీ ఎలాంంటి వంశపారంపర్య పార్టీలకు చెందినది కాదని, బీహార్‌ప్రజల ఆకాంక్షలమేరకే ఆవిర్భవించిన పార్టీ అని ప్రశాంత్‌కిశోర్ వెల్లడించారు.

## రేపటి నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 2 ప్రభాతవార్త:** అక్టోబర్ 4 నుంచి ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ షార్, శ్రీహరికోట, భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఆధ్వర్యంలోని ప్రధాన కేంద్రాలలో ఒకటైన 'స్పేస్ పోర్ట్ ఆఫ్ ఇండియా' సాంప్రదాయకంగా ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను విస్తృత ప్రజానీక కార్యక్రమాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

1999లో ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలను ప్రతి ఏటా అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించాలని నిర్దేశించి 1957లో అక్టోబర్ 4న మానవుడు మొట్టమొదట తయారు చేసిన స్పుత్నిక్ అనే ఉపగ్రహాన్ని ప్రయోగించిన రోజు సందర్భంగా మరియు అక్టోబర్ 10వ తేదీ 1967లో ప్రపంచ దేశాలన్నీ అంతరిక్షాన్ని అన్వేషణకు శాంతియువమైన ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని ఒక ఒప్పందాన్ని నిర్ణయించిన రోజును ఉద్దేశిస్తూ ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా వంటి మూడు రాష్ట్రాలలో విస్తరించి ఉన్న ఏడు ఎంపిక చేసిన వేదికలలో అంతరిక్ష వారోత్సవాలు నిర్వహించనున్నారు. శ్రీహరికోటలో అక్టోబర్ 4న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. అన్ని వేదికల వద్ద ప్రజల కోసం అంతరిక్ష ప్రదర్శనలు ఏర్పాటు చేయనున్నారు.

వేడుకల్లో భాగంగా అన్ని వేదికల వద్ద విద్యార్థులకు రాత క్విజ్, డ్రాయింగ్, ఎలక్యుషన్ పోటీలు నిర్వహిస్తు న్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల ప్రమే యంతో ఎగ్జిబిషన్లు, వివిధ పోటీలు, వాక్ ఫర్ స్పేస్ వీక్ వంటి కార్యక్రమాలు అక్టోబర్ 4 నుంచి 10వ తేదీ వరకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అక్టోబర్ 4న శ్రీహరికోటలోని ఎంఆర్ కురుప్పు ఆడి టోరియంలో అంతరిక్ష వారోత్సవాలు ప్రారంభ మవుతాయి. నెల్లూరులోని నారాయణ ఇంజనీ రింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, తిరుపతిలోని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, వెంకటేశ్వర ఇంజనీరింగ్ కాలేజిలలో 5, 7 తేదీలలో, భీమవరంలోని విష్ణు స్కూల్లో 6, 7 తేదీలలో, నరసారావుపేటలోని నరసారావుపేట ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, కడపలోని కెఎస్‌ఆర్‌ఎం ఇంజనీరింగ్ కాలేజిలో 7, 9 తేదీలలో, దండిగల్‌లోని గాంధీగ్రం రూరల్ ఇన్‌స్టిట్యూట్‌లో 8, 9 తేదీలలో, ధర్మపురిలోని పచముత్తు వుమన్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో 7, 9 తేదీలలో, బర్‌గార్‌లోని వికాష్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్‌లో 4, 6 తేదీలలో ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ఆయా వేదికలపై జరిగే ప్రదానోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేస్తారు.

## వరదనీటిలో దించేసిన ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్
### పైలట్ ముందస్తు అంచనాలపై అధికారుల ప్రశంసలు



**పాట్నా, అక్టోబరు 2:** బీహార్‌లోని వరదపీడిత ప్రాంతాలకు వరదసాయం పాకెట్లు సరఫరా చేస్తున్న వాయుసేన హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ కావాల్సి వచ్చింది. అతిపెద్దప్రమాదం నుంచి చాకచక్యంగా పైలట్లు తప్పించారని ఈ సందర్భంగా వైమానికరంగ నిపుణులు పేర్కొంటున్నారు. పైలట్ ముందస్తుగానే ప్రమాదాన్ని ఊహించి నీళ్లలోకి హెలికాప్టర్‌ను దించేయడంతో అతిపెద్దప్రమాదం తప్పిందని అధికారులు ప్రశంసించారు. కాగా హెలికాప్టర్‌లో ఉన్న నలుగురు వాయుసేన సిబ్బంది సురక్షితంగా బయటకు వచ్చేసారు.

దర్భంగా ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచి బయలుదేరిన ఈ హెలికాప్టర్ ముజఫరాపూర్ సమీపంలోని నయాగాంవ్ వద్దనీళ్లలో విధిగా దిగిపోవాల్సి వచ్చింది. వరదనీటిలో హెలికాప్టర్ వెనుక సగభాగం నీటిలోనే నిండిపోయింది. ఉపద్రవ కట్టడి సంస్థ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రత్యాయఅమృత్ మాట్లా డుతూ పైలట్ వివేకం వల్లనే అతిపెద్ద ప్రమాదం నుంచి బయట పడినట్లు చెప్పారు. ఇంజన్‌లో సాంకేతికలోపం తలెత్తినట్లు గుర్తించిన పైలట్ ముందస్తుగానే రక్షణ చర్యలుప్రారంభించి కనిపిస్తున్న వరదనీటిలోకి దించేసాడు. మొత్తం నలుగురినీ సమీప ఆసుపత్రికి తరలించారు.

## 'జాట్' ఓటుబ్యాంకుపైనే ప్రధాన పార్టీల ఫోకస్!



**చండీఘర్, అక్టోబరు 2 :** హర్యానాలోని 90 అసెంబ్లీ స్థానాల్లో ఎన్నికల పుణ్యమా అని జాట్ ఓటర్లను ఆకట్టుకునేందుకు ప్రధాన రాజకీయ పార్టీలన్నీ తాపత్రయపడుతున్నాయి. చిన్న రాష్ట్రంలో జాట్ సామాజికవర్గం అన్ని పార్టీలను ప్రభావితం చేస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. 1966లో పంజాబ్‌నుంచి వేరుపడి ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించినప్పటినుంచి కూడా జాట్ ఓటర్లు హర్యానాలో కీలకపాత్ర పోషిస్తున్నారు. అయితే ఒబిసిలకంటే కొంతమేర తక్కువే ఉన్న ఈ సామాజికవర్గం జనతా హయాంలో మాజీ డిప్యూటిప్రధాని దేవీలాల్ హయాంనుంచి ప్రాధాన్యం పెంచుకోగలిగింది. చౌతాలాలకు ఇప్పటికీ హర్యానాలో పట్టున్న రాజకీయ కుటుంబంగా పేరుంది. ఎన్నికల ఫలితాలు వెల్లడిలో జాట్ వర్గం ఓట్లు కీలకంగా మారతాయి. ఒబిసిలు, ఎస్సీ ఓట్లకంటే ఇపుడు ప్రత్యక్ష ఎన్నికల్లో వీరి ప్రాబల్యం ఎక్కువ కనిపిస్తోంది. ఇపుడు బిజెపి ప్రతిపక్షంలోని కాంగ్రెస్ ఇతర పార్టీలకు అన్నింటికీ జాట్ ఓట్లే కీలకం అయ్యాయి. ఈ ఎన్నికల్లో జాటవర్గం, జాట్ వ్యతిరేకవర్గంగా విడిపోయి పనిచేసున్నాయి. కులం మతం ప్రాంతాలకు అతీతంగా అగ్నిపథ్ స్కీమ్, పాత పింఛన్‌వ్యవస్థ పునరుద్ధరణ, నిరుద్యోగం ప్రభుత్వ ఉద్యోగాలు, వృద్ధాప్య పింఛన్లు, నెలవారీ మహిళలకు ఆర్థికసాయం, శాంతిభద్రతల పర్యవేక్షణ వంటివి ఇపుడు ఈ వర్గాల్లో కీలకంగా పనిచేస్తున్నాయి. రైతులు జాతీయ స్థాయిలోనిర్వహించిన నిరవధిక ఆందోళనలో హర్యానా రైతులు కూడా కీలకపాత్రపోషించారు. అందువల్లనే ఇపుడు పదేళ్ల పాలనలో బిజెపికి ప్రభుత్వ వ్యతిరేకత సవాల్‌గా మారుతోంది.

రైతు చట్టాలను ఉపసంహరించుకున్నప్పటికీ ఆనిరసన సెగలు మాత్రం బిజెపిని వెంటాడుతూనే ఉన్నాయి. మాజీ హోంమంత్రి అంబాలా కంటోన్మెంట్ అభ్యర్థి అనిల్‌విజ్, నారాయణ్‌ఘర్ అభ్యర్థి పవన్ సైనీ, మల్లానా అభ్యర్థి సంతోష్ శార్వాన్, నర్వాణా అభ్యర్థి క్రిషన్‌బేడీ, తోహానా అభ్యర్థి దేవేందర్ బబ్లి, ఉక్లానా అభ్యర్థి అనూక్‌ధనక్‌లకు రైతులనుంచి ఎన్నికల ప్రచారంలో తీవ్ర నిరసన కూడా ఎదురయింది. అలాగే రెజ్లర్ల నిరసన కూడా బిజెపికి సమస్యలు తెచ్చిపెడుతోంది. వినేష్ ఫొగట్; సాక్షి మాలిక్, భజరంగ్ పూనియాలు రెజ్లింగ్ సమాఖ్య చీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్‌పై నిరవధిక నిరసన తెలిపిన సంగతి తెలిసిందే. మరోపక్క ఈ చిన్న రాష్ట్రంనుంచి ఆర్మీలోకి అనేక మంది వెళుతున్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన అగ్నివీర్ పథకం వీరికి గండంగా మారింది. ఇది కేవలం తాత్కాలిక పథకంగానే వారు భావిస్తున్నారు. పారామిలిటరీ, ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్య తలుంటాయని ప్రభుత్వం వారికి నచ్చచెపుతూ వస్తోంది. ఇక బ్రాహ్మణ, ఎస్సీ ఓబిసి కూటమి, నాన్‌జాట్ ఓటుబ్యాంకు ఇపుడు ఎన్నికల్లో నిర్ణయాత్మక ఓటర్లుగా నిలిచారు. బిజెపి ఇపుడు జిటిరోడ్ బెల్ట్, దక్షణ హర్యానాపై ఫోకస్ పెంచింది. లోక్‌సభ ఎన్నికల్లో ఈప్రాంతంలో అంతగా రాణించలేదు. జెజెపి, ఎఎస్పీ, ఐఎన్ఎల్డీ, బిఎస్‌పిలకు ఈప్రాంతం కీలకంగా ఉంది. గురుగ్రామ్, ఫరీదాబాద్; భివాని మహేంద్రఘర్ నియోజక వర్గాల్లో మొత్తం 27 స్థానాలున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో ఈమూడు సెగ్మెంట్లలోను బిజెపి గెలిచింది. ఇపుడుఒబిసి ఓట్లను సమీకరించు కోవడంలో బిజెపి తలమునకలవుతోంది. ఇందుకోసమే ఒబిసి నేత నాయబ్‌సింగ్‌సైనీని ముఖ్యమంత్రిని చేసింది. ఒబిసి కులాలపరంగా మద్దతు సాధించవచ్చున్న భావనతో ఉంది. మరోపక్క బిజెపి, కాంగ్రెస్‌లకు తిరుగుబాటు అభ్యర్థుల బెడద కూడా ఎక్కువగా ఉంది. సుమారు 20 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెబెల్స్ బెడద కనిపిస్తోంది.

3-10Pg6exHMNWJQE.qxd:3-10Pg6exHMNWJQE.qxd 01/01/01 8:53 AM Page 1



# పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తాం



## - పారా ఒలింపిక్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచిన షేక్ అర్షద్‌కు అభినందన

**మంగళగిరి,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి కృషిచేస్తామని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉండవల్లిలోని నివాసంలో ఎవెుఫ్ ఫౌండర్ ఆదిత్య మెహతా నేతృత్వంలో పారా క్రీడాకారులు మంత్రి లోకేష్‌ను కలిశారు.

ఇటీవల ప్యారిస్‌లో నిర్వహించిన పారాలింపిక్ ్సలో పాల్గొని అధ్భుత ప్రతిభ కనబరిచిన షేక్ అర ్షద్‌ను ఈ సందర్భంగా మంత్రి అభినందించారు.

రాష్ట్రంలో పారా క్రీడల అభివృద్ధికి మద్దతుగా నిలుస్తామన్నారు.

# మాజీ ఎంపి నందిగం సురేష్ బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో ముగిసిన వాదనలు

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి:**టీడీపి కేంద్ర కార్యాలయంపై దాడ ఇకేసులో అరెస్ట్ అయ్యి జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న బాపట్ల మాజీ ఎంపీ, వైసిపీ నేత నందిగం సురేష్,మరో నిందితుడు అవుతు శ్రీనివాసరుడ్డి బెయిల్ పిటీషన్లపై హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. పోలీసుల తరపున సీనియర్ న్యాయవాది సిథ్థార్థ లూథ్రా,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ వాదనలు వినిపించారు. దర్యాప్తు కీలక దశలో ఉన్న ఈ సమయంలో బెయిల్ ఇస్తే ప్రతికూల ప్రభావం చూపుతుదని,దాడి ఘటనలో సురేష్ పాత్ర ఉందని, ఘటన జరిగినపుపడు అక్కడే ఉన్నారని ప్రత్యక్ష సాక్షులు,సహ నిందితులు వాంగ్మూలం ఇచ్చారని తెలిపారు. సురేష్ సెల్‌ఫోన్‌ను అప్పగించాలని పోలీసులు కోరినా ఇవ్వలేదని చెప్పారు.సురేష్‌కు నేరచరిత్ర ఉందని, మేజిస్ట్రేట్ కోర్టులో పీటీ వారెంట్ పెండింగ్‌లో ఉందని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు. వారి బెయిల్ పిటీషన్‌ను కొట్టివేయాలని కోరారు. పిటీషనర్ల తరపున సీనియర్ న్యాయవాదులు సిథ్థార్థ దవే,పొన్నవోలు సుధాకర్‌రెడ్డి,పి.వీరారెడ్డి వాదనలు వినిపించారు. రాజకీయ ప్రతీకారంతో పిటీషనర్లపై కేసు పెట్టారని, ఇప్పటికే పోలీసు కస్టడీలో వారిపై విచారణ ముగిసిందన్నారు. ఇంకా జైలులో ఉండాల్సిన అవసరం లేదని, బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో ఈ నెల 4న తీర్పు వెల్లడించనున్నట్లు న్యాయమూర్తి జస్టిస్ వీఆర్‌కె కృపాసాగర్ తెలిపారు.

# గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డి మూడు రోజుల ఎసిబి కస్టడీకి కోర్టు అనుమతి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:** గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకటరెడ్డిని కస్టడీకి ఇవ్వాలన్న పిటిషన్‌పై మంగళవారం ఏసీబీ కోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో వెంకటరెడ్డిని మూడు రోజుల పాటు ఏసీబీ అధికారుల కస్టడీకి కోర్టు అనుమతి నిచ్చింది. ఈ మేరకు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. గనుల శాఖలో జరిగిన అవినీతి, అక్రమాలపై కేసు నమోదు చేసిన ఏసీబీ అధికారులు సెప్టెంబరు 26న హైదరాబాద్‌లో ఆయనను అరెస్టు చేశారు. అనంతరం ఆయనను విజయవాడ ఏసీబీ కోర్టులో హాజరుపర్యగా న్యాయమూర్తి ఆయనకు రెండు వారాలు పాటు రిమాండ్ విధించారు.

కాగా, వెంకటరెడ్డిని ఏడు రోజుల పాటు కస్టడీకి తీసుకుని విచారించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఏసీబీ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన ఏసీబీ కోర్టు న్యాయమూర్తి బుధవారం నుండి మూడు రోజుల పాటు ఏసీబీ కస్టడీలోకి తీసుకుని విచారించేందుకు అనుమతి నిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# సుప్రీంకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!

## -లడ్డూలకు కల్తీనెయ్యి ఘటనపై నేడు ఏం జరుగుతుందో..
## -'సిట్' కొనసాగించి దర్యాప్తు ముందుకు కదిలిస్తారా?

**తిరుమల,అక్టోబర్ 2ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ దేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూల తయారీలో జంతువుల కొవ్వునూనెతో కల్తీనెయ్యి వాడారనే వివాదంపై విచారణ చేయాలా!అవసరం లేదా!?అనే అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం గురువారం(నేడు) వెలువడించనున్న తీర్పు పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ కల్తీనెయ్యికేసులో సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువడిస్తుందోనని అటు శ్రీవారి భక్తులు ఇటు టిటిడి ఉద్యోగుల్లో ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే ఈ కల్తీనెయ్యిఘటన అంశంపై లోతుగా అధ్యయనం చేసి, విచారణ చేయాలని 9మంది పోలీసు అధికారులతో సిట్ బృందం ఏర్పాటైంది. ఈ బృందం గత శనివారం నుండి సోమవారం వరకు వరుసగా మూడురోజులు దర్యాప్తును వేగవంతంచేసింది. "సిట్"లోని గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి,సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథజెట్టి, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు జి.సీతారామారావు, జె.శివనారాయణస్వామి, టి.సూర్యనారాయణ, అన్నమయ్యజిల్లా ఎస్‌బి సిఐ సత్యనారాయణ, ఎన్టీఆర్‌జిల్లా సిఐ కె.ఉమామహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సిఐ ఎం.సూర్యనారాయణ మూడు బృందాలుగా విడిపోయి విచారణ సాగించారు. సోమవారం ఈ అంశంపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలతో సిట్ విచారణకు తాత్కాలిక బ్రేక్ పడింది. ఇప్పుడు ఇదే అంశంపై గురువారం సుప్రీంకోర్టు ఎలాంటి నిర్ణయం వెలువడించ నుంది!కల్తీనెయ్యిఘటనపై దర్యాప్తుకు ముందుకు వెళ్ళమనే ఆదేశిస్తుందా,లేక కల్తీఘటనపై



ఆధారాలు సమర్పించి ఆ తరువాత బాధ్యులైన వారిని గుర్తించాలని తీర్పునిస్తుందా అనేది స్పష్టం కానుంది. ఇప్పటికే కల్తీనెయ్యి అంశంలో జంతువుల కొవ్వునూనె వాడారని, ఇతర ఆహారపదార్థాలతో తీసిన నూనె కలిపారనే ప్రధాన ఆరోపణలు. ఈ కేసు విచారణలో బిగ్‌ట్విస్ట్ నెలకొంది. కల్తీనెయ్యి సరఫరాలో కీలక సూత్ర,పాత్ర ధారులు ఎవరో తేల్చేపనిలో నిమగ్నమైన సిట్‌కు మంగళవారం ఉదయానికి బ్రేక్ పడింది. నేడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవ్వనున్న తీర్పు ఆధారంగా కల్తీనెయ్యి ఘటనపై ఇప్పటికే రంగంలోకి దిగి విచారణ చేపట్టిన "సిట్" బృందం కొనసాగించాలా?వారితోనే దర్యాప్తు చేయాలా?స్వయంప్రతిపత్తసంస్థ(సిబిఐగానీ, సిట్టింగ్ జడ్జితో)తో విచారణ చేయించనుందా అనేది స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై దృష్టి సారించి వివరాలు సేకరించారు. ఇప్పుడు తిరుమలలో దేవుని లడ్డూల తయారీలో నాణ్యతతో నెయ్యి వినియోగిస్తుండటంతో 3.50లక్షల లడ్డూలు రుచిగా, నాణ్యతగా ఉన్నాయని లక్షలాదిమంది శ్రీవారి భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో కల్తీనెయ్యి కారణంగానే లడ్డూల నాణ్యత లేదని, రుచి తగ్గిందనే భక్తులు ఆరోపణలు,ఫిర్యాదులు లెక్కకు మించి లేకపోలేదు. ఈ దశలో సుప్రీంకోర్టు ధర్మాసనం చేసే ప్రకటనపై కేసు ముందుకు కదలనుంది.

# బావ కళ్లలో ఆనందం చూడడం కాదమ్మా.. పురందేశ్వరీ.. భక్తుల కళ్లలో ఆనందం చూసేలా పనిచేయాలి : రోజా

**నగరి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** బావ కళ్ళలో ఆనందం చూడడం కాదమ్మ పురంధేశ్వరి భక్తుల కళ్ళలో ఆనందం చూసేలా పని చేయాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ మంత్రి రోజా అన్నారు. కోర్టు తీర్పు నేపథ్యంలో పురంధేశ్వరి చేసిన వ్యాఖ్లపై ఆమె బుధవారం మీడియాతో ఈ మేరకు స్పందించారు. ఆమె మాటలు వింటుంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, టీడీపీ అధ్యక్షురాలు అర్థం కావడం లేదన్నారు. కూటమి ప్రభుత్వానికి చెందిన లాయరు కోర్టులో అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకపోవడంతోనే కోర్టు ఆధారాలు లేకుండా పవిత్రమైన తిరుమల లడ్డులప్రతిష్ట దిగజార్చేలా బహిరంగ ప్రకటనలు ఎలా చేస్తారని సీఎంను ప్రశ్నించడం జరిగిందన్నారు. ప్రెస్ మీట్లు పెట్టి పదే పదే లడ్డుల గురించి మాట్లాడిన చంద్రబాబు, లోకేష్, పవన్‌కల్యాణ్ ఎందుకు కోర్టులో మాట్లాడలేదన్నారు. తప్పు చేసిన బావను వెనకేసుకు వచ్చే ఆవిడకు 140 కోట్ల హిందువుల మనోభావాలు దెబ్బతీసిన చంద్రబాబు ప్రకటనలో నిజనిజాలు ఎంతుందో బీజేపీ పెద్దల సహకారంతో కనిపెట్టాల్సిన బాధ్యత లేదా అని



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రోజా

ప్రశ్నించారు. తప్పు చేసిన వారిని గుర్తించి వారిని శిక్షించాలని తిరుపతికి చెందిన అమ్మాయిగా కోరుతున్నానన్నారు. సినిమా షూటింగ్‌లా రోజుకో వేషం వేసుకుని హిందూ మనోభావాలు పవన్ కల్యాణ్ దెబ్బతీస్తున్నారన్నారు. ఏ రోజు హిందువుల గురించి మాట్లాడని ఆయన నేడు చంద్రబాబు డ్రామాలో మీరు పాలు పంచుకుంటూ ఇలా ప్రవర్తిస్తున్నారన్న సందేహం వ్యక్తమవుతుందన్నారు. తప్పు చేశారు కాబట్టే దేవుడు ప్రాయశ్చిత దీక్ష ఆయనచేత చేయిస్తున్నాడన్నారు. ఆయన ఎన్నికల ముందు మాట్లాడిన మాటలకు ఇప్పటి మాటలకు పొంతన లేదన్నారు. భిన్నమైన ప్రకటనలు చేసిన టీటీడీ ఈవోను కూడా విధుల నుంచి తప్పించి విచారించాలన్నారు. అలాగే నెయ్యి కొనుగోలు కమిటీలో ఉన్న వారికి కూడా నోటీసులు ఇచ్చి విచారించాలన్నారు. ఇంత జరుగుతుంటే విజిలెన్స్ అధికారులు ఏం చేస్తున్నారని వారిని కూడా విచారించాలన్నారు. నేడు చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ప్రతిపక్షంలో లేరని అధికారంలో ఉన్నారని ఆధారాలు ఆరా తీసి విచారించాల్సింది పోయి ప్రెస్ మీట్లు పెట్టి జగనన్నను అభాసుపాలు చేయాలని వారు చేసిన ప్రయత్నం రివర్స్ ఫైర్ అయిందన్నారు. ఇకనైనా ఆ గ్రామాలు ఆపి సీబీఐ విచారణకు మేము సిద్ధం అని చంద్రబాబు, పవన్‌కల్యాణ్, పురంధేశ్వరి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.

# జోగి రమేష్ బంధువులమంటూ జెసిబిని గుంజుకున్నారు

## - మంత్రి నారా లోకేష్ 39వ రోజు ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు

**మంగళగిరి,అక్టోబర్ 2,ప్రభాతవార్త :** ప్రజా ప్రభుత్వం ప్రతి ఒక్కరికీ అండగా ఉంటుందని,ఎవరూ అధైర్యపడొద్దని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ ప్రజాదర్భార్‌కు తరలి వచ్చిన ప్రజలకు భరోసా ఇచ్చారు.ఉండవల్లిలోని నివాసంలోమంత్రి నారా లోకేష్ 39వ ప్రజాదర్బార్ కు తరలివచ్చారు.ఆయా విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు.



--చేనేత కార్మికుడినైన తాను మగ్గంనేస్తూ జీవనం సాగిస్తున్నానని,అయితే ఇటీవల సంభవించిన వరదలకు మగ్గం దెబ్బతిని నష్టపోయానని మంగళగిరి రత్నాల చెరువుకు చెందిన ఎం.వీరాంజనేయులు మంత్రి లోకేష్‌ను కలసి ఆవేదన వ్యక్తంచేశారు.మగ్గం కోల్పోయిన కార్మికులకు ప్రభుత్వం రూ.25వేలు అందించిందని,అయితే తనది స్టాండ్ మగ్గం కావడంతో పరిహారం అందలేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.విచారించి తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

--ఉద్యోగం పేరుతో లక్ష వసూలు చేసి మోసం చేసిన కురగంటి జాన్‌పై తగిన చర్యలు తీసుకోవాలని తాడేపల్లికి చెందిన జ్యోతుల మహేష్‌బాబు ఫిర్యాదు చేశారు.నగదు తిరిగి చెల్లించకపోగా భౌతిక దాడులకు పాల్పడుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు.విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. --జోగి రమేష్ బంధువుల మంటూ జేసిబిని లాక్కున్నారు.

మాజీమంత్రి జోగి రమేష్ పేరు చెప్పి అద్దెప్రాతిపదికన తాను ఇచ్చిన జేసిబిని వైసీపీ నేతలు బలవంతంగా స్వాధీనం చేసుకోవడంతో పాటు అద్దె కూడా ఎగ్గొట్టారని ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీం పట్నం మండలం,కొండపల్లికి చెందిన తలారి రంగారావు మంత్రి నారా లోకేష్‌ను కలసి ఫిర్యాదు చేశారు.వైసీపీ పాలనలో టాటా హిటాచీ ఎక్స్‌కవేటర్‌ను అప్పటి జి.కొండూరు వైసీపీ ఎంపిపి వేములకొండ తిరుపతిరావు,ఎంపిటీసి వేములకొండ సాంబశివరావుకు అద్దెకు ఇచ్చాను.కొంతకాలం బాగానే అద్దె చెల్లించిన సదరు వ్యక్తులు,..అనంతరం అప్పటి మంత్రి జోగి రమేష్ బందువులమంటూ బెదిరించడంతోపాటు కులంపేరుతో దూషించి ఎక్ ్సకవేటర్ ను మా నుంచి బలవంతంగా గుంజుకున్నారు.వీరి దురాగతాలు భరించలేక ప్రాణభయంతో ఇల్లు వదిలి పారిపోయాం,

# మహాత్ముడు మన గాంధీజీ

## - మంత్రి పార్థసారధి

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిధి:**:సత్యమే ఆయుధంగా భారత దేశాన్ని దాస్యశృంఖలాలు నుండి విడిపించిన మహాత్మాగాంధీ తరతరాలకు ఆదర్శనీయం రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. గ్రామ స్వరాజ్యంతో బంగారు భారతావనికి ఆయన వేసిన బాటలో అందరం పయనిద్దాం . దేశ ప్రగతికి స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిన పూనుదాం. విశాల భారతదేశానికి విలువలతో కూడిన పునాదులు వేసిన ఆ మహనీయునికి ఇవే మా నివాళులని . రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి. అన్నారు.

# పెనుకొండలో ఉషాశ్రీ చరణ్‌కు ఎదురుగాలి

## - వైఎస్సార్సీ కుమ్ములాటలు - మాలగుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య కోల్డ్ వార్
## - పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి కోసం తీవ్ర పోటీ - రెండు వర్గాలైన కార్యకర్తలు

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** శ్రీ సత్యసాయి జిల్లా వైసీపీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు సొంత పార్టీలో ఎదురుగాలి వీస్తోంది. పార్టీ కార్యకర్తలే రెండు వర్గాలు అయిపోయాయి. మాజీ మంత్రులు ఉషాశ్రీ చరణ్, మాలగుండ్ల శంకర్‌నారాయణ మధ్య అనుకున్న అంతర్గత విబేధాలే. మాజీ మంత్రి శంకర్‌నారాయణ, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పదవి వైసీపీ తరపున ఆశిస్తున్నారు. ఇందులో భాగంగా మండల స్థాయిలో తన వర్గీయులతో సమావేశాలు పెట్టి మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్‌కు వ్యతిరేకంగా మాలగుండ్ల పావులు కదుపుతున్నట్లు తెలియవచ్చింది. పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఇతర పార్టీ పెద్దల వద్దకు వెళ్లి నియోకవర్గ ఇన్‌చార్జ్ పదవి శంకర్‌నారాయణకే ఇవ్వాలని పార్టీ కార్యకర్తల ద్వారా ఒత్తిడి తెప్పించాలని యత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా సోమందేపల్లి, గోరంట్ల తదితర మండలాల్లో శంకర్‌నారాయణ వర్గీయులు రహస్యంగా సమావేశం నిర్వహించినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో మాజీ మంత్రి ఉషాశ్రీ కూడా తనదైన శైలిలో ముందుకెళ్తున్నారు. అసమతి కార్యక్రమాలకు తెరలేపుతున్న వారిలో మండలానికి ఒకరిని అయినా పార్టీ రాష్ట్ర నాయకత్వం ద్వారా సస్పెండ్ చేయాలని ఉషాశ్రీ చరణ్ యోచిస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇదే సమయంలో ఒకవైపు శంకర్‌నారాయణ, మరోవైపు ఉషాశ్రీచరణ్‌లు నియోజకవర్గంలో పట్టు పోకుండా ఉండేందుకు అవకాశం దొరికినప్పుడల్లా మండలంలో పర్యటిస్తూ కార్యకర్తలను పరామర్శిస్తున్నట్లు తెలియవచ్చింది. గత ఎన్నికల్లో పెనుకొండ నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా ఉషాశ్రీచరణ్ దాదాపు 34వేల పైచిలుకు ఓట్లతో ప్రస్తుత రాష్ట్ర మంత్రి సవిత చేతిలో దారుణంగా ఓడిపోయింది. రాష్ట్రంలో మైనార్టీ స్థానాల్లో వైసీపీ ఓడిపోయింది. ఇక్కడ కూడా ఓడిపోయాం అని భావించినా ఓటమి నుంచి గుణపాఠలు నేర్చుకునే స్థితిలో వైసీపీ నేతలు ఉన్నట్లు లేదు. అందుకు పెనుకొండ నియోజకవర్గమే ఉదాహరణ, వైసీపీలో ఉన్న మాజీ మంత్రులు మాడుగుల మాల గుండ్ల శంకర్‌నారాయణ, ఉషాశ్రీ చరణ్ మధ్య అంతర్గతంగా పచ్చగడ్డి వేస్తే భగ్గు మను విధంగా అంతర్గత విభేదాలు కనిపిస్తున్నాయి. ఇద్దరు నేతలు కురువ సామాజిక వర్గం వారే. ఇద్దరూ పెనుకొండ నియోజకవర్గం వైసిపి ఇన్‌చార్జ్ కోసం గట్టిగా పోటీపడుతున్నారు. పార్టీ అధినాయకత్వం ఉషాశ్రీ చరణ్‌కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు, పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డితో మంచి సంబంధాలు ఉన్న చిత్తూరు జిల్లాకు చెందిన పార్టీ ముఖ్యుల అండదండలు ఉషాశ్రీ చరణ్‌కు ఉన్నట్లు ప్రచారం





సాగుతోంది. పార్టీ నాయకత్వం పెనుకొండలో గ్రూపు తగాదాలు తగ్గేందుకు, పార్టీ బలోపేతం కోసం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మాలగుండ్ల శంకర్‌నారాయణ2014 ఎన్నికల్లో వైసీపీ తరుపున పెనుకొండ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. 2019లో మళ్లీ అదే స్థానం నుంచి వైసీపీ తరపున పోటీ చేసి గెలుపొంది, రాష్ట్ర క్యాబినెట్‌లో మూడేళ్ల మంత్రి అయ్యారు. 2024 ఎన్నికల్లో అనంతపురం లోక్ సభ నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం మళ్లీ పెనుకొండ నుంచి చక్రం తిప్పాలని శంకర్‌నారాయణ యోచిస్తున ఆనరు. ఉషాశ్రీచరణ్ 2019 ఎన్నికల్లో కళ్యాణదుర్గం స్థానం నుంచి వైసీపీ తరుపున గెలుపొందారు. ఈమె కూడా శంకర్‌నారాయణ తర్వాత రెండేళ్ల రాష్ట్ర క్యాబినెట్‌లో మంత్రిగా చక్రం తిప్పింది. 2024 ఎన్నికల్లో పెనుకొండ నుంచి వైసీపీ తరుపున పోటీ చేసి ఓడిపోయింది.

# దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,అక్టోబరు 2,ప్రభాతవార్త** దసరా ఉత్సవాల సందర్భంగా ఆనవాయితీ ప్రకారం అమ్మవారికి నగర పోలీస్ కమీషనర్ రాజశేఖర బాబు దంపతులు బుధవారం పట్టు వస్త్రాలను సమర్పించారు. నేటి నుండి ఈ నెల 12 వరకు ప్రతిష్టాత్మకంగా జరిగే దసరా శరన్నవరాత్రి ఉత్సవాల వేడుకలను పురస్కరించుకొని పోలీస్ వారి ఆడపడుచు అయిన అమ్మవారికి అనాదిగా వస్తున్న ఆనవాయితీ ప్రకారం సాంప్రదాయం నేపథ్యంలో చీర,సారెను సిపి దంపతులు సమర్పించారు. తొలుత కమీషనర్ దంపతులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో రావి చెట్టు వద్ద ప్రత్యేక పూజాదికాలను నిర్వహించారు. అనంతరం మేళతాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుతో అమ్మవారికి చీర,సారెను తీసుకొని దుర్గమ్మ గుడికి వెళ్ళారు. ఈఓ కెఎస్ రామారావు,ఆలయ వైదిక కమిటీ వారు నగర పోలీస్ కమీషనర్ దంపతులను సాదరంగా ఆహ్వానం పలికి పరివేట్టం పలికి వేద పండితుల మంత్రోఛ్ఛారణాల నడుమ ఆయన సతీసమేతంగా అమ్మవారికి పట్టు వస్త్రాలను సమ ర్పించారు. డిసిపిలు గౌతమి పాలి,ఉదయరాణి,ఉమామహేశ్వరరాజు,కృష్ణమూర్తి నాయుడు, ఏడిసిపిలు,ఏసిపిలు, సిఐలు,ఎస్ఐలు, పోలీస్ అధికారులుకుటుంబ సభ్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పిస్తున్న దృశ్యం

# ఖండాంతరాలు దాటి అవార్డు తీసుకున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



మాట్లాడుతున్న అమిలినేని సురేంద్రబాబు

**అనంతపురం, అక్టోబర్ 2 ప్రభాతవార్త బ్యూరో** ప్రముఖ నిర్మాణ సంస్థ అధినేత కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ప్రతిష్టాత్మకమైన అవార్డును బుధవారం అందుకోవడం విశేషం. అక్టోబర్ 2న భారత జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎన్నారై వెల్ఫేర్ సొసైటీ వారు యూకెలోని ప్రపంచప్రఖ్యాతి గాంచిన ఆక్స్ ఫర్డ్‌యూనివర్సిటీ మ్యూజియంలో అక్టోబర్ 2 బుధవారంన గ్లోబల్ ఇండియన్స్ వారికి అందించే ప్రతిష్టాత్మకమైన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డును కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు అందుకున్నారు. యుకెలో ప్రతి సంవత్సరం గాంధీ జయంతి రోజు మహాత్మా గాంధీ లీడర్‌షిప్ అవార్డును ప్రధానం చేస్తారు. అందులోభాగంగానే బుధవారం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకి ఈ అవార్డు అందజేశారు. ఎందరో మేధావుల మధ్యన మహాత్మా గాంధీ లీడర్ షిప్ అవార్డు ఎమ్మెల్యే సురేంద్రబాబు అందుకున్నారు. ఎమ్మెల్యేగా అవార్డు రావడంతో కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున ఆనరు. తన నిర్మాణ సంస్థ ద్వారా ఒకవైపు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ మరోవైపు సేవా కార్యక్రమాలు చేస్తూ వచ్చారు. ప్రస్తుతం ఎమ్మెల్యే హోదాలో కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని ఒక ఆదర్శవంతంగా అభివృద్ధి చేసి పేరు తెచ్చుకోవాలని సురేంద్రబాబు యోచిస్తున్నారు.



కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌కు దుర్గమ్మచిత్రపటం అందజేస్తున్న దృశ్యం

# నేడు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ

**విజయవాడ అక్టోబరు 2 ప్రభాతవార్త ప్రతినిది:**దసరా ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లన్ని పూర్తి చేసి భక్తులకు సౌకర్యాలందించడానికి సర్వం సిద్ధం చేసినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు వెల్లడించారు. విజయవాడలోని ఇంద్రకీలాద్రి మహామండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ సామాన్యభక్తులకు మొదటి ప్రాధాన్యతగా ఏర్పాట్లు చేశామన్నారు. మొదటిరోజు గురువారం 3వ తేదీ దుర్గమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తారన్నారు. భక్తులకు ఉదయం 9 గంటలనుండి దర్శనం ప్రారంభమవుతుందన్నారు. రాత్రి 11 గంటల వరకు దర్శనం చేసుకోడానికి ఏర్పాట్లు చేశామన్నారు. రెండవరోజు శుక్రవారం 4వ తేదీన శ్రీ గాయత్రి దేవిగా, శనివారం 5వ తేదీ శ్రీ అన్నపూర్ణా దేవిగా, ఆదివారం 6వ తేదీ శ్రీ లలిత త్రిపుర సుందరీ దేవి, సోమవారం 7వ తేదీ మహాచండీదేవిగా, మంగళవారం 8వ తేదీ శ్రీ మహాలక్ష్మి దేవిగా, 9వ తేదీ బుధవారం శ్రీ సరస్వతి దేవిగా (మూలా నక్షత్రం), 10వ తేదీ గురువారం శ్రీ దుర్గాదేవిగా, 11వ తేదీ శ్రీ మహిషాసుర మర్ధని దేవిగా, 12వ తేదీ శనివారం శ్రీ రాజరాజేశ్వరి దేవిగా దుర్గమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు. ఈ మేరకు దసరా ఉత్సవాల్లో దుర్గమ్మను దర్శించుకునే సామాన్యభక్తులకు ప్రథమప్రాధాన్యతగా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు.దుర్గమ్మవారికి దసరా ఉత్సవాల్లో ఉదయం 3 గంటలకు బాలబోగం, ఉదయం 6 గంటలకు చిత్రాన్నం, ఉదయం 10.30 గంటలకు రాజభోగ నివేదన, మధ్యాహ్నం 12 గంటలకు పంచభోగ నివేదన, సాయంత్రం 4 గంటలకు విశేషభోగం, సాయంత్రం 6.30 నుండి 7.30 వరకు మహానివేదన, అనంతరం పంచహారతులు నిర్వహిస్తామని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఈ నివేదన సమయాల్లో భక్తులకు దర్శనం నిలిపివేస్తామని తెలిపారు. 12వ తేదీ 12 గంటలకు శ్రీ అమ్మవారికి మహానివేదిన జరుగుతాయని, గాలిగోపురం వద్ద వెలసిన శ్రీ కామధేను అమ్మవారికి, ఇంద్రకీలాద్రిపైన వున్న శ్రీశివకామసుందరి తో పాటు అన్ని ఉపాలయాల్లోనూ కూడా ఈ అలంకారములు, నివేదనలు నిర్వహిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాల్లో నిర్వహించే ఖడ్గమాల ఉభయ రుసుము రు.5,116లు చెల్లించి దంపతులు పాల్గొనవచ్చని, బంగారు వాకిలి దర్శనం చేసుకోవచ్చున్నారు. వారికి ఒక చీర, పంచె, పెద్దలడ్లూ, 'శ్రీ అమ్మవారి ఫోటో, శ్రీచక్రపీఠం, కుంకుమ ప్రసాదం ఇస్తామని మహామండపం 6వ అంతస్తులో ఈ సేవ నిర్వహిస్తామన్నారు. మహామండపం 6వ అంతస్తులో నిర్వహించే ప్రత్యేక కుంకుమార్చనలో రు.3వేల రుసుముతో దంపతులు పాల్గొనవచ్చని, బంగారు వాకిలి దర్శనం ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కుంకుమార్చన మూలానక్షత్రం రోజు (9వ తేదీ) రు.5వేలు గా ధర నిర్ణయించామన్నారు. ఉభయ దాతలకు శ్రీ అమ్మవారి చిత్రపటం, ఒక చీర, పంచె, పెద్దలడ్డు, శ్రీచక్రపీఠం, కుంకుమభరిణె, శక్తికంకణములు 2, కుంకుమ ప్రసాదం, అక్షతలు అందిస్తామన్నారు. ఈనెల 4 నుండి 12 వరకు తొమ్మిదిరోజులు ఉదయం 7, మరియు 10 గంటలకు రెండు షిఫ్టులుగా కుంకుమార్చనలుంటాయన్నారు. రు.3వేలతో శ్రీచక్రనవణార్చనలో ఉభయ దాతలు పాల్గొన్నారు.ఒక చీరె, పంచె, పెద్దలడ్డు, శ్రీ అమ్మవారి చిత్రపటం, కుంకుమభరిణె, శక్తికంకణం, కుంకుమ ప్రసాదం , బంగారు వాకిలి దర్శనం వుంటాయని ప్రస్తుత లక్ష కుంకుమార్చన వేదిక వద్ద నిర్వహిస్తామన్నారు. చండీయాగశాలలో ప్రతిరోజూ రు.4వేల ఉభయంతో చండీయాగం నిర్వహిస్తామని, ఉదయం 9 నుండి 12వరకు జరుగుతుందని, 1 చీర, పంచె, పెద్దలడ్డు, కుంకుమభరిణె, శక్తికంకణం, కుంకుమప్రసాదం, విభూది ప్రసాదం అందిస్తామని, అదనంగా రు.500 టికెట్లను కొనుగోలు చేసిన ఉభయ దాతలకు బంగారు వాకిలి దర్శనం అందిస్తామన్నారు. దుర్గమ్మను బుధవారం కేంద్ర గ్రామీణాభివృద్ధి, మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా పెమ్మసాని చంద్రశేఖర్ దుర్గమ్మను బుధవారం దుర్గమ్మను బుధవారం రాష్ట్ర హోమ్‌మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. అలాగే కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దుర్గమ్మను బుధవారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెుంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

# మహాత్ముని మార్గం అనుసరణీయం : ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**మాచర్ల, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన మార్గం ప్రతి ఒక్కరికీ అనుసరణీయమని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన గాంధీ జయంతిలో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా పార్కు సెంటర్లోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయాలను సాధించేందుకు నడుం బిగించాలన్నారు. ఇది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఎన్నో ఉద్యమాలు చేపట్టి జైలు జీవితం గడిపిన మహాత్ముడు గాంధీజీ ఎప్పటికీ చిరస్మరణీయులేనన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, యెనుముల కేశవరెడ్డి, ఎస్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు వజ్రంనాయక్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్వామి వివేకానంద సేవాశ్రమంలో నిర్వహించిన గాంధీ, లాల్





బహదూర్ శాస్త్రి జయంతిలో టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు పాల్గొన్నారు. గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి, ముత్యాల పాపిరెడ్డి, షేక్ చినలాలుసాహెబ్, గంద్రకోట కోట శివ సుందర ప్రసాద్, రామాంజి, సుబ్బారావు, పిన్నంశెట్టి కృష్ణ, దుర్భాకుల ప్రసాదరావు, బొట్టు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే చక్రధర్ డిగ్రీ, పీజీ కళాశాలలో కుర్రి సాయిమార్కొండారెడ్డి ఆధ్వర్యాన గాంధీజీ జయంతిని నిర్వహించారు. అలాగే రోటరీ క్లబ్ ఆధ్వర్యాన గాంధీ జయంతి జరిపారు. కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురావు, రామకృష్ణ, శ్రీధర్ గుప్తా, సదాశివరాజు, హరీష్ చంద్ర పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మాగాంధీ జయంతి ఉత్సవములు

**పెదకూరపాడు, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** అమరావతి పట్టణంలో మహాత్మాగాంధీ 155 వ జయంతి ఉత్సవములు భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు ఆలోకం సుధాకర్‌బాబు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతాపార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది జూపూడి రంగరాజు హాజరయ్యారు. తొలుత అమరావతి ప్రధాన వీధిలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం భారతీయ జనతాపార్టీతోనే సాధ్యమవుతుందని జూపూడి రంగరాజు తెలియజేశారు. అనంతరం దేవాలయంలోని గోశాలను శుభ్రం చేసి మహాత్మాగాంధీకి ఇష్టమైన స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఇన్‌ఛార్జి పునుగళ్ళ రవిశంకర్, పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ తమ్మా వెంగళరెడ్డి, అమరావతి మండల పార్టీ అధ్యక్షులు మేకల వెంకటేశ్వరరావు, స్టేట్ కౌన్సిలింగ్ మెంబర్ మద్ది ధాత్రి నారాయణ, పల్నాడు జిల్లా కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నేరెళ్ళ హనుమంతరావు, నియోజకవర్గ కో కన్వీనర్ నేలపాటి జైకుమార్, మండల ఉపాధ్యక్షులు మేకల రామారావు, షికా ప్రవీణ్, వంశీ, బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే అచ్చంపేట మండలంలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే గాంధీజీ స్వాతంత్ర్య ఉద్యమానికి అందించిన సేవలను ఈ సందర్భంగా వక్తలు స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

## జాతిపితకు ఘన నివాళులు

**కారంపూడి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి బుధవారం ఘనంగా జరిగింది. కారంపూడిలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో మహాత్మాగాంధీ చిత్రపటానికి సర్పంచ్ బాణావత్ సరస్వతీబాయి, బాలు నాయక్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సత్యం, అహింస ఆయుధాలుగా దేశానికి స్వేచ్ఛ, స్వాతంత్ర సమరాన్ని ముందుండి నడిపించారని అన్నారు. బ్రహ్మనాయుడు జిల్లా పరిషత్ హైస్కూల్లో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ బొమ్మ సెంటర్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ, పొట్టి శ్రీరాముల విగ్రహాలకు ఆర్యవైశ్య సంఘం నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, పలిశెట్టి రాఘవ, ఎస్వీఆర్ కృష్ణ, భవిరిశెట్టి పూర్ణచంద్రరావు, బొమ్మిన శేషగిరి, జక్కా నరసింహారావు, బ్రహ్మం, మండల విస్తరణాధికారి సత్యప్రసాద్, కసిన్యానాయక్, విద్యా కమిటీ చైర్మన్ బాలునాయక్, వ్యాయామ ఉపాధ్యాయుడు స్వర్ణరాజు, ఆర్యవైశ్య సంఘం నేతలు వెచ్చా వరలక్ష్మణరావు, సూరె మల్లికార్జునరావు, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, సూరె కృష్ణ పాల్గొన్నారు.



## నేటి నుంచి దేవీ నవరాత్రులు

**కారంపూడి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మండలంలో దేవీ నవరాత్రులు ఈ నెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరగనున్నాయి. దేవీ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆయా





దేవాలయాల కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అమ్మవారు ప్రతిరోజు ఒక్కొక్క అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. నవరాత్రుల సందర్భంగా దేవాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది విద్యుత్ కాంతులతో తీర్చిదిద్దారు. కారంపూడిలోని వీర్ల అంకాళమ్మ దేవాలయం, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయం, దేవాలయాల వీధిలోని చెన్నకేశవ స్వామి దేవాలయం, షిర్డీ సాయి మందిరాలు ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. 3వ తేదీన శ్రీబాలత్రిపుర సుందరీదేవి, 4న గాయత్రీదేవి, 5న అన్నపూర్ణాదేవి, 6న లలితా త్రిపుర సుందరీదేవి, 7న మహాచండీదేవి, 8న మహాలక్ష్మీదేవి, 9న సరస్వతీ దేవి, 10న దుర్గాదేవి, 11న మహిషాసుర మర్ధనిదేవి, 12న రాజరాజేశ్వరిదేవి అలంకరణలతో భక్తులకు అమ్మవారు దర్శనమివ్వనున్నట్లు ఆయా దేవాలయాల అర్చకులు తెలిపారు.

## మహాత్ముని సేవలు ఆదర్శనీయం : బొర్రా


**సత్తెనపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** దేశానికి స్వాతంత్ర్యం రావడానికి గాంధీజీ నిస్వార్థంగా సేవలందించారని జనసేన పార్టీ సత్తెనపల్లి సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని మెయిన్‌రోడ్డులో ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహానికి, సబ్ జైలు వద్ద ఉన్న గాంధీ మహాత్ముని విగ్రహానికి,స్థానిక గాంధీ బొమ్మల సెంటర్‌లో గల గాంధీ మహాత్ముని విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం కోసం మహాత్మాగాంధీ అహింసవాదంతో ముందుకు వెళ్ళి మనకు స్వాతంత్ర్యాన్ని సాధించారన్నారు. బ్రిటీష్ వారు ఎన్ని ఇబ్బందులు పెట్టిన అహింసా సిద్ధాంతంతోనే ముందుకు వెళ్లారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణములో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**తెనాలి, అక్టోబరు 2 (ప్రభాతవార్త) :** 155వ జయంతిని పురస్కరించుకుని పలుచోట్ల గాంధీజీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు. జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకుల





ఆధ్వర్యంలో నిర్వహించిన గాంధీ జయంతి వేడుకల్లో ఓఎస్‌డి గాంధీ చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చందు సాంబశివుడు గాంధీ విగ్రహానికి పూలదండలు వేసి గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు. పట్టణ బిజెపి అధ్యక్షులు అడపా సంపత్‌రాయుడు ఆధ్వర్యంలో గాంధీ ఇర్విన్ పార్కులో, గాంధీ జయంతి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. ఇరువురు నేతలకు పూలదండలు వేసి నివాళి అర్పించారు. అహింస మూర్తిగా గాంధీజీ అందించిన సేవలను, దేశ ప్రధానిగా లాల్ బహదూర్ శాస్త్రి నాయకత్వ ప్రతిమను స్మరించుకున్నారు. దేశానికి రైతు, సైనికుడు రెండు కళ్ళు వంటి వారిని జైకిసాన్, దేశ ప్రజలలో మార్గం చూపిన లాల్ బహదూర్ శాస్త్రి అని నివాళి అర్పించారు. పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గురుకులంలో ఉపాధ్యాయుల తొలగింపు

**యడ్లపాడు, అక్టోబర్ 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ పంచాయితీ పరిధిలోని బోయపాలెం గ్రామ వద్ద నున్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పలువురు ఉపాధ్యాయులను తొలగింపు ప్రక్రియ ప్రారంభించినట్లు డిసివో పద మ్రజ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల పాఠశాల నుండి పదవ తరగతి విద్యార్థులు గోడదూకి వెళ్ళిన సందర్భం విదితమే అందులో బాగంగా పాఠశాలలోని కొందరు ఉపాధ్యాయులు రెచ్చగొట్టి క్యాంపస్ విడిచిపెట్టి వెలుపలకి వెళ్లి నిరసన తెలిపేలా చర్యలకు పాల్పడిన సంఘటన విచారణలో తేలిందని, ఇందులో భాగంగా పార్ట్‌టైమ్ ఉపాధ్యాయులు జి నవీన్‌కుమార్, ఎన్ అశోక్, కె రమేష్, డి స్వర్ణరాజు, షేక్ వాలి అహ్మద్ లను ఇకపై పాఠశాలలో వారి సేవలు అవసరం లేదని, ప్రిన్సిపాల్ సంబంధిత ఉపాధ్యాకులకు తెలియజేయాలని, వారిని ఇకపై కొనసాగింపు చేయకూడదని అదేశించడమైందన్నారు.

## జాతిపిత కు నివాళులర్పించిన కూటమి నాయకులు

**సత్తెనపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** పట్టణంలోని రఘురాంనగర్ ప్రజావేదిక నందు బుధవారం జాతిపిత మహాత్మాగాంధీజి చిత్రపటానికి కూటమి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సత్యం, అహింస అయుధాలుగా భారతదేశపు స్వేచ్ఛా స్వాతంత్ర్య సమరాన్ని ముందుండి జాతిపిత గాంధీజీ నడిపారన్నారు. ఆయన జయంతిని వాడవాడలా నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని గాంధీబొమ్మల సెంటర్‌లో మహాత్మాగాంధీ విగ్రహానికి పట్టణ ఆర్యవైశ్య నాయకులు, యువజన సంఘం పెద్దలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.



## బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నగర సంకీర్తన

**సత్తెనపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ చేపట్టిన 11 రోజుల ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా పలు ధార్మిక



కార్యక్రమాల నిర్వహణకు జనసేన పార్టీ పిలుపునిచ్చిన నేపథ్యంలో మూడవ రోజు బుధవారం పట్టణంలో నగర సంకీర్తన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొర్రా వెంకట అప్పారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గీతా మందిర్ వద్ద నుండి ప్రారంభించి పట్టణంలోని పలు ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జన సైనికులు, వీర మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్‌శాస్త్రీ జయంతి వేడుకలు

**సత్తెనపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** ప్రజా చైతన్య భారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సబ్ జైలు దగ్గర గల గాంధీ విగ్రహం వద్ద మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలను నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు



డి.జానకిరామయ్య మాట్లాడుతూ ప్రతి ఏడాది అక్టోబర్ 2వతేదీన గాంధీ జయంతి వేడుకలను నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. గాంధీజీ మన గుండెల్లో నిలిచిపోతారని కొనియాడారు. అనంతరం గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సాయిబాబా గుడి దగ్గర గల లాల్ బహుదూర్‌శాస్త్రీ విగ్రహం వద్ద లాల్ బహుదూర్ శాస్త్రీ 120వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో పెద్దింటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నీతి నిజాయితీకి మారు పేరు లాల్‌బహుదూర్ శాస్త్రీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షేక్.మాబు, గౌరవ అధ్యక్షులు పి.యిర్మియా, వైస్ ప్రెసిడెంట్ పి.ఆంజనేయులు, సెక్రటరీ కె.ప్రేమ్‌కుమార్, కోశాధికారి మల్లేశ్వరరావు, ఎ.ప్రభుదాసు, ప్రసాద్, శ్రీరాంమూర్తి, నాసరయ్య, పి.పెద్దన్న, ఎస్.హరిబాబు, టైలర్ చిన్న, ఎస్.వి.రమణ, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడికి ఘన నివాళులర్పించిన కమిషనర్

**సత్తెనపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కె.షమ్మీ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛాయుత జీవితాన్ని గడుపుతున్నామంటే దేశంలో వాళ్ళు చేసిన నాటి కృషియే కారణమన్నారు. ప్రతి ఏడాది అక్టోబర్ 2వతేదీన గాంధీ జయంతిని నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీజీ స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యుడు

**కర్లపాలెం,అక్టోబర్02,ప్రభాతవార్త:** మహాత్మా గాంధీజీ స్వాతంత్ర్య సమర యోధులలో అగ్రగణ్యుడని కర్లపాలెం ఎంపిటిసి తాండ్ర



సాంబశివరావు అన్నారు.బుధవారం మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేకమైన గ్రామసభలో పాల్గొని మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మహాత్మాగాంధీ సూచించిన మార్గంలో నడుచుకుంటూ దేశ అభివృద్ధిలో బాగస్తులు కావాలని కోరారు.జై జవాన్ జైకిసాన్ నినాదం సృష్టి కర్త భారత దేశ రెండవ ప్రధాని అయిన స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా జోహార్లు అర్పించారు.అనంతరం గ్రీన్ అంబాసిడర్‌లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అశోక్ చక్రవర్తి ,గ్రామపెద్దలు మాడా శ్రీనివాసరావు, గరిగంటి శ్రీనివాసరావు,టిడిపి ఇన్చార్జి మునిపల్లె చిన్న,గ్రామస్తులుమరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా లయన్స్‌క్లబ్‌లో గాంధీ జయంతి వేడుకలు

**పొన్నూరు, అక్టోబరు 2,ప్రభాతవార్త:** స్థానిక లయన్స్‌క్లబ్‌లో గాంధీ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి క్లబ్ అధ్యక్షురాలు కొమ్మూరి దుర్గారాణి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దుర్గారాణి మాట్లాడుతూ మహాత్మాగాంధీజీ మార్గం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని,అనుసరణీయమన్నారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో గాంధీజీ మార్గం అందరికీ ఆమోదయోగ్యమైందన్నారు. అందుకే గాంధీమహాత్ముడు జాతిపిత అయ్యారన్నారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బిఎల్‌ఎన్‌రెడ్డి, కోశాధికారి కొల్లేరు శ్రీనివాసరావు, సభ్యులు సూరా రామారావు, గుమ్మడి ప్రసాదరావు, షేక్ బాబూసాహెబ్ తదితరులున్నారు.



## 10 మద్యం దుకాణాలు మంజూరు

**మాచర్ల, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మాచర్ల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 10 మద్యం దుకాణాలకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని ఎక్సైజ్ సీఐ వెంకటరమణ తెలిపారు. పట్టణంలోని తన కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. మాచర్ల సర్కిల్ పరిధిలోని వెల్దుర్తి మండలానికి 3, మాచర్ల పట్టణానికి 3, మాచర్ల మండలానికి 2, దుర్గి మండలానికి 2 షాపులు చొప్పున మంజూరయ్యాయన్నారు. టెండర్ల ప్రక్రియ ప్రారంభమైందని, ఔత్సాహికులు టెండరుకు రూ. 2 లక్షలు చెల్లించి పాల్గొనాలన్నారు. ఈనెల 11వ తేదీన నరసరావుపేటలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లాటరీ ద్వారా దుకాణాలు కేటాయిస్తారన్నారు. లాటరీ తగలని వారికి రూ. 2 లక్షలు తిరిగి ఇవ్వబడదని చెప్పారు.



## సాగర్ ప్రాజెక్ట్ సీ అండ్ బీ ఏఈఈగా హిమబిందు

**మాచర్ల, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈగా బి హిమబిందు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఈమె మాచర్ల పీడబ్ల్యూడీ కాలనీలో క్యాంప్స్ అండ్ బిల్డింగ్స్ ఏఈఈగా విధులు నిర్వహిస్తూ బదిలీపై సాగర్ వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన కోటేశ్వరరావు మాచర్ల డిజైన్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన హిమబిందును సిబ్బంది అభినందించారు.



## చౌక డిపోలను తనిఖీ చేసిన తహాశీల్దార్

**గురజాల, అక్టోబరు 2 ప్రభాతవార్త:** పట్టణంలోని చౌక డిపోలను బుధవారం తహసీల్దార్ నగేష్ తనిఖీ చేశారు. సాధారణ తనిఖీలలో భాగంగా ఈ తనిఖీ జరిపారు. ప్రతి నెలా లబ్ధిదారులకు సరుకులను సక్రమంగా అందించా లన్నారు. అక్రమాలు, అవినీతికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు. ఈ తనిఖీలో సిబ్బంది పాల్గొన్నారు.



## ఎక్సైజ్ సీఐ, ఈవో నియామకం

**గురజాల, అక్టోబరు 2 ప్రభాతవార్త:** గురజాల ఎక్సైజ్ సీఐగా బుచ్చిబాబు బాధ్యతలు చేపట్టారు. ఈయన నరసరావుపేట నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు విధులు నిర్వహించిన వెంకటరమణ మాచర్లకు బదిలీపై వెళ్లారు. అలాగే దేవాదాయ ధర్మాదాయ శాఖ ఈవోగా ముదిగొండ పూర్ణచంద్రరావు నియమితులయ్యారు. ఈయన సత్తెనపల్లి నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఈవోగా ఉన్న గణపతి సురేష్ దేవరంపాడుకు బదిలీపై వెళ్లారు. 2016లో జరిగిన కృష్ణా పుష్కరాల సమయంలో పూర్ణచంద్రరావు ఇక్కడ ఈవోగా పనిచేశారు.

## అమరలింగేశ్వరుని దర్శించుకున్న భక్తులు

**గురజాల, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మండలంలోని దైద బిళంలో వేంచేసియున్న అమరలింగేశ్వరునికి బుధవారం అమావాస్యను పురస్కరించుకొని భక్తులు దర్శించుకున్నారు. ఆలయ సన్నిధిలో పితృదేవతలకు పిండ ప్రధానాలు చేశారు. దేవస్థానం చైర్మన్‌గా పులిపాడుకు చెందిన వెంపటి సాంబశివరావు వ్యవహరిస్తున్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**గురజాల, అక్టోబరు 2 ప్రభాతవార్త:** గురజాల పట్టణంలో బుధవారం జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని ఘనంతా నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో నూతనంగా ప్రారంభించిన గాంధీజీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రెవెన్యూ డివిజన్, తహసీల్దార్, పోలీస్‌స్టేషన్లలో గాంధీ జయంతిని జరిపారు. తహసీల్దార్ నరేష్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది, సీఐ భాస్కర్, ఎస్ఐ వినోద్, పోలీసు సిబ్బంది పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.



## జాతిపితకు ఘన నివాళి

**వెల్దుర్తి, అక్టోబరు 2 ప్రభాతవార్త:** జాతిపిత బాపూజీ 155వ జయంతి కార్యక్రమాన్ని మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. శిరిగిరిపాడు సచివాలయంలో జరిగిన మాజీ జడ్పీటీసీ కళ్లం రామాంజిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రవి అస్తమించని బ్రిటిష్ వారి దాస్య శృంఖలాల నుంచి భారతదేశ ప్రజలకు స్వతంత్ర ఊపిరులూదిన మహా నాయకుడు గాంధీని ఆదర్శంగా తీసుకుని దేశ ప్రతిష్టను ఇనుమడింపజేయాలని కోరారు. ఈఓపీఆర్‌డీ మకట్‌లాల్ గ్రామ స్వరాజ్యానికి ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో భారత రెండవ ప్రధాని స్వాతంత్ర్య సమరయోధుడు లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి కూడా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కొండలరావు, కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొని బాపూజీకి నివాళులర్పించారు.



## తహాశీల్దారు కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు

**మాచర్ల, అక్టోబరు 2 ప్రభాతవార్త:** మహనీయుడు, జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని స్థానిక తహాశీల్దారు కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మహాత్మాగాంధీ



చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఎమ్మార్వో జియా ఉల్‌హక్ మాట్లాడుతూ ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శమన్నారు. అహింసా మార్గంలో నాటి బ్రిటిష్ పాలకులను ఎదిరించి విముక్తి కల్పించిన మహనీయుడు గాంధీజీ అని అన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, సీనియర్ అసిస్టెంట్ రంగారావు తదితరులు పాల్గొన్నారు.

# నేడే మహిళల ప్రపంచ కప్ స్టార్ట్



## టైటిల్ ఫేవరెట్‌గా భారత్ టీం

### తొలిసారి వరల్డ్ కప్పు కొట్టడంపై గురి

**ఢిల్లీ:** అభిమానులందరూ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీకి రంగం సిద్ధమైంది. దుబాయ్ వేదికగా ఈ నెల 3వ తేదీన మహిళల టీ20 ప్రపంచ కప్ ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో టీమిండియా మహిళల జట్టు హాట్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. 15 ఏళ్ల సుదర్ఘీ నిరీక్షణకు తెరదించి ఎలాగైనా ఈసారి దేశానికి కప్పు అందించాలనే పట్టుదలతో భారత్ మహిళా జట్టు బరిలోకి దిగుతోంది. అన్ని విభాగాల్లోనూ సమిష్టిగా రాణించి టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను ఎగరేసుకుపోవాలని హర్మన్ సేన ఉవ్విళూరుతోంది. ఈ క్రమంలో టీమిండియా మహిళా జట్టు మంచి బ్యాటింగ్ లైనప్, పటిష్టమైన బౌలింగ్ విభాగంతో పాటు అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో టీమిండియా బలమైన జట్టుగా ఈ మెగా టోర్నీ బరిలోకి దిగుతోంది. విధ్వంసకర బ్యాటర్లు, విన్నింగ్ ఆల్ రౌండర్లు టీమిండియా సొంతం. ఇక హర్మన్ ప్రీత్ కౌర్ ప్రస్తుతం టీమ్ కెప్టెన్‌గా ఉంది. తనదైన దూకుడు బ్యాటింగ్‌తో మ్యాచ్‌ను భారత్ వైపు తిప్పేయగల సామర్థ్యం ఉన్న బ్యాటర్. 2017 ప్రపంచ కప్‌లో ఓ మ్యాచ్‌లో 171 పరుగులు బాది సత్తా చాటింది. 173 టీ20ల్లో 3,426 పరుగులు చేసింది. అందులో ఒక సెంచరీ, 12 అర్థ శతకాలు ఉన్నాయి. కాగా 2023 ప్రపంచ కప్‌లో 5 మ్యాచ్‌ల్లో 118 పరుగులు చేసి ఫర్వాలేదనిపించింది. ఇక ప్రపంచ క్రికెట్‌లో అత్యంత నిలకడైన బ్యాటర్లలో స్మృతి మంధన ఒకరు. ఆమె భారత్ మహిళా జట్టు టాప్ ఆర్డర్‌కు ప్రధాన బలం. అద్భుతమైన స్ట్రోక్ ప్లేతో దూకుడుగా బ్యాటింగ్ చేయడంలో మంధన దిట్ట. ఒత్తిడిని ఎదుర్కొని రాణించగలగడం స్మృతిలో ఉన్న స్పెషల్. 141 టీ20లు ఆడిన మంధన 3,493 పరుగులు చేసింది. అందులో 26 అర్థ శతకాలు ఉన్నాయి. 2023 టీ20 మహిళల వర్ల్ కప్‌లో 4 మ్యాచ్‌లోలన 151 పరుగులతో రాణించింది. కాగా టీమిండియాలో దూకుడైన బ్యాటర్ షఫాలీ వర్మ, ఈ యువ ప్లేయర్ ఇటీవల కాలంలో నిడకడగా రాణిస్తోంది. ప్రత్యర్థి జట్ల అగ్ర బౌలర్లను సైతం ఎదుర్కొని భారీ పరుగులు చేస్తోంది. 81 టీ20 ఆడిన షఫాలీ 1,948 పరుగులు చేసింది. అందులో 10 అర్థ శతకాలు ఉన్నాయి. అలాగే బౌలింగ్‌లో 10 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది 2023 టీ20 వరల్డ్ కప్‌లో షఫాలీ 5 మ్యాచ్‌ల్లో 102 పరుగులు చేసింది. అలాగే భారత మహిళల జట్టుకు దొరికిన అద్భుతమైన ఆల్ రౌండర్ దీప్తి శర్మ. ఆమె బ్యాట్, బంతితో అదరగొడుతుంది. మిడిల్ ఓవర్లలో ఆమె ఆఫ్ స్పిన్‌తో ప్రత్యర్థి జట్లు బ్యాటర్లను ముప్పుతిప్పులు పెడుతోంది. 117 టీ20ల్లో పాల్గొన్న దీప్తి 1,020 పరుగులు చేసింది. అందులో 2 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే 131 వికెట్లు పడగొట్టింది. గత ఏడాది టీ20 వరల్డ్ కప్‌లో దీప్తి 5 మ్యాచ్‌ల్లో 27 పరుగులు, 6 వికెట్లు తీసింది. కాగా యువ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్ బంతిని రెండు వైపులా స్వింగ్ చేయగలదు. తనదైన శైలిలో బంతులను వేసి ప్రత్యర్థి టాప్ ఆర్డర్‌ను ఇబ్బంది పెటుతుంది. ముఖ్యంగా యూఏఈ వంటి ఫాస్ట్ ట్రాక్ పిచ్‌లపై రేణుక రెచ్చిపోవడం విశేషం. ?ఇప్పటి వరకూ 47 టీ20లు ఆడిన రేణుక 50 వికెట్లు పడగొట్టింది.

### మహిళల వరల్డ్ కప్ వార్మప్ మ్యాచ్‌లో..

## దక్షిణాఫ్రికాను చిత్తు చేసిన భారత్

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్-2024 సన్నాహాల్లో భాగంగా జరిగిన వార్మప్ మ్యాచ్‌ల్లో భారత్ జట్టు అదరగొట్టింది. ఆడిన రెండు మ్యాచ్‌ల్లోనూ ప్రత్యర్థులను భారత్ చిత్తు చేసింది. దుబాయ్ వేదికగా జరిగిన దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో ప్రాక్టీస్ మ్యాచ్‌లో టీమిండియా 28 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన హర్మన్ ప్రీత్ కౌర్ సేన 7 వికెట్లు నష్టానికి 144 పరుగులు చేసింది. భారత్ బ్యాటర్లలో దీప్తి శర్మ 2 ఫోర్లు, 35 పరుగులతో నాటౌట్‌గాను, రిచా ఘోష్ 36 పరుగులు, 2 ఫోర్లు, 2



సిక్స్‌లతోను, జెమీమా రోడ్రిగ్స్ 30 పరుగులు, 3 ఫోర్లుతోను రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయిబొగా ఖాక 25 పరుగులిచ్చి 5 వికెట్లు పడగొట్టింది. 145 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 116 పరుగులు చేసింది. ఇక దక్షిణాఫ్రికా బ్యాటర్లలో లారా వోల్వార్ట్ 29 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్లలో ఆశా శోభన 2 వికెట్లు పడగొట్టగా, దీప్తి శర్మ 2 వికెట్లు, శ్రేయంకా పాటిల్ 2 వికెట్లు, హర్మన్ ప్రీత్ కౌర్ 2 వికెట్లు సాధించారు. ఇక ప్రధాన టోర్నీ ఈ నెల 3వ తేదీ నుండి ప్రారంభం కానుంది. టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను 4వ తేదీన న్యూజిలాండ్‌తో తలపడనుంది.



## భారత్ వేదికగా ఖో ఖో తొలి వరల్డ్ కప్

**ఢిల్లీ:** భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాట్లు చేస్తోంది. భారత్ వేదికగా 2025లో ఖో ఖో ప్రపంచ కప్ పోటీలను నిర్వహిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఈ టోర్నీలో 24 దేశాలు పాల్గొననున్నాయి. మొత్తం 16 పురుష, మహిళల జట్లు పోటీల్లో తపడే అవకాశాలు ఉన్నాఇయ. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిననిర్ధారించుకుంది. కాగా ఖో ఖో క్రీడకు సంబంధించి దాని మూలాలు భారత్‌లోనే ఉన్నాయి. భారత్‌లో ఈ ఆటకు సూపర్ క్రేజ్ ఉంది. ఇక్కడ ఈ గేమ్ ఆడే అథ్లెట్లు కూడా ఎక్కువగానే ఉన్నారు. భారత సంస్కృతిక క్రీడ అయినటువంటి ఖో ఖో ఇప్పుడు సరిహద్దులు దాటి వివిధ ప్రపంచ దేశాలకు విస్తరించింది. ప్రస్తుతం ఖో ఖో ప్రపంచ వ్యాప్తంగా 54 దేశాల్లో ఆడుతున్నారు. ఈ సందర్భంగా ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చైర్మన్ సుదాంశూ మిత్తల్ మాట్లాడుతూ భారత్‌లో తొలి ప్రపంచ కప్ నిర్వహించేందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. ఈ వరల్డ్ కప్ కేవలం పోటీల కోసమే కాకుండా ప్రపంచంలోని వివిధ దేశాలను ఒక్కతాడిపైకి తెచ్చి, ఈ క్రీడకు విశ్వ వ్యాప్తంగా క్రేజ్‌తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. వచ్చే ఒలింపిక్స్‌లో ఖో ఖో ఆటను చూడడం మా కల అని, దాన్ని సాకారం చేసుకోవడానికి ఈ వరల్డ్ కప్ నిర్వహణ తొలి అడుగని తెలిపారు.

## గెలుపు దిశగా యువ భారత్

**ఢిల్లీ:** అండర్-19 యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యువ భారత్ ఆటగాళ్లు గెలుపు దిశగా సాగుతున్నారు. చెన్నైలోని చిదంబరం స్టేడియం వేదికగా ఆస్ట్రేలియాతో జరుగుతున్న ఈ యూత్ టెస్ట్ మ్యాచ్‌లో యంగ్ ఇండియా మరో 85 పరుగులు చేస్తే విజయ తీరాలకు చేరుతుంది. భారత్ చేతిలో మరో 5 వికెట్లు ఉన్నాయి. వైభవ్ సూర్యవంశీ 1 పరుగులు, విహాస్ మల్హోత్రా 11 పరుగులు, నిత్య పాండ్యా 51 పరుగులు, కేపీ కార్తికేయ 35 పరుగులు, సోహమ్ పట్వర్ధన్ 10 పరుగులతో ఔట్ కాగా, అభిగ్యాస్ కుందు 11 పరుగులు, నిచల్ కుమార్ 1 పరుగుతో ప్రస్తుతం క్రీజ్‌లో ఉన్నారు. మూడో రోజు టీ విరామ సమయానికి భారత్ జట్టు స్కోరు 5 వికెట్లు నష్టానికి 127 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా బౌలర్లలో ఎయిడెన్ ఓ కాన్నర్, విశ్వ రామ్‌కుమార్ తలో 2 వికెట్లు పడగొట్టగా, థామస్ బ్రౌన్ ఒక వికెట్ దక్కించుకున్నాడు. అంతకు ముందు యువ స్పిన్నర్ మొహమ్మద్ ఎనాన్ ధాటికి ఆస్ట్రేలియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 214 పరుగులకు ఆలౌట్ అయింది. ఎనాన్ 6వికెట్లు తీసిఆస్ట్రేలియా పతనాన్నిశాసించాడు. సోహమ్ పట్వర్ధన్ 3 వికెట్లు, ఆదిత్య సింగ్ ఒక వికెట్ పడగొట్టారు. ఆస్ట్రేలియా ఇన్నింగ్స్‌లో రిలే కింగ్‌సల్ 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఇక ఓపెనర్ వైభవ్ సూర్య వంశీ సుడిగాలి శతకంతో 62 బంతుల్లో 104 పరుగులు చేసి విరుచుకుపడటంతో యువ భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 296 పరుగులు చేసింది. మరో ఓపెనర్ విహాస్ మల్హోత్రా 76 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించాడు. ఆస్ట్రేలియా బౌలర్లలో విశ్వరామ్ కుమార్4 వికెట్లు, థామస్ బ్రౌన్ 3 వికెట్లు, అడ్డిసన్ షెరీఫ్ 2 వికెట్లు పడగొట్టారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 293 పరుగులకు ఆలౌట్ అయింది. రిలే కింగ్సెల్ 53 పరుగులు, ఎయిడెన్ ఓ కాన్నర్ 61 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించారు. భారత్ బౌలర్లలో సమర్థ్ నాగరాజ్ 3 వికెట్లు, మొహమ్మద్ ఎనాన్ 3 వికెట్లు పడగొట్టగా, ఆదిత్య రావత్ 2 వికెట్లు, ఆదిత్య సింగ్, సోహమ్ పట్వర్ధన్ తలో వికెట్ దక్కించుకున్నారు.



### రంజీ ట్రోఫీకి హైదరాబాద్

## కెప్టెన్‌గా తిలక్

**ఢిల్లీ:** దేశవాళీ ఫస్ట్ క్లాస్ క్రికెట్ టోర్నీ రంజీ ట్రోఫీని తొలి రెండు మ్యాచ్‌ల్లో పాల్గొనే హైదరాబాద్ జట్టును ప్రకటించారు. భారత్ యువ క్రికెటర్ ఠాకూర్ తిలక్ వర్మ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇక వైస్ కెప్టెన్‌గా రాహుల్ సింగ్‌ను నియమించారు. గ్రూప్ బిలో ఉన్న హైదరాబాద్ జట్టు తమ తొలి మ్యాచ్‌ను హైదరాబాద్‌లో ఈ నెల 11వ తేదీ నుండి గుజరాత్ జట్టుతో తలపడనుంది. అలాగే రెండో మ్యాచ్‌ను డెహ్రాడూన్‌లో ఈ నెల 18వ తేదీ నుండి ఉత్తరాఖండ్‌తో ఆడుతుంది. ఇక హైదరాబాద్ రంజీ జట్టులో తిలక్ వర్మ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), సీవీ మిలింద్, తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, తనయ్ త్యాగరాజన్, అనికేత్‌రెడ్డి, కన్నాల నితేశ్, అభిరత్‌రెడ్డి, హిమ తేజ, రాహుల్ రాధేశ్, రక్షణ్‌రెడ్డి, కార్తికేయ కక్, శరణు నిశాంత్, ధీరజ్‌గౌడ్ ఉన్నారు. కాగా స్టాండ్ బైస్ లో బుద్ధి రాహుల్, వరుణ్‌గౌడ్, రిషబ్ బస్లాస్, భగత్ వర్మ, అజయ్ దేవ్‌గౌడ్, హెడెచ్ కోచ్‌గా వినీతన సక్సేనా, అసిస్టెంగ్ కోచ్‌గా ఎస్ఎస్ అమిత్, ఫీల్డింగ్, స్ట్రెంత్ అండ్ కండిషనింగ్ కోచ్ అర్జున్ హోయ్‌సాలా, ఫిజియో సవ్యసాచి, వీడియో ఎనలిస్ట్‌గ కృష్ణారెడ్డి, మసాజర్ సయ్యద్ సాజిద్‌లను నిమించారు.

# వాణిజ్యం

## రియాల్టీరంగంపై సంస్థాగత ఇన్వెస్టర్ల జోష్!

**ముంబయి, అక్టోబరు 2:** రియల్ ఎస్టేట్ రంగంలో సంస్థాగత పెట్టుబడులు జులై-సెప్టెంబరు మాసాల మధ్య 1148.7 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో 793.4 మిలియన్ డాలర్లుగా ఉన్న ఈ సంస్థాగత ఇన్వెస్టర్ల పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. మొత్తంగా చూస్తే 45శాతం పెరిగి జులై -సెప్టెంబరులో 1.15 బిలియన్ డాలర్లకు చేరినట్లు డీలర్లు అంచనాలు వేస్తున్నారు. కాల్లీర్స్ కంపెనీ చేసిన సర్వే ప్రకారంచూస్తే 45శాతం పెట్టుబడులు పెరిగాయంటే భవిష్యత్తులో మంచి డిమాండ్‌ఉంటుందని విశ్లేషించారు. ఒక్క మూడో త్రైమాసికంలోనే ఈ రంగానికి 616.3 మిలియన్ డాలర్ల పెట్టుబడులు వచ్చాయి. గత ఏడాది 79.1 మిలియన్ డాలర్లతో పోలిస్తే ఏడురెట్లు పెట్టుబడులు పెరిగాయి. కొవిడ్ తర్వాత గృహనివాసాల విభాగంలో మాత్రం 72శాతం తగ్గింది. 340.3 మిలియన్ డాలర్లవరకూ వచ్చిన పెట్టుబడులు ఈ త్రైమాసికంలో 95.2 మిలియన్ డాలర్లకు పడిపోయాయి. ఇక బహుళ వినియోగ ప్రాజెక్టుల్లో అయితే పెట్టుబడులు పెరిగాయి. 52.4 మిలియన్ డాలర్లకు చేరాయి. గతంలో కేవలం 27.2 మిలియన్ డాలర్లు మాత్రమే ఉన్నాయి. ఇక డేటా సెంటర్లు, లైఫ్‌సైన్సెస్, సీనియర్ హౌసింగ్, హాలిడే హోమ్స్, స్టూడెంట్‌హౌసింగ్, స్కూళ్లు ఇతరవిభాగాలపరంగా చూస్తే జులై- సెప్టెంబరులో ఎలాంటి ఫండింగ్ రాలేదు. గత ఏడాది ఉన్న 72.2 మిలియన్ డాలర్లవద్దనే స్థిరంగా నిలిచాయి. మొత్తంగాచూస్తే కల్లీర్స్ అంచనాలప్రకారం దేశీయ పెట్టుబడులు 0.5 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. మొత్తం పెట్టుబడుల్లో 44శాతంగా మాత్రమే ఉన్నట్లు తేలింది. ఈ పెట్టుబడుల్లో కూడా అధికభాగం చెన్నై, ముంబయి ప్రాంతాల్లోనే ఎక్కువ ఉన్నాయి. 57 శాతం ఈ నగరాల్లోనే ఉన్నట్లుతేలింది. సంస్థాగత పెట్టుబడుల్లో బహుళ నగరాల్లో పెట్టుబడులు వాటా 30శాతానికి పెరిగింది. గురుగ్రామ్‌లోని 4ఎస్ సంస్థ ఎండి సంజు భదానా మాట్లాడుతూ పాలసీ వాతావరణం సానుకూలంగా ఉంది అన్నారు.



## అజాక్స్ ఐపిఒకు ఇన్వెస్టర్ల మద్దతు

**ముంబయి, అక్టోబరు 2:** అజాక్స్ ఇంజినీరింగ్ ఐపిఒపై ఇన్వెస్టర్ల ఆసక్తి పెరిగింది. దేశీయ స్టాక్ మార్కెట్లలో ఈకంపెనీకి కేదారా ఇన్వెస్ట్‌మెంట్స్ మద్దతు ఉండటంతో మార్కెట్‌లో ట్రేడర్ల దృష్టి ఈ కంపెనీపై పడింది. ఐపిఒను విడుదల చేసేందుకు సెబీ వద్ద కంపెనీ డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసింది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారం కొనసాగిస్తున్న కంపెనీ మంచి ఆర్థిక పరిపుష్టితో ఉంది. ఐపిఒ ద్వారా 2.28 కోట్ల షేర్లను విక్రయిస్తుందని సమాచారం. ఐపిఒ నుంచి కంపెనీకి ఎలాంటి ఆదాయం ఉండదు. ఆఫర్‌ఫర్‌సేల్ కింద విక్రయిస్తోంది. ఎన్ఎస్ఇ, బిఎస్ఇల్లో ఏకకాలంలో లిస్టింగ్ చేయాలని భావిస్తోంది. ఐపిఒలో కేద్రా క్యాపిటల్‌కు చెందిన 74,36,800 షేర్లను విక్రయిస్తుంది. ఇదే క్రమంలో ఒఎఫ్ఎస్‌కింద 28,60,170 వాటాలను కృష్ణస్వామి, వవిజయ్, కళ్యాణి విజయ్‌లు విక్రయించనున్నారు. జాకబ్ టిటెన్‌జాన్‌ద్వారా 22,88,136 ఈక్విటీషేర్లు, జాకబ్ హాన్సెన్ ఫ్యామిలీ ట్రస్ట్‌కు ఉన్న 60,06,357 షేర్లు, సుసీజాన్ ద్వారా 14,30,085 ఈక్విటీషేర్లను విక్రయిస్తున్నాయి.



1992లో ప్రారంభించిన అజాక్స్ ఇంజినీరింగ్ కంపెనీ సెల్ఫ్‌లోడింగ్ కాంక్రీట్ మిక్చర్లు, కాంక్రీటు ఉత్పత్తి బ్యాచింగ్ ప్లాంట్లు, కాంక్రీటు రవాణాకోసం ట్రాన్సిట్ మిక్సర్లు, బూమ్‌పంపులు, కాంక్రీటు పంపులు తయారీ, విక్రయాలు చేస్తుంది. కర్ణాటకలో కంపెనీకి నాలుగు అసెంబ్లీ, తయారీ ప్లాంట్లు ఉన్నాయి. 2025నాటికి మరో ఫెలిసిటీ అందుబాటులోకి తెస్తామని, 23 రాష్ట్రాల్లో 51 డీలర్‌షిప్‌లున్నాయని చెపుతున్న కంపెనీ లాభాల్లోనే ఉన్నట్లు సెబీకి చేసిన దరఖాస్తులో వివరించింది.

## ఔషధ పరిశోధన రంగం వృద్ధికి సూచనలు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** దేశీయంగా ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి భవిష్యత్‌ను నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయని డెలాయిట్, అసోచామ్ సంయుక్త నివేదిక తెలిపింది. ఈ దిశగా అనుమతుల ప్రక్రియను సులభతరం చేయడం, మేథో సంపత్తి హక్కులను కాపాడడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం కీలకమని పేర్కొంది. ఫార్మాస్యూటికల్స్ పరిశ్రమలో పరిశోధన, అభివృద్ధికి ఇప్పటికీ విధానపరమైన సవాళ్లు నెలకొంటున్నట్లు తెలిపింది. నియంత్రణ కార్యాచరణను ఆధునీకీకరించడం, అంతర్జాతీయ నియంత్రణ సంస్థలతో భారత ఫార్మా రంం సమన్వయం చేసుకుంటుందని నివేదిక తెలిపింది. అయితే ఈ రంగం మరింత వృద్ధి చెందేందుకు ప్రస్తుతం ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలని సూచించింది. నివేదికలోని వివరాల ప్రకారం, ఔషధ నియంత్రణల పరంగా అత్యాధునిక పరీక్షా కేంద్రాల కొరత ఉంది. తయారీ యూనిట్లలో క్వాలిటీ నిబంధనల అమలును పర్యవేక్షించేందుకు బలమైన కార్యాచరణ లేదు. దాంతో ఫార్మాస్యూటికల్ పరిశోధన, అభివృద్ధి వెనకబడుతోంది. ఏకరూప నియంత్రణ నిబంధనలు అమలు చేసేందుకు కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయానికి అవకాశాలున్నాయి. ఇప్పటికే ఉన్న వివిధ నియంత్రణ సంస్థల మధ్య సమన్వయలోపం ఉంది. పాలనాపరమైన సమస్యల వల్ల ఔషధాలు, క్లినికల్ ట్రయల్స్ అనుమతులకు అదనపు సమయం అవసరమవుతుంది. ఫలితంగా అత్యున్నత నాణ్యతతో కూడిన క్లినికల్ పరిశోధనలకు భారత్ ఆకర్షణీయ కేంద్రంగా నిలవలేకపోతుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే నిబంధనల అమలుకు భారత్‌లో అధికంగా ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇది సూక్ష్మ, చిన్న ఫార్మాస్యూటికల్ సంస్థలకు భారంగా మారుతుంది. అంతర్జాతీయంగా ఫార్మాస్యూటికల్ ఆర్‌అండ్‌డిలో భారత్‌ను మెరుగైన స్థానంలో నిలిపేందుకు స్పష్టమైన నియంత్రణలు, సరళీకృత ప్రక్రియలు అవసరమని ఈ నివేదిక సూచించింది.



## ఈస్ట్‌కోస్ట్ రైల్వేపై ఇన్వెస్టర్ల ఫోకస్!

**న్యూఢిల్లీ, అక్టోబరు 2:** ప్రభుత్వరంగ సంస్థ రైల్ వికాస్‌నిగమ్ మంగళవారం తూర్పుకోస్తారైల్వే నుంచి 283.69 కోట్ల ఆర్డర్ దక్కించుకోవడంతో ఇపుడు ఈ కంపెనీ స్టాక్ ఫోకస్‌లో ఉంది. 24నెలల్లో ఈ ప్రాజెక్టు పూర్తిచేయాల్సి ఉందని స్టాక్‌ఎక్ఛేంజీలకు ప్రాజెక్టు వివరాలను అందించింది. మార్కెట్లు చివరినిమిషంలో ఈ స్టాక్ వెలుగులోకి రావడంతో పాజిటివ్ ట్రెండ్‌లోకి సంస్థ స్టాక్స్ పరుగులు తీస్తున్నాయి. కంపెనీ మార్కెట్ విలువ ప్రస్తుతం 1.13 లక్షలకోట్లుగా ఉంది. కంపెనీ స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ.647 వద్ద ఉంటే 52 వారాల కనిష్టధర రూ.142.15 వద్ద ఉంది. పిఇ రేషియో 75.30గా ఉంది. డివిడెండ్ రాడులు 0.40శాతంగా ఉన్నాయి. ఈ స్టాక్ మంగళవారం నాటి ట్రేడింగ్‌లో పాజిటివ్‌గా ప్రారంభించినా చివరకు నష్టాల్లోనే ముగిసింది. ఆరునెలల స్టాక్ తీరు చూస్తే 100శాతం పెరిగి ఇన్వెస్టర్ల సొమ్మును రెండింతలు చేసింది. ఈ ఏడాది తొమ్మిదినెలల్లోనే కంపెనీ 188 శాతం లాభాలు అందించిందని తెలుస్తోంది. గత ఏడాది కూడా కంపెనీ 204 శాతం లాభాలు అందించిందని ట్రేడర్లు చెపుతున్నారు. ఐదేళ్లక్రితం లక్ష పెట్టి షేర్లు కొంటే ఇపుడు ఆ విలువ రూ.21.81 లక్షలకుపైగా చేరుతుందని కంపెనీ అధీకృత ట్రేడర్లు చెపుతున్నారు.



## బంగారు రుణాలిచ్చే వారికి ఆర్‌బిఐ హెచ్చరిక..

**న్యూఢిల్లీ, అక్టోబర్ 2:** రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా బంగారంపై రుణాలు ఇచ్చే సంస్థల పనితీరులో అనేక అవకతవకలను గుర్తించిందని, వారి విధానాలు, పోర్ట్‌ఫోలియోలను సమీక్షించాలని కోరింది. రుణదాతలకు పంపిన సందేశంలో సెంట్రల్ బ్యాంకు మార్గదర్శకాలకు కట్టుబడి ఉండడంపై ఇటీవలి సమీక్షలో బంగారు ఆభరణాలు, ఆభరణాలపై ఇచ్చిన రుణాలకు సంబంధించి అనేక లోపాలు వెల్లడయ్యాయి. ఆర్‌బిఐ ప్రకారం, రుణాల సోర్సింగ్, వాల్యుయేషన్ కోసం థర్డ్ పార్టీలను ఉపయోగించడంలో లోపాలు, కస్టమర్ లేనప్పుడు బంగారం మదింపు, తగిన శ్రద్ధ లేకపోవడం, డిఫాల్ట్‌ల సందర్భంలో బంగారు రుణాలు, బంగారు ఆభరణాల ముగింపు వినియోగాన్ని ట్రాక్ చేయలేకపోవడంలో పారదర్శకత లేకపోవడం వంటి లోపాలు వేలం సమయంలో గుర్తించింది ఆర్‌బిఐ. రేటింగ్ ఏజెన్సీ ఇక్రా ఇటీవలి అధ్యయనం ప్రకారం, ఆర్‌బిఐ ఇటీవలి చర్యలు తీసుకున్నప్పటికీ, బంగారు రుణాలలో మంచి వృద్ధి ఉంది. మార్చి 2025 నాటికి వ్యవస్థీకృత రుణదాతల పోర్ట్‌ఫోలియో రూ.10 లక్షల కోట్లకు చేరుకుంటుందని అంచనా. బంగారంపై రుణాలు ఇచ్చే వ్యాపారంలో నిమగ్నమైన అన్ని సంస్థలు తమ విధానాలను సమగ్రంగా సమీక్షించాలని, లోపాలను గుర్తించి, సకాలంలో సరైన దిద్దుబాటు చర్యలను ప్రారంభించాలని ఆర్‌బిఐ సూచించింది. ఆర్‌బిఐ నోటిఫికేషన్ ప్రకారం, అవుట్‌సోర్సింగ్ కార్యకలాపాలు, థర్డ్ పార్టీ సర్వీస్ ప్రొవైడర్‌లపై ఈ సంస్థలకు తగిన నియంత్రణ ఉందని కూడా నిర్ధారించుకోవాలని, గోల్డ్ లోన్ లెండింగ్ సంస్థలు తమ చర్య గురించి మూడు నెలల్లోగా ఆర్‌బిఐ సీనియర్ సూపర్‌వైజర్ మేనేజర్‌కి



తెలియచేయవచ్చని పేర్కొంది. ఈ విషయంలో మార్గదర్శకాలను పాటించకపోవడాన్ని రిజర్వ్ బ్యాంకు తీవ్రంగా పరిగణిస్తుందని హెచ్చరించింది.

## గిఫ్ట్ సిటీలో కాగ్నిజెంట్ సెంటర్

**అహ్మదాబాద్, అక్టోబరు 2:** గ్లోబల్ టెక్నాలజీ దిగ్గజం కాగ్నిజెంట్ గుజరాత్ ఇంటర్నేషనల్ టెక్‌సిటీ (గిఫ్ట్ సిటీ) గాంధీనగర్‌లో టెక్‌ఫిన్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. 2025




ఫిబ్రవరిలో ప్రారంభించనున్న ఈ కేంద్రాన్ని అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సొల్యూషన్ల వ్యూహాత్మక కేంద్రంగా వినియోగించనున్నట్లు కంపెనీ ప్రకటించింది. ప్రధానంగా బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసులు, బీమా పరిశ్రమలకు సంబంధించిన క్లయింట్లకు ఆధునిక సాంకేతిక సొల్యూషన్లు అందిస్తామని తెలిపింది. ప్రాథమికంగా ఈ సెంటర్‌లో 500 మందది ఉద్యోగులకు ఉపాధి కల్పిస్తారు. వచ్చే మూడేళ్లలో ఈ సంఖ్య 2000కు పెంచుతామని కంపెనీ ప్రకటించింది. ప్రపంచ స్థాయి కంపెనీలను ఆకట్టుకోవడంలో గుజరాత్ మొదటిస్థానంలో ఉంది. గిఫ్ట్‌సిటీలో కాగ్నిజెంట్ కొత్తకేంద్రం ప్రతిబింబిస్తున్నట్లుగుజరాత్ సీఎం భూపేంద్రపటేల్ అన్నారు. కొత్త ఆవిష్కరణలు అభివృద్ధికి అత్యుత్తమ వాతావరణాన్ని కల్పిస్తున్నట్లు తెలిపారు. కాగా టెక్‌ఫిన్ కేంద్రం ద్వారా బిఎఫ్ఎస్ఐ క్లయింట్లకు డిజిటల్ పరివర్తనంలో తోడ్పాటునిస్తామని కాగ్నిజెంట్ ప్రకటించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14